ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

సీనియర్లకు ప్రాధాన్యం | కాళీ వాలకీ మీడియా అవకాశం

సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

బుధవారం, 18 నవంబర్ 2026 | Wednesday 18 November 2026 | హైదరాబాద్ | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

సంపుటి: 28 సంచిక: 207 | Vol.No 28 Issue No .207 | Hyderabad | www.visionandhra.in



60 ఏళ్లకు ఒక్కసారి వచ్చే మహాభాగ్యం!

కొండగట్టు అంజన్న నిజరూప దర్శనం! 40 రోజులు మాత్రమే

- సింధూరం లేని అంజన్నను చూసే అరుదైన అవకాశం
- కొండగట్టుకు పోటెత్తనున్న లక్షలాది భక్తులు!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో 60 09



ప్రజాపాలనా? పర్సెంటేజీల పాలనా?

- ఎమ్మెల్సీ దాసో శ్రావణ్ కుమార్

సొంత ఎమ్మెల్యేనే బయటపెట్టిన 20% కమీషన్ దందా!

సీఎం రేవంత్ రెడ్డికి దాసోజు శ్రవణ్ సవాల్!

ఇది బీఆర్ఎస్ వేసిన ఛార్జ్‌షీట్ కాదు... మీ సొంత పార్టీ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వేసిన ఛార్జ్‌షీట్!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, కమీషన్ల దందా పెరిగిపోయిందని సాక్షాత్తూ అధికార పార్టీ ఎమ్మెల్యేనే బట్టబయలు చేశారని 09



ఛత్తీస్‌గఢ్ సీఎంను కలిసిన సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్

తెలంగాణకు గోదావరి జలాలు!

సమ్మక్క సాగర్‌కు ఎన్ఓసీ కోసం రాయ్‌పూర్‌లో కీలక భేటీ!

- త్వరలోనే ఎన్ఓసీ ఇస్తామని విష్ణుదేవ్ సాయ్ హామీ!

తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 18, విజన్ ఆంధ్ర : తెలంగాణ రైతాంగానికి, గిరిజన ప్రాంతాల ప్రజలకు జీవనాధారంగా మారనున్న సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ సాధించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కీలక అడుగు వేశారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్‌ని భేటీ



అయ్యారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్ఓసీ జారీ చేయాలని స్వయంగా విజ్ఞప్తి చేశారు.

ఎల్‌నినోతో తెలంగాణలో నీటి కష్టాలు - వెంటనే నీరు నిల్వ చేసుకోవాలి!


ఎల్‌నినో పరిస్థితుల వల్ల తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ సీఎంకు వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని 09

తెలంగాణలో కుప్పకూలిపోతున్న వైద్య వ్యవస్థ!

నిధులు లేక ఆగిపోయిన సర్జరీలు!

రూ. 800 కోట్లు దాటిన ఆరోగ్యశ్రీ బకాయిలు

- వెంటిలేటర్లు, స్కానర్లు చెడిపోయినా రిపేర్ చేయలేని దుస్థితి
- మరుగుదొడ్లు కడగడానికి కూడా డబ్బులు లేవు!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 17, విజన్ ఆంధ్ర : తెలంగాణలో ప్రభుత్వ వైద్య వ్యవస్థ దయనీయ స్థితికి చేరుకుంది. పేదలకు ప్రాణం పోసే ప్రభుత్వ ఆసుపత్రులే ఇప్పుడు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాయి. ఆరోగ్యశ్రీ బకాయిలు పెరిగిపోతూ, రెగ్యులర్‌గా రావాల్సిన నిధులు కూడా రాకపోవడంతో సర్జరీలు బంద్ అయిపోయాయి. ఆసుపత్రుల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సూపరింటెండెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే వైద్య సేవలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. 09

పైసలిస్తేనే పనులు అవుతున్నాయి!

సొంత ప్రభుత్వంపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి బాంబ్!

- రాజకీయ నాయకుల కంటే అధికారులే పెద్ద అవినీతిపరులు
- సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రోజుకు రూ. 2 లక్షల వసూలు
- కమిషన్ల బాధతో పారిపోతున్న కాంట్రాక్టర్లు!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతున్నాయి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలు.. సొంత కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ఆయన బహిరంగంగా బాంబ్ పేల్చారు. రాష్ట్రంలో పైసలిస్తేనే పనులు అవుతున్నాయని, రాజకీయ నాయకుల కంటే ప్రభుత్వ అధికారులే ఎక్కువ అవినీతికి పాల్పడుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అధికారుల లంచగొండి తనం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ గెలుస్తుందో లేదో ప్రజల చేతిలో ఉందని ఆయన హెచ్చరించారు. 02

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'..

క్వాడ్ వేదికగా భారత ప్రధానిపై ట్రంప్ వ్యాఖ్యలు

మనీలాలో జరిగిన క్వాడ్ సదస్సులో మోదీని 'గట్టి వాడు'గా అభివర్ణించిన ట్రంప్

క్వాడ్ సమావేశంలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతల చర్చలు

85 మిలియన్ డాలర్ల వ్యయంతో ఏఐ యాక్సిలరేటర్ ప్రారంభమిస్తామన్న ట్రంప్

సముద్ర జలాల రక్షణ కోసం 4 దేశాల సైన్యాలతో ఉమ్మడి మిలిటరీ విన్యాసాలు

అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో భారత్, జపాన్ భాగస్వామ్యాన్ని కొనియాడిన ట్రంప్

ఫిలిప్పీన్స్‌లోని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాల సదస్సులో 02

భారత్ సమ్మిట్‌కు కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం అవసరమా?

- కేటీఆర్ సంచలన విమర్శలు!

- కరువులో 9 వేల కోట్లు కొడంగల్‌కు పెట్టడం అవసరమా?
- రా ష్ట్రంలో కొడంగల్ ఒక్కటే ఉందా?
- ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, పాలకులు తెచ్చిన వికృతి కరువు!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,నవంబర్ 17,విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజలు కరువుతో అల్లాడుతుంటే, ప్రభుత్వం మాత్రం ప్రచార ఆర్భాటాలకు, సుందరీకరణలకు కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోందని ఆయన మండిపడ్డారు. భారత్ సమ్మిట్‌కు కోట్ల ఖర్చు పెట్టి ప్రచారం అవసరమా అని, కరువులో 9 వేల కోట్లు కొడంగల్‌కు పెట్టడం అవసరమా అని ఆయన నిలదీశారు. రాష్ట్రంలో కొడంగల్ ఒక్కటే ఉందా అని, ప్రకృతి తెచ్చిన కరువు కాదు, ఇది పాలకులు తెచ్చిన వికృతి కరువు అని ఆయన ఘాటుగా 02

పుట్టినప్పుడే 7 సెం.మీ. జుట్టు...

గిన్నిస్ ప్రపంచ రికార్డులో చోటు!

- అనకాపల్లి జిల్లా చిన్నారికి అరుదైన ఘనత
- పుట్టుకతోనే ప్రపంచ రికార్డు సాధించిన పాప
- గ్రామంలో సంబరాలు!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర: ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాకు చెందిన ఓ చిన్నారి పుట్టుకతోనే అరుదైన ఘనత సాధించింది. పుట్టినప్పుడే తల నిండా ఒత్తైన నల్లటి జుట్టుతో పుట్టిన ఆ పాప, ఇప్పుడు గిన్నిస్ ప్రపంచ రికార్డులో చోటు సంపాదించింది. ఈ వార్తతో ఆ గ్రామమంతా సంబరాల్లో మునిగిపోయింది. చిన్నారిని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా జనం తరలివస్తున్నారు. 02

డ్యూటీ వది ఫామ్‌హౌస్‌లో పోలీసుల పార్టీ!

రైన్ డ్యాన్స్, స్విమ్మింగ్ పూల్‌లో హల్‌చల్!



తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : ప్రజల రక్షణ కోసం డ్యూటీలో ఉండాల్సిన పోలీసులు ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో విందు వినోదాల్లో మునిగిపోయిన వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతోంది. బెల్లంపల్లి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పలువురు సిబ్బంది తాండూరు 02

బెల్లంపల్లి వన్‌టౌన్ స్టేషన్‌కు చెందిన 12 మంది సిబ్బంది మ్యాంగో రిసార్ట్‌లో బర్త్‌డే వేడుకలో సందడి

వీడియోలు వైరల్ కావడంతో రంగంలోకి దిగిన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

విచారణకు ఆదేశం!



గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు

ఈ నెల 20న నెల్లూరు నుంచి తుని మధ్య తీరం దాటనున్న అక్వాన్ తుపాను

తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు

తీర ప్రాంత ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని పవన్ కళ్యాణ్ ఆదేశం

వరి చేతికొచ్చే సమయంలో రైతులకు అండగా నిలవాలని యంత్రాంగానికి పిలుపు

తుపాను ప్రభావం తగ్గే వరకు అధికారులు గ్రామాల్లోనే క్షేత్రస్థాయిలో ఉండాలని స్పష్టీకరణ



రాష్ట్రంపై మరో ప్రకృతి విపత్తు విరుచుకుపడే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తు రక్షణ చర్యలను ముమ్మరం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను ప్రభావం రానున్న రోజుల్లో రాష్ట్రంపై తీవ్రంగా ఉండనుందన్న హెచ్చరికల నేపథ్యంలో, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా (ఆర్.డబ్ల్యూ.ఎస్) 02

నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ..

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

సభకు భారీగా తరలిరానున్న ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు..

సభ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ 02

ముఖ్యమంత్రిని పెళ్లికి పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?

- సాక్షిపై లోకేశ్ ఫైర్

వైఎస్ షర్మిలపై సాక్షి మీడియా కథనాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేశ్

పెళ్లికి పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంస్కృతి అని వెల్లడి

రాజకీయ విభేదాలు ఉన్నా ప్రాథమిక విలువలు కోల్పోకూడదని హితవు

మహిళలపై వ్యక్తిగత దాడులకు ఆంధ్రప్రదేశ్‌లో తావు లేదని స్పష్టీకరణ

శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి 02

ముఖ్యమంత్రిని పెళ్లికి పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?- సాక్షిపై లోకేశ్ ఫైర్

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలను ఉద్దేశించి సాక్షి మీడియా ప్రచురించిన కథనంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలను శుభకార్యానికి పిలవడం మన సంస్కృతి అని, అలాంటి అంశంపై ఒక మహిళను కించపరిచేలా కథనాలు రాయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సాక్షి తీరును తీవ్రంగా తప్పుపడుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. కుటుంబంలో జరిగే పెళ్లి వేడుకకు పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంప్రదాయమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబును వైఎస్ షర్మిల స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇవ్వడంపై సాక్షి మీడియా ఇచ్చిన కథనం ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దిగజార్చేలా ఉందని మండిపడ్డారు. ఇలాంటి బాధ్యతారాహిత్య కథనాలను సమాజం ఎప్పటికీ ఆమోదించదని అన్నారు. ప్రజా జీవితంలో రాజకీయంగా ఎన్ని తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, సమాజంలో ఉండే ప్రాథమిక మానవ విలువలను ఎట్టిపరిస్థితుల్లోనూ కోల్పోకూడదని లోకేశ్ హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక మహిళపై ఇలా వ్యక్తిగత దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి సంస్కృతికి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి తావు లేదని ఆయన స్పష్టం చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన సాక్షి మీడియా వైఖరిని గట్టిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో, ఈ శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిలకు, ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి నారా లోకేశ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, సాక్షి కథనంపై తీవ్ర మనస్తాపానికి గురైన వైఎస్ షర్మిల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆవేదనాభరిత ట్వీట్‌ను కూడా లోకేశ్ తన పోస్టులో పంచుకున్నారు.

మోదీ చాలా 'టఫ్ మ్యాన్'..

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల తర్వాత, ఆసియాన్ సదస్సు సందర్భంగా జరిగిన ఈ భేటీలో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాధినేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీని 'టఫ్ మ్యాన్' (చాలా గట్టి వాడు)గా అభివర్ణించారు. గతంలోనూ పలు అంతర్జాతీయ వేదికలపై మోదీ 'టఫ్ నెగోషియేటర్', తనకంటే చాలా బెటర్ అని ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో క్వాడ్ భాగస్వామ్యాన్ని ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన కూటమిగా ట్రంప్ అభివర్ణించారు. భవిష్యత్ సాంకేతికతకు దిశానిర్దేశం చేసేందుకు 85 మిలియన్ డాలర్ల నిధులతో ప్రత్యేక 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యాక్సిలరేటర్'ను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా సముద్ర జలాల్లో నియంత్రణ సామర్థ్యాలను పెంచేందుకు నాలుగు దేశాలు కలిసి త్వరలోనే ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. రేర్ ఎర్త్ (అరుదైన ఖనిజాలు) ఉత్పత్తిని పెంచడంలో అమెరికాతో పాటు భారత్, జపాన్‌లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రాబోయే 10 నెలల్లో తమకు అవసరమైన అన్ని వనరులు సమకూరుతాయని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. చైనా పర్యటనలో భాగంగా జిన్‌పింగ్, పుతిన్‌లతో త్రైపాక్షిక అణు చర్చలు జరిపి ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు ప్రయత్నిస్తానని ట్రంప్ వెల్లడించారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌తో భేటీకి అవకాశం ఉందని, ఇరాన్ అణ్వాయుధాలు సాధించకుండా గట్టి నిఘా ఉంచామని తెలిపారు. మరోవైపు, ఎన్విడియా జాతీయ భద్రతా ప్రతిపాదనను స్వాగతిస్తూనే, ఇటీవల రాజీనామా చేసిన జెన్సన్ హువాంగ్ తిరిగి కంపెనీ సీఈవోగా బాధ్యతలు చేపడితే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

పుట్టినప్పుడే 7 సెం.మీ. జుట్టు...

మునగపాక మండలం ఉమ్మలాడ గ్రామానికి చెందిన భవాని, సందీప్ దొర దంపతులకు సెప్టెంబర్ 18న ఆడబిడ్డ జన్మించింది. పాప పుట్టగానే వైద్యులు సైతం ఆశ్చర్యపోయారు. సాధారణంగా పుట్టిన పిల్లలకు చాలా తక్కువ జుట్టు ఉంటుంది. కానీ ఈ పాపకు మాత్రం పుట్టినప్పుడే తల నిండా ఒత్తైన, నల్లటి, పొడవైన జుట్టు ఉంది. దీన్ని చూసి వైద్యులు, నర్సులు, కుటుంబ సభ్యులు అందరూ ఆశ్చర్యపోయారు.

7 సెంటీమీటర్ల జుట్టు – వైద్యులను ఆశ్చర్యపరిచిన పాప!

పుట్టినప్పుడే చిన్నారి తల నిండా ఒత్తైన నల్లటి జుట్టు ఉండటంతో వైద్యులు ఆశ్చర్యపోయారు. పాప జుట్టు పొడవును కొలిచిన వైద్యులు 7 సెంటీమీటర్లుగా గుర్తించారు. ఇది చాలా అరుదైన విషయమని, ఇంత పొడవైన జుట్టుతో పిల్లలు పుట్టడం చాలా అరుదుగా జరుగుతుందని వైద్యులు చెప్పారు. పాప ఆరోగ్యంగా ఉందని, జుట్టు కారణంగా ఎలాంటి సమస్య లేదని వైద్యులు తెలిపారు.

పాప జుట్టును చూసిన వారంతా ఇది గిన్నిస్ రికార్డుకు అర్హమైనదని భావించారు. కుటుంబ సభ్యులు గిన్నిస్ ప్రతినిధులకు సమాచారం అందించారు. దీనిపై గిన్నిస్ ప్రతినిధులు విచారణ చేసి, పాప జుట్టు పొడవును, పుట్టిన వివరాలను, వైద్యుల ధృవీకరణ పత్రాలను పరిశీలించారు.

గిన్నిస్ సర్టిఫికెట్, మెడల్ అందజేత – గ్రామంలో పండుగ వాతావరణం!

గిన్నిస్ ప్రతినిధులు ఈ అరుదైన ఘనతను ప్రపంచ రికార్డుగా నమోదు చేసి చిన్నారికి సర్టిఫికెట్, మెడల్ అందించారు. పుట్టుకతోనే గిన్నిస్ రికార్డు సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గిన్నిస్ సర్టిఫికెట్ అందుకున్న తర్వాత కుటుంబ సభ్యులు పాపకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో అందరూ పాపను ఆశీర్వదించారు. ఈ చిన్నారి ఇప్పుడు ఉమ్మలాడ గ్రామానికి గర్వకారణంగా మారింది. పుట్టుకతోనే ప్రపంచ రికార్డు సాధించడం గొప్ప విషయమని, ఈ పాప భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుందని గ్రామస్థులు ఆశిస్తున్నారు.

నవంబర్ 19న సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ..



సిద్దిపేట: జిల్లా ప్రతినిధి నవంబర్ 17 విజన్ ఆంధ్ర : ఈ నెల 19వ తేదీన సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో సభ ప్రాంగణాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. సిద్దిపేట బైపాస్ రోడ్డులోని నాగదేవత ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్ల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్, బారికేడింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు, జన సమీకరణ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణంతో పాటు ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశంలోనే తొలిసారిగా, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్నిప్రారంభించనున్నారు. అదే రోజున మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో ప్రజల కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సభా వేదిక నుంచి ప్రసంగించనున్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు సిద్దిపేటతో పాటు గజ్వేల్, దుబ్బాక, జనగామ, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ, నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరానున్నారు. సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇప్పటికే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నాయి. నిర్మాణాత్మకమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ఈ బహిరంగ సభను ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మైనంపల్లిహన్మంతరావు, పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్యూటీ వది ఫామ్‌హౌస్‌లో పోలీసుల పార్టీ!

మండల పరిధిలోని మ్యాంగో రిసార్ట్ ఫామ్‌హౌస్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకకు వెళ్లి రైన్ డ్యాన్స్‌లు, స్విమ్మింగ్ పూల్‌లో సందడి చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ వీడియోలు బయటకు రావడంతో పోలీసు శాఖలో కలకలం రేగింది. సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వెళ్తే సిబ్బంది లేరంటూ ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు పోలీసులు ఫామ్‌హౌస్‌లో పార్టీ చేసుకోవడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

యూనిఫామ్ మార్చి పార్టీ మూడ్‌లో పోలీసులు!

ఫామ్‌హౌస్‌లో జరిగిన పుట్టినరోజు వేడుకలో పోలీసు సిబ్బంది రైన్ డ్యాన్స్ చేస్తూ, స్విమ్మింగ్ పూల్‌లో దూకుతూ, స్నేహితులతో కలిసి ఎంజాయ్ చేస్తూ కనిపించిన వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. యూనిఫామ్‌లో ఉండి ప్రజలకు సేవ చేయాల్సిన పోలీసులు సాధారణ దుస్తుల్లో పార్టీలో కనిపించడంతో ఈ వీడియోలు పెద్ద చర్చకు దారితీశాయి. "పోలీసులకే పార్టీ టైమా? ప్రజలకు ఎవరు రక్షణ?" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కొంతమంది "పోలీసులకు కూడా సరదా ఉంటుంది కదా, సెలవులో వెళ్లి ఉంటే తప్పేంటి?" అని అంటుంటే, మరికొంతమంది "డ్యూటీ టైమ్‌లో వెళ్లడం తప్పు, ప్రజల సొమ్ముతో జీతం తీసుకుంటూ పార్టీలు చేసుకోవడం సరికాదు" అని విమర్శిస్తున్నారు. ఏదేమైనా ఈ వీడియోలు ఇప్పుడు బెల్లంపల్లిలో హాట్ టాపిక్‌గా మారాయి. 12 మంది సిబ్బంది వెళ్లినట్లు గుర్తింపు!

ప్రాథమికంగా 12 మంది పోలీసు సిబ్బంది వేడుకకు వెళ్లినట్లు గుర్తించినట్లు తెలిసింది. ఇందులో ఎవరెవరు ఉన్నారు? ఎవరి పుట్టినరోజు వేడుకకు వెళ్లారు? అనే వివరాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఒకేసారి 12 మంది సిబ్బంది స్టేషన్‌ను వదిలి వెళ్లిపోతే ఆ సమయంలో స్టేషన్‌లో ఎవరు ఉన్నారు? ఫిర్యాదుల కోసం వచ్చిన ప్రజల పరిస్థితి ఏంటి? అనే ప్రశ్నలు కూడా వస్తున్నాయి. బెల్లంపల్లి వంటి సున్నితమైన ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ఇలా వ్యవహరించడం పట్ల ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అనుమతి తీసుకున్నారా? డ్యూటీలో ఉండగానే వెళ్లారా?

ఈ ఘటనపై అత్యంత కీలకమైన ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

- ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్నారా?
- స్టేషన్ రికార్డుల్లో కదలికల వివరాలు నమోదు చేశారా?
- విధుల్లో ఉండగానే వెళ్లారా? లేక సెలవులో వెళ్లారా?
- స్టేషన్‌లో సిబ్బంది కొరతతో ప్రజలకు ఇబ్బంది కలిగిందా?
- ఫామ్‌హౌస్‌లో పార్టీకి ఎవరు ఆహ్వానించారు? ఏదైనా లావాదేవీలు ఉన్నాయా?

అనే అంశాలపై రామగుండం పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విచారణ చేపట్టినట్లు సమాచారం. సీపీ స్వయంగా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని, పూర్తి నివేదిక తెప్పించుకుంటున్నారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం!

పోలీసులు అంటే క్రమశిక్షణకు మారుపేరు. వారు చేసే ప్రతి పని ప్రజల దృష్టిలో ఉంటుంది. అలాంటిది పోలీసులే నిబంధనలు ఉల్లంఘించి పార్టీల్లో తిరుగుతున్నారన్న వార్త శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని సీనియర్ అధికారులు భావిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు శాఖాపరమైన చర్యలు తీసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అందుకే ఈసారి కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

విచారణలో తేలితే చర్యలు తప్పవు!

విచారణలో వెల్లడయ్యే వివరాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అనుమతి లేకుండా వెళ్లి ఉంటే, విధుల్లో నిర్లక్ష్యం వహించి ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని అధికార వర్గాలు చెబుతున్నాయి. సీపీ విచారణ నివేదిక కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. బాధ్యులపై మెమోలు, సస్పెన్షన్ వంటి చర్యలు ఉంటాయా? లేక హెచ్చరికతో వదిలేస్తారా? అనేది విచారణ తర్వాతే తెలుస్తుంది. ఈ ఘటనపై బెల్లంపల్లి ప్రాంతంలోనే కాదు, రామగుండం కమిషనరేట్ పరిధిలో సర్వత్రా చర్చ జరుగుతోంది. ప్రజలు సోషల్ మీడియాలో వీడియోలను షేర్ చేస్తూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు

విభాగాల అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, అక్వాన్ తుపాను ఈ నెల 20వ తేదీన నెల్లూరు – తుని మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించే అవకాశముందని తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలో అర్నబ్, మురసు తుపాన్లు రాష్ట్రాన్ని తాకాయని, అయితే వాటితో పోలిస్తే అక్వాన్ తీవ్రత చాలా ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు తుపాన్ల సమయంలో ప్రభుత్వం తీసుకున్న పటిష్ఠమైన చర్యల వల్ల ప్రాణనష్టం జరగలేదని, ఇదే స్ఫూర్తితో అక్వాన్ తుపానును ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వరి పంట చేతికి వచ్చే కీలక సమయంలో ఈ తుపాను రావడం దురదృష్టకరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సహకరించాలని, కోతకు వచ్చిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రైతులకు అండగా ఉండాలని సూచించారు. గత తుపాన్ల ధాటికి రాష్ట్రంలో దాదాపు 520 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం అక్వాన్ వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినా లేదా ఇతర నష్టాలు జరిగినా యుద్ధప్రాతిపదికన రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేలా ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, సామాన్య ప్రజలు కూడా బీచ్‌ల వైపు వెళ్లకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇటీవల తుపాను గాలుల్లో చిక్కుకుని తమిళనాడు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజల ప్రాణరక్షణకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులంతా గ్రామాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

భారత్ సమ్మిట్‌కు కోట్లు ఖర్చు పెట్టి ప్రచారం అవసరమా?

విమర్శించారు.

భారత్ సమ్మిట్‌కు కోట్లు – ప్రజలకు మాత్రం కరువు!

భారత్ సమ్మిట్ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ప్రచారం చేసుకోవడం అవసరమా అని కేటీఆర్ ప్రశ్నించారు. సమ్మిట్‌లతో, సదస్సులతో, ఫోటోలతో ప్రజల కడుపు నిండదని, రైతుల కష్టాలు తీరవని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రచారం కోసం ఖర్చు పెడుతున్న డబ్బులను కరువు సాయం కోసం ఖర్చు పెడితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రచారం కోసం తపించే ప్రభుత్వానికి, ప్రజల కష్టాలు కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కొడంగల్‌కు 9 వేల కోట్లు – మిగిలిన జిల్లాలు ఏం పాపం చేశాయి?

కరువులో 9 వేల కోట్లు కొడంగల్‌కు పెట్టడం అవసరమా అని కేటీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో కొడంగల్ ఒక్కటే ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కాబట్టే కొడంగల్‌కు వేల కోట్లు పెడుతున్నారా అని, మిగిలిన జిల్లాలు, మిగిలిన నియోజకవర్గాలు ఏం పాపం చేశాయని ఆయన అన్నారు. పాలమూరు, నల్గొండ, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల వంటి జిల్లాలు కరువుతో అల్లాడుతుంటే, వాటిని పట్టించుకోకుండా కేవలం కొడంగల్‌కే నిధులు ఇవ్వడం దారుణమని ఆయన మండిపడ్డారు. రాష్ట్రమంతా సమానంగా చూడాల్సిన ప్రభుత్వం, ఒక్క నియోజకవర్గానికే పరిమితం కావడం సరికాదని ఆయన అన్నారు.

ఇది ప్రకృతి కరువు కాదు, పాలకులు తెచ్చిన వికృతి కరువు!

ప్రకృతి తెచ్చిన కరువు కాదు, ఇది పాలకులు తెచ్చిన వికృతి కరువు అని కేటీఆర్ సంచలన వ్యాఖ్య చేశారు. నీళ్లు ఉన్నా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు నీళ్లు అందడం లేదని ఆయన అన్నారు. ప్రాజెక్టులను పట్టించుకోకపోవడం, పంపులు ఆన్ చేయకపోవడం, కాలువలను మరమ్మతు చేయకపోవడం వల్లే కరువు పరిస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీళ్లు అందాయని, ఇప్పుడు ఆ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్లే రైతులు నీళ్ల కోసం అల్లాడుతున్నారని ఆయన గుర్తుచేశారు.

250 టీఎంసీల నీళ్లు కృష్ణాలో ఉంటే ఎందుకు పంపులు ఆన్ చేయడం లేదు?

కృష్ణా నదిలో 250 టీఎంసీల నీళ్లు ఉన్నాయని, అయినా ఎందుకు పంపులు ఆన్ చేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. 70 కిలోమీటర్ల దగ్గర్లో ఉన్న పాలమూరుకు నీళ్లు రావని, ఆంధ్రాకు ఎందుకు పోతున్నాయని ఆయన నిలదీశారు. పాలమూరు రైతులు నీళ్ల కోసం అల్లాడుతుంటే, ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కృష్ణా నీళ్లు ఉంటే పాలమూరుకు ఇవ్వకుండా, ఆంధ్రాకు వదిలేయడం ఏం న్యాయమని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లు తెలంగాణ రైతులకే దక్కాలని, వాటిని ఆంధ్రాకు వదిలేసే హక్కు ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు.

కరువులో సుందరీకరణ మూసీ అవసరమా?

కరువులో సుందరీకరణ మూసీ అవసరమా అని కేటీఆర్ ప్రశ్నించారు. బియ్యం, కూరగాయల ధరలు పెరుగుతుంటే ఇప్పుడు సుందరీకరణ అవసరమా అని ఆయన నిలదీశారు. ప్రజలు తినడానికి తిండి లేక, రైతులు నీళ్ల లేక అల్లాడుతుంటే, ప్రభుత్వం మూసీ సుందరీకరణ అంటూ కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం దారుణమని ఆయన మండిపడ్డారు. ముందు ప్రజల కడుపు నింపండి, తర్వాత సుందరీకరణ గురించి ఆలోచించండి అని ఆయన హితవు పలికారు. బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, కూరగాయలు కొనలేని పరిస్థితి వచ్చిందని, సామాన్యుడి బతుకు భారమైపోయిందని ఆయన అన్నారు.

కరువు సహాయక చర్యలు లేవు!

రాష్ట్రంలో కరువు సహాయక చర్యలు లేవని కేటీఆర్ ఆరోపించారు. కరువు సాయం కేంద్రం ఇచ్చినాక నువ్వెందుకు అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం డబ్బులు ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయం చేయడం లేదని ఆయన అన్నారు. కమిషన్ల మీద యావ తప్ప, రైతుల మీద ప్రేమ ఉందా అని ఆయన నిలదీశారు. ప్రభుత్వానికి కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ, రైతుల మీద లేదని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రుణమాఫీ, రైతు భరోసా, కరువు సాయం ఏదీ సరిగా అందడం లేదని కేటీఆర్ అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పనిలోనూ కమిషన్లు, ప్రతి పథకంలోనూ అవినీతి తప్ప, రైతుల సంక్షేమం గురించి ఆలోచించే వారు లేరని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ నేతలు కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తుండగా, బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం కేటీఆర్ చెప్పింది నిజమేనని అంటున్నాయి.

పైసలిస్తేనే పనులు అవుతున్నాయి!



ఎమ్మెల్యే స్థాయి నాయకుడు, అదీ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే, సొంత ప్రభుత్వ అధికారుల అవినీతిపై ఇంత బహిరంగంగా, ఇంత ఘాటుగా మాట్లాడటం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ప్రతిపక్షాలు ఈ వ్యాఖ్యలను ఆయుధంగా చేసుకుని ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి. కాంగ్రెస్‌లోనూ ఈ వ్యాఖ్యలపై కలకలం మొదలైంది.

నేను చెబితే చేయలేదు, రూ. 15 వేలు ఇవ్వగానే చేశారు!

ఒక వ్యక్తి పని చేయమని నేను స్వయంగా అడిగితే అధికారులు చేయలేదని, కానీ ఆ వ్యక్తి రూ.15 వేలు ఇవ్వగానే వెంటనే పని చేశారని అనిరుధ్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. ఎమ్మెల్యేగా తాను చెప్పినా వినని అధికారులు, డబ్బులు ఇస్తే మాత్రం వెంటనే పని చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజలు పనుల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, అధికారులు మాత్రం లంచం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఒక సామాన్యుడి పని కోసం ఎమ్మెల్యేనే సిఫారసు చేయాల్సి వస్తే, ఆ పని కూడా డబ్బులు ఇస్తేనే జరుగుతుంటే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయడానికి ఉన్న అధికారులు, ప్రజలను దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో రోజుకు రూ. 2 లక్షల వసూలు!

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు రూ.2 లక్షలు వసూలు చేస్తున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రతి ఒక్కరి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, లంచం ఇవ్వకపోతే ఫైల్ కదలడం లేదని ఆయన చెప్పారు. సామాన్య ప్రజలు తమ సొంత ఆస్తిని రిజిస్టర్ చేసుకోవడానికి కూడా లంచం ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

భూమి కొన్నవారు, ఇల్లు కొన్నవారు రిజిస్ట్రేషన్ కోసం ప్రభుత్వానికి ఫీజులు కడుతుంటే, అది చాలదన్నట్

సంపాదకీయం

డీ లిమిటేషన్ బిల్లు..కాంగ్రెస్ ఒంటరి

దేశవ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా అడుగులు పడుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై జాతీయ రాజకీయాల్లో అనూహ్యమైన ఏకాభిప్రాయం దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. గత ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును మూకుమ్మడిగా వ్యతిరేకించి అడ్డుకున్న ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు, ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి. ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన కాకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే మద్దతు ప్రకటించడం జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటివరకు ఈ ప్రక్రియపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమిలోని కీలక భాగస్వామ్య పక్షాలు సైతం ఇప్పుడు తమ వైఖరిని మార్చుకుని సానుకూల సంకేతాలు ఇస్తున్నాయి., ముఖ్యంగా ఎన్సీపీ శరద్ పవార్ వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే బహిరంగంగానే 50 శాతం ఫ్లాట్ పెంపు ప్రతిపాదనకు మద్దతు ప్రకటించడం, ఇతర ప్రాంతీయ పార్టీలు పరోక్షంగా సమ్మతి తెలపడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కీలక రాజ్యాంగ సవరణ బిల్లు విషయంలో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దాదాపు ఒంటరిగా మిగిలిపోయే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.గతంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయంటూ డీఎంకే, బీఆర్ఎస్ వంటి పార్టీలు గట్టిగా వ్యతిరేకించాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లుగా భావిస్తున్న ప్రో-రేటా .. అన్ని రాష్ట్రాలకు సమాన నిష్పత్తిలో 50 శాతం సీట్లు పెంచే ఫార్ములాపై ఈ పార్టీలలో సానుకూలత వ్యక్తమవుతోంది. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ స్థానాలను 50 శాతం పెంచితే ఆ సంఖ్య సుమారు 814 లేదా 815కి చేరుతుంది. ఈ లెక్కన తమిళనాడు సీట్లు 39 నుంచి 58?59కి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీట్లు 42 నుంచి 63కి ..తెలంగాణ 25?26, ఏపీ 37?38 , మహారాష్ట్ర సీట్లు 48 నుంచి 72కి, ఉత్తరప్రదేశ్ సీట్లు 80 నుంచి 120కి పెరుగుతాయి. ఏ రాష్ట్రానికీ ప్రస్తుతమున్న తినిధ్య వాటా తగ్గకపోవడంతో ప్రాంతీయ పార్టీలకు ఎలాంటి అభ్యంతరం లేకుండా పోయింది.సమాజ్‌వాదీ పార్టీ , డీఎంకే, ఎన్సీపీ, బీఆర్ఎస్ వంటి ప్రాంతీయ పార్టీలకు సీట్ల పెంపు అనేది సంస్థాగతంగా పెద్ద ప్లస్ పాయింట్‌గా మారనుంది. ఒక నియోజకవర్గంలో ప్రస్తుతం 20 నుంచి 25 లక్షల మంది ఓటర్లు ఉండటంతో ప్రజాప్రతినిధులపై పనిభారం పెరిగిందని, 50 శాతం సీట్లు పెరిగితే తమ పార్టీలోని ద్వితీయ శ్రేణి నేతలకు ఎక్కువ టికెట్లు ఇచ్చే అవకాశం దక్కుతుందని ప్రాంతీయ పార్టీల అధినేతలు భావిస్తున్నారు. అందుకే, సుప్రియా సూలే స్వయంగా తమ బారామతి నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 22 లక్షలకు చేరిన గణాంకాలను ఉదహరిస్తూ డీలిమిటేషన్ అవసరాన్ని సమర్థించారు.ఇదే తరహాలో ఉత్తరప్రదేశ్‌లో అఖిలేష్ యాదవ్, తమిళనాడులో స్టాలిన్ వర్గాలు సైతం తమ రాష్ట్రాల వాటా తగ్గనంత వరకు ఈ బిల్లును అడ్డుకోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.మరోవైపు, కాంగ్రెస్ పార్టీ మాత్రం లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, ప్రస్తుతం ఉన్న 543 సీట్ల పరిధిలోనే పునర్విభజన జరగాలని పట్టుబడుతోంది. కాంగ్రెస్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించడం వెనుక ప్రజా ప్రయోజనాల కంటే ఆ పార్టీ అంతర్గత రాజకీయ లెక్కలే ఎక్కువగా ఉన్నాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో సంస్థాగతంగా బలహీనంగా ఉన్న కాంగ్రెస్‌కు, సీట్ల సంఖ్య 815కు పెరిగితే ఆ స్థాయిలో అభ్యర్థులను నిలబెట్టడం, ఎన్నికల వ్యయాన్ని భరించడం పెను సవాలుగా మారుతుంది. పైగా, దక్షిణాదిలో ఉన్న కొద్దిపాటి పట్టు కూడా జాతీయ స్థాయిలో పెరిగే సీట్ల ముందు చిన్నదిగా కనిపిస్తుందనే ఆందోళన ఆ పార్టీలో ఉంది. అయితే, కాంగ్రెస్ సొంత రాజకీయ ఇబ్బందుల కోసం మిత్రపక్షాలు తమ రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్ల అవకాశాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేవు.పార్లమెంటరీ గణాంకాల పరంగా చూస్తే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆర్టికల్ 368 ప్రకారం ఆమోదం పొందాలంటే లోక్‌సభలో హాజరై ఓటు వేసే వారిలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. ప్రస్తుతం ఎన్డీఏ కూటమికి లోక్‌సభలో 293 మంది సభ్యుల బలం ఉండగా, రాజ్యసభలోనూ మెజారిటీ ఉంది. దీనికి తోడు ఎన్సీపీ 8 మంది ఎంపీలు ,డీఎంకే 22 , సమాజ్‌వాదీ పార్టీ 37 , తృణమూల్ కాంగ్రెస్ 29 , వైసీపీ 4 వంటి పార్టీలు బిల్లుకు అనుకూలంగా ఓటు వేసినా లేదా ఓటింగ్‌కు గైర్హాజరైనా సభలో ఉన్న సభ్యుల సంఖ్య తగ్గి ఎన్డీఏకు మూడింట రెండొంతుల మెజారిటీ అత్యంత సులువుగా లభిస్తుంది.

భారత్ సమ్మిట్ లో విదేశీ నేత రాజకీయ వ్యాఖ్యలు – చర్యలు తీసుకోవాలని ఏసీపీకి బీజేపీ ఫిర్యాదు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 17 హైదరాబాద్ లో జరిగిన భారత్ సమ్మిట్ లో విదేశీ సంస్థ ప్రతినిధి,పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్ (ఫ్రాన్స్) సెక్రెటరీ జనరల్ జియాకోమో ఫిలిబెక్ చేసిన రాజకీయ వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ సిద్దిపేట ఏసీపీకి ఫిర్యాదు చేశారు.సోమవారం సిద్దిపేటలోని ఏసీపీ కార్యాలయంలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనవంబర్ 13,14 తేదీల్లో హైదరాబాద్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన భారత్ సమ్మిట్ లో ఇటలీకి చెందిన జియాకోమో ఫిలిబెక్... ఓట్ చోర్..గద్దె చోడ్ అంటూ ప్రధానిని ఉద్దేశించి నినాదాలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుచేశామన్నారు..భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందంటూ, రాహుల్ గాంధీకి మద్దతుగా మాట్లాడటం పట్ల మండిపడ్డారు.ఒక విదేశీ పౌరుడు,అదీ కాన్ఫరెన్స్ వీసాపై వచ్చిన వ్యక్తి,భారతదేశ అంతర్గత రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం వీసా నిబంధనల ఉల్లంఘన అని,ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ – 2025 ప్రకారం నేరమని బైరి శంకర్ పేర్కొన్నారు.ఇది భారత్ సమ్మిట్ కాదు,యాంటీ భారత్ సమ్మిట్.విదేశీ శక్తులను పిలిచి దేశాన్ని,ప్రధానిని అవమానించడం కాంగ్రెస్ కు అలవాటైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ నవ్వుతూ ఆవ్యాఖ్యలను ఆస్వాదించడం



సిగ్గుచేటన్నారు.ఒక విదేశీ రాజకీయ ప్రతినిధికి భారత చట్టాలను ఉల్లంఘించే స్వేచ్ఛ లేదని,ఫిలిబెక్ పై,అతనికి వేదిక కల్పించిన నిర్వాహకులపై కేసు నమోదు చేసి,వీసా రద్దు చేసిచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇదే అంశంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు నేతృత్వంలోని బృందం ఇప్పటికే హైదరాబాద్ లో డీజీపీ సీవీ ఆనంద్ కు ఫిర్యాదు చేసింది.అందులో భాగంగానే జిల్లా స్థాయిలో కూడా ఏసీపీకి ఫిర్యాదు చేసినట్లు బైరి శంకర్తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్,కాసని గొట్టు సంతోష్ప్రదనకార్యదర్శులు కెమ్మసారం సంతోష్ బి.సునీల్,గుండ్లజనార్దన్, శ్రీను,వేణు,చెందిసత్యనారాయణ, అరిగే యాదగిరి,కృష్ణ,మహేందర్,సంతోష్గణేష్,రాజిరెడ్డి,ప్రశాంత్ ,కార్తిక్,

ప్రతీ ఇంటికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం : పట్నం మహేందర్ రెడ్డి,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో):ప్రతీ ఇంటికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం ఈ నెల 19 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు అవుతుందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.మేడ్చల్ నియోజకవర్గం లో రెండో రోజు అయన పర్యటించారు. జిఎన్ఆర్ కన్వెన్షన్ అత్తిపెల్లి లో కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించిన పట్నం మహేందర్ రెడ్డిపాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటెల రాజేందర్,కలెక్టర్ మనూ చౌదరి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్రూ. 5 కోట్ల నిధులతో తూము కుంట ఇందిరమ్మ ఇళ్ల పరిసరాలలో వ్యర్థ, వర్షపు నీటి ప్రవాహ కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.కీసర సర్కిల్ పరిధిలో దమ్మాయిగూడ లోని ఆర్ జీ కే కాలనీలో రూ. 5 కోట్ల నిధులతో వ్యర్థ, వర్షపు నీటి ప్రవాహ కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకునే సదుద్దేశంతో ఈనెల 19 నుండి రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు పరుస్తుంది. 18 – 59 ఏళ్ల వయసు మధ్య గల కుటుంబ యజమానికి రూ. 5 లక్షల బీమా పథకాన్ని ప్రభుత్వం అందించనుంది.రాష్ట్రంలో కొత్తగా 4 లక్షల 63వేల మందికి చేయూత పెన్షన్లు మంజూరయ్యాయని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం ప్రతీ నెలా రూ. 114 కోట్లు బాధితుల కోసం భరిస్తుందన్నారు.మేడ్చల్ జి ల్లాలో కొత్తగా 25,553 చేయూత పింఛన్లు మంజూరవగా, నియోజకవర్గం 6,681మందికీ,ఉప్పల్ లో 4,278 మందికి, మల్కాజిగిరి లో 2,705 మందికి, కుద్బుల్లాపూర్ లో6,685 మందికి, కూకట్పల్లి లో 5,203 మందికి చేయూత పింఛన్లు మంజూరైనట్లు మహేందర్ రెడ్డి వివరించారు.ఇవే కాకుండా నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.ఉచిత బస్సులతో మహిళలందరికీ గౌరవంగా రాష్ట్రమంతా తిరిగేలా



అవకాశం కల్పించిందని మహేందర్ రెడ్డి అనారు.కొత్త రేషన్ కార్డులు, రూ. 500 కే వంట గ్యాస్ అందించడం లాంటి సంక్షేమ పథకాలు ప్రతి నిరు పేదకు చేరిందని మహేందర్ రెడ్డి వెల్లడించారు.రాష్ట్రంలో ప్రతి నిరుపేద సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా విధానాలు సాగుతున్నాయని శాసనమండలి ప్రభుత్వం వచ్చి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.మేడ్చల్ ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా పేదల సంక్షేమం కోసం కృషి చేసిదై ఉండాలని అన్నారు. రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదని సంక్షేమం శాశ్వతం అని అన్నారు. రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంమైన పేదల కోసం తపించాల్సిందేనని చెప్పారు. ఇంకను పెన్షన్ అందని వారందరికీ పెన్షన్ కల్పించాలని చెప్పారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ని నెర వేర్చుకునేలా పెన్షన్ 4000 అందించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతిపక్షాలను కలుపుకొని పోవాలని అన్నారు. కలెక్టర్ మనూ చౌదరి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. సమన్వయంగా పనిచేస్తే ప్రభుత్వ పథకాలని విజయవంతం అవుతాయని అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం

– పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

కీసర, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం, ఆర్ ఎల్ నగర్ ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్మాణ అనుమతులను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా నాగారం నుండి ఘట్కేసర్ కి వెళ్లే ప్రధాన రహదారిలో అక్రమ షెడ్డు నిర్మాణం కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రచారం జరుగుతుంది. గత కొన్ని రోజులుగా అక్రమంగా షెడ్డు నిర్మాణ పనులు కొనసాగుతుండగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంలో ఆంతరమేమిటని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకునే అధికారులు ఈ నిర్మాణ విషయంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాల్సి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అక్రమంగా షెడ్డు నిర్మాణం కొనసాగుతున్నప్పటికి ప్రారంభ దశలోనే ఆపకుండా మున్సిపల్ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల ద్వంద వైఖరి పై స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ప్రభుత్వానికి



రావలసిన ఆదాయం కోల్పోవలసి వస్తుంది. అక్రమ నిర్మాణాల విషయంలో నోటీసుల పేరుతో కాలయాపన చేయకుండా నిర్మాణం అక్రమం అని తేలితే చర్యలు తీసుకొని ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం వచ్చే విధంగా చేయాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణ అనుమతుల ఉల్లంఘనపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

సిర్పూర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం మహా పాదయాత్రలో ఎమ్మెల్సీ విఠల్ కాగజ్‌నగర్ నుంచి టోంకిని వరకు 23 కిలోమీటర్ల పాదయాత్ర

కాగజ్‌నగర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని, బాధితులకు న్యాయం జరగాలనే లక్ష్యంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ మహా పాదయాత్రలో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి హనుమాన్ ఆలయం నుంచి సిర్పూర్ (టి) మండలం టోంకిని గ్రామంలోని సిద్ధి హనుమాన్ ఆలయం వరకు సుమారు 23 కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో ఎమ్మెల్సీతో పాటు పలువురు కౌన్సిలర్లు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, యువకులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలని స్వామివారిని ప్రార్థిస్తూ పాదయాత్ర కొనసాగించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని బాధితుల పక్షాన నిలబడటమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్సీ దండె విఠల్ తెలిపారు. ప్రజల న్యాయమైన ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యంగా బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. అనంతరం టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉ



ండాలని స్వామివారిని వేడుకున్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగి వారి జీవితాల్లో మంచి రోజులు రావాలని ప్రార్థించారు. మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేసిన కౌన్సిలర్లు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, హనుమాన్ భక్తులకు ఎమ్మెల్సీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ తన వంతు కృషి కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

తెలంగాణ జ్నలిస్టు ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేరుస్తాం

ఎమ్మెల్సీ, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీసభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, శోభన్‌రెడ్డి ప్రత్యేక కెటగిరీలో ఉద్యమ జర్నలిస్టులను గుర్తించాలి: టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు కె విరాహత్‌అలీ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి జర్నలిస్టులకు ఇచ్చిన హమీలను ప్రభుత్వం నెరవేర్చాలి ఎమ్మెల్యేలు పటోళ్ళ సభితాఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్ నవంబర్ 17 (విజన్ఆంధ్ర-ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ గళం, కళం ద్వార సుధీర్ఘ పోరాటం చేసినటువంటి ఉ ద్యమ జర్నలిస్టుల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా తెలంగాణ ఉద్యమకారుల కమిటీ ప్రత్యేక చొరవ తీసుకుని న్యాయం చేసే విధంగా కృషి చేస్తుందని ఎమ్మెల్సీ, తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ టీయూడబ్ల్యూజే ఐజేయూ శాఖ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డిఅన్నారం డివిజన్ నేతాజీనగర్ శ్రీసాయి గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ఉద్యమం, జర్నలిస్టుల సందేహాలు అవగాహన కార్యక్రమానికి ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు శోభన్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పటోళ్ళ సభితాఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే, ఐజేయూ తెలంగాణ రాష్ట్ర ఆధ్యక్షులు కె విరాహత్‌అలీ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాధకిషన్, టీయూడబ్ల్యూజే ఐజేయూ ఉపప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, రంగారెడ్డిజిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీం, మేకల సత్యనారాయణ, ఎల్బీనగర్ తెలంగాణ ఉద్యమకారుల కమిటీ మాజీ అధ్యక్షులు, పిడికిలి దినపత్రిక ఎడిటర్ చామకూర రాజు, తెలంగాణ ఉద్యమకారుడు, విశ్వంభర తెలుగు దినపత్రిక ఎడిటర్ కాచం సత్యనారాయణగుప్త, ఉద్యమకారుల జర్నలిస్టులతో కలిసి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు లేవనెత్తిన పలు అంశాలను ప్రొఫెసర్ కోదండరాం, శోభన్‌రెడ్డిలు క్షుణ్ణంగా అధ్యయనం చేసి కమిటీ సిఫార్సు చేసే నివేదికలో పొందు పరుస్తామని వారు హమీ ఇచ్చారు. అనంతరం వక్తలు మాట్లాడుతు....తెలంగాణ మలిదశ ఉద్యమానికి వేదికైనటువంటి ఎల్బీనగర్ ప్రాంత జర్నలిస్టుల కృషి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఉద్యమంలో ఎల్బీనగర్

ప్రాంత జర్నలిస్టులు అప్పటి కాలంలో అనేక ప్రత్యక్ష ఉద్యమాలు, నిరసనలు, వంటావార్పు, తెలంగాణ ధూంధాం ఇలా అనేక కార్యక్రమాలను ప్రామణికంగా తీసుకుని ఉద్యమంలో పాలువంచుకోవడం అభినందనీయమని వారు ప్రశంసించారు. ఆనాటి పాలకుల ఒత్తిడిలు, పోలీసుల అణిచివేతలను సైతం ఎదిరించి తమ కళం, గళంతో అనునిత్యం ఉద్యమంలో పాలు పంచుకున్న జర్నలిస్టులు స్ఫూర్తిధాయక పోరాటం చేశారని వారు గుర్తుచేశారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మలిదశ తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డగా ఎల్బీనగర్ ప్రాంతం చరిత్ర పుట్టల్లో లిఖించబడిందని నాటి పోరాట స్ఫూర్తిని, అభయాన్ని వక్తలు ప్రశంసించారు. అన్ని అణిచివేతలు చేసినా ఉద్యమస్ఫూర్తిని రగిలించిన ఎల్బీనగర్ ప్రాంతంలోని తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులు, కవులు, కళాకారులు సమస్త ప్రజానికం ఎదురు నిలబడిన నాటి స్ఫూర్తి ఎంతో ప్రశంసనీయమన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హమీల మేరకు కార్యచరణలో భాగంగా ఏర్పాటు అయినటువంటి తెలంగాణ ఉ ద్యమకారుల గుర్తింపు కమిటీ జర్నలిస్టుల పోరాటాన్ని ఖచ్చితంగా పరిగణలోకి తీసుకుని ఎల్బీనగర్ ప్రాంత జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా కార్యచరణ చేయడంతోపాటు నేడు సమావేశంలో జర్నలిస్టులు లేవనెత్తిన అంశాలను సైతం అధ్యయనం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పటోళ్ళ సభితాఇంద్రారెడ్డి మాట్లాడుతు....తాను హోమంత్రిగా ఉన్న కాలంలో తెలంగాణ ఉ ద్యమానికి తనవంతు సహకారం పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ఆమె గుర్తుచేశారు. జర్నలిస్టులకు న్యాయం చేయడం కోసం తానెప్పుడు సంసిద్ధమై ఉంటానని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతు.....జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హమీలను నెరవేర్చాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ప్రాంత జర్నలిస్టులు, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులు తెలంగాణ వెంకన్న, సీనియర్ జర్నలిస్టులు బి మల్లేష్‌యాదవ్, మధుసూదన్, చాపల శ్రీనివాస్, విజన్ఆంధ్ర తెలుగు దినపత్రిక ఎల్బీనగర్ ఇంచార్జి నర్రి రమేష్, వివిధ పత్రికల జర్నలిస్టులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా అమలుకు పకడ్బంది ఏర్పాట్లు ఈ నెల 19 నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసేందుకు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి ఆయన మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 19వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక శిబిరాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. పథకం ఉద్దేశం, ప్రయోజనాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని, గ్రామాల్లో బుధవారం టామ్ టామ్ (డప్పు చాటింపు) వేయించాలని ఆదేశించారు.అర్హతలు, ప్రయోజనాలు ఇలాకుటుంబాన్ని పోషించే ప్రధాన యజమాని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉ ండాలి. కుటుంబానికి సంపాదించే వ్యక్తి అనుకోకుండా మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం, బీమా కంపెనీల సహకారంతో రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తుంది. దరఖాస్తుదారులు తమ కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా సూచించే అవకాశం ఉంది. ?రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారులను గుర్తించి ముందస్తుగా దరఖాస్తులను సిద్ధం చేయాలి. రేషన్ కార్డులు లేనివారు ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు.ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్లతో మండల స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి శిబిరాల ఏర్పాట్లను పరిశీలించాలి.? గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ



పంచాయతీకి ఒక ప్రత్యేక శిబిరం, పట్టణాల్లో ప్రతి వార్డుకు ఒకచోట క్యాంపులు ఏర్పాటు చేయాలి. ఎక్కువ

ఆదిలాబాద్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

భూమిపూజ చేసి పనులు ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17(విజన్ ఆంధ్ర)జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేక చొరవ తీసుకొని రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో ప్రహరీ గోడ, ఫ్లోరింగ్, మరుగుదొడ్ల నిర్మాణం తదితర పనులు చేపట్టనున్నారు.ఈ సందర్భంగా మంగళవారం ప్రెస్ క్లబ్ ఆవరణలో కలెక్టర్ రాజర్షి షా భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ అత్యాధునిక పోస్ట్ ప్రొడక్షన్ కేంద్రం ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక పోస్ట్ ప్రొడక్షన్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంస్థ ఆపరేషన్స్ అండ్ స్ట్రాటజిక్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అఖిల్ అక్కెనేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 25 ప్రత్యేక సూట్‌లతో పాటు, నగరంలోనే అతిపెద్ద కలర్ గ్రేడింగ్ సూట్, బార్కో హెచ్‌డిఆర్, గ్రేడింగ్, డాల్బీ అట్మాస్ సౌండ్ మిక్సింగ్ వంటి ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. సినిమాలు, ఓటీటీ, టెలివిజన్, ప్రకటనల నిర్మాణాలకు సమగ్ర సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. చిత్ర నిర్మాతలకు నాణ్యమైన సాంకేతిక, సృజనాత్మక సహకారం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు

అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు...జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17(విజన్ ఆంధ్ర)ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి పూర్తి పారదర్శకతతో అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించాలనే ఉద్దేశంతో గ్రామస్థాయిలో ప్రత్యేకంగా దరఖాస్తులు స్వీకరించి, అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో జిల్లావ్యాప్తంగా సుమారు 14,500 కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని, ఒక్క సిరికొండ మండలంలోనే 4,500 పింఛన్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. మారుమూల ప్రాంతాలు, పీవీటీజీ గ్రామాల్లోని దివ్యాంగులకు ప్రత్యేక రిమ్స్ వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాటు పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు నవంబర్ 19 నుంచి నాలుగు వారాలపాటు విడతలవారీగా గ్రామాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డు ఆధారంగా కుటుంబ యజమాని వివరాలు, నామినీ వివరాలను నమోదు చేసి, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను అర్హులకు దశలవారీగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, డీఆర్డీఏ అధికారి రవీందర్ రాథోడ్, తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో సంతోష్, స్థానిక సర్పంచ్ దత్తు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇటుకతో తలపై మోది .. కత్తితో మర్మాంగం కోసి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): మద్యం మత్తులో జరిగిన ఘర్షణ ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొంది. డబ్బుల విషయంలో ఏర్పడిన వివాదంతో పాటు తనను, తన తల్లిని దూషించాడన్న కోపంతో ఓ బాలుడు తనతో పాటు పనిచేస్తున్న వ్యక్తిని అత్యంత కిరాతకంగా హత్య చేశాడు. బాలుడిని అరెస్టు చేసిన పోలీసులు సోమవారం రిమాండ్కు తరలించారు. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సీఐ పి.కిర ణ్ తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా సత్తెనపల్లి యానాది కాలనీకి చెందిన బాలుడు (17) జీవనోపాధి కోసం ఘట్కేసర్ మండలం అవుషాపూర్కు వచ్చి జగత్ స్వప్న స్పార్కిల్ క్యాసిల్లో బంధువు శివ (33)తో కలిసి వాచ్మెన్పనిచేస్తూ ఒకటే గదిలో నివాసం ఉంటు న్నారు. ఈ క్రమంలో డబ్బుల విషయంలో ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదాలు కొన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో శివ.. బాలుడిని, అతడి తల్లిని దూషించడంతో కక్ష పెంచుకున్నాడు. ఆదివారం ఇద్దరూ కలిసి మద్యం తాగుతున్న సమయంలో మరోసారి గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన బాలుడు యువకుడిని కిందపడేసి, సిమెంట్ ఇటుకతో ముఖం, తలపై పలుమార్లు బలంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం గదిలో ఉన్న కూరగాయలు కోసే కత్తితో మర్మాంగాన్ని కోశాడు.

పీఎం జన్‌మన్, పీఎం జూగా పథకాల అమలుపై సమీక్ష

ఆదిమ గిరిజనులకు ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాలు వేగంగా అందించాలి -జిల్లా కలెక్టర్ కె. హరితబి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17;(విజన్ ఆంధ్ర)కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆదిమ గిరిజనుల అభ్యున్నతి, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం జన్‌మన్ (PM-JANMAN), పీఎం జూగా (PM-JUGA) పథకాల అమలు తీరుపై మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆదిమ గిరిజన సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం జన్‌మన్, పీఎం జూగా పథకాల ద్వారా ఆదిమ గిరిజన కుటుంబాలకు ఇప్పటివరకు కల్పించిన సౌకర్యాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంకా అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న జనజాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల ప్రాధాన్యతను వివరించారు. ఆదిమ గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు మాట్లాడుతూ ఆదిమ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, గృహ వసతి, పారిశుద్ధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటివరకు అందిన ప్రభుత్వ ప్రయోజనాలు, ఇంకా అందాల్సిన సౌకర్యాలు, వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని స్పష్టం చేశారు.బిలిఈ సందర్భంగా ఆదిమ గిరిజన సంఘాల నాయకులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. గిరిజన సంఘాల నాయకులు తెలియజేసిన సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదిమ గిరిజనుల అవసరాలను గుర్తించి, వారికి మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని తెలిపారుఅనంతరం కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గిరిజనుల విద్యాభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సదుపాయాలు, ఆరోగ్యం, సంక్షేమం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం చేపడుతున్న చర్యలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ సమావేశంలో వివరించారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న సేవలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు.ఆదిమ గిరిజనుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసం అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం ఉండకూడదని, గిరిజనులకు అందించాల్సిన ప్రతి సేవను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారుఈ సమీక్ష సమావేశంలో కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్, ఏపీవో ఆత్రం భాస్కర్, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు సిడాం అర్జు మాస్టర్, ఆత్రం భీంరావ్, కుర్సెంగా మోతిరామ్, కోవా విజయ్, సిడాం శంకర్ వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ఆదిమ గిరిజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రాక కొరకు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 17 నవంబర్ (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దిపేట పట్టణంలోపర్యటించనున్న నేపథ్యంలో మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మి పెరుమాళ్ తో కలిసి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రానికి హెలిక్యాప్టర్ లో చేరుకొని నిర్దేశించిన ప్రాంతం నుండి సభాస్థలి వరకు పాదయాత్ర నిర్వహించి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ, మరియు ఇందిరమ్మకుటుంబబీమా పథకాలను ప్రారంభించి భారీ బహిరంగ సభ నిర్వహిస్తారని ఇందుకు వివిధ శాఖలకు కేటాయించిన పనులను సమన్వయంతో నిర్వహించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా సభ విజయవంతం అయ్యేలా కృషి చేయాలని అన్నారు. పాసుల జారీ, డయాస్ ఏర్పాటు, అధిక సంఖ్యలో హాజరై ప్రజలకు ఇబ్బంది కలగకుండా కుర్చీల ఏర్పాటు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్ల సౌకర్యం, నిరంతరాయ విద్యుత్, సౌండ్ సిస్టం ఏర్పాటు, మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ల ఏర్పాటు, ఎలిప్యాడ్ ఏర్పాటు, గట్టి పోలీసు బందోబస్తు, వాహనాల పార్కింగ్ తదితర అన్ని పనులను పకడ్బందీగా చేయాలని అన్నారు. లాల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంజరుగుతుందని, వివిధ శాఖల అధికారులు పోలీస్ శాఖ వారు ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజారాణి, సిద్దిపేట హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వృద్ధులకు ఉచితంగా ఉపకరణాల ఆక్కన్నపేటలో రేపే శిబిరం ఏర్పాటు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) నవంబర్ 17దివ్యాంగులు మరియు వయోవృద్ధులకు ఉచిత ఉపకరణాల నమోదు మరియు నిర్ధారణ శిబిరం భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అలిమ్కో ూూ×వీజూ, హైదరాబాద్ వారి సహకారంతో, కేంద్ర ప్రభుత్వ ూణస్రా (అడిప్) పథకం క్రింద తేది 18.11.2026 రోజున అక్కన్నపేట్లూనూ రాజనూూ సిద్దిపేట జిల్లాలో ఉదయం 9.00 గం: నుండి ప్రారంభమౌతుంది, కావున దివ్యాంగులు మరియు వయో వృద్ధులకు ఉచితంగా సహాయక ఉపకరణాలు అందించేందుకు నమోదు శిబిరమును గౌరవ తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. కావున అర్హులైన దివ్యాంగులు మరియు వయోవృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. శిబిరానికి హాజరయ్యే వారు తమ సదరం (ూూణూూ=జువీ) సర్టిఫికెట్ / యూడీఐడీ (ఖణ×ణ) కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం మరియు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలి.

సర్ రోల్ అబ్జర్వర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్16(విజన్ ఆంధ్ర) ;–ఉమ్మడి వరంగల్ జిల్లా సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) రోల్ అబ్జర్వర్, ఐఏఎస్ అధికారిణి దాసరి హరిచందన ని వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.హన్మకొండలోని హరిత హోటల్‌లో జరిగిన ఈ కలయికలో కలెక్టర్ డా. సత్య శారద అబ్జర్వర్ హరిచందన కి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



అన్నారం షరీఫ్ గ్రామానికి 38 నూతన చేయూత పెన్షన్లు మంజూరు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ గౌడ్

వరంగల్ జిల్లాప్రతినిధి నవంబర్17(విజన్ ఆంధ్ర) ;–అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్లతో అన్నారం షరీఫ్ గ్రామంలో పలువురు లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. గ్రామానికి మొత్తం 38 నూతన పెన్షన్లు మంజూరు కావడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ గౌడ్ లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో అన్నారం షరీఫ్ గ్రామానికి 38 నూతన చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. గీత కార్మికులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసిందని తెలిపారు.సామాజికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు నెలనెలా పెన్షన్ అందడం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యల్లో భాగంగానే పెద్ద సంఖ్యలో పెన్షన్లు మంజూరయ్యాయని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు భిక్షపతి, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు రామకృష్ణ, నాగరాజు, రాజబాబు, జలంధర్, రామచందర్, సుధాకర్, సీనియర్ నాయకులు మోటపోతుల సారంగపాణి, గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యాకుబ్ షా వాలి దర్గా ను దర్శించుకున్న టి పి సీ సీ అధికార ప్రతినిధి బోడ డిన్నా



వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17(విజన్ ఆంధ్ర) ;–వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్ యాకుబ్ షా వాలి దర్గాను టి పి సీ సీ అధికార ప్రతినిధి బోడ డిన్న ఈరోజు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి దర్గా దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చేవరమని తెలిపారు. అధికార ప్రతినిధి గా ఎన్నికైన సందర్భంగా దర్గా లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో పర్వతగిరి మండల వాసులు మరియు డిన్న ఆత్మీయులు జయరాజ్ సురేందర్ ప్రవీణ్ యాకయ్య రమేష్ విజేందర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్ వెనుక వాహనదారుడి హల్‌చల్ - ప్రజల్లో భయాందోళన

విజయవాడ విజయవాడలో చర్చి సెంటర్ నుంచి సితార వరకు స్కూల్ బస్ వెనుక వాహనదారుడు డేంజర్ డ్రైవింగ్ చేసిన వీడియోలు హల్ చల్ చేసాయి. స్కూల్ బస్‌కు దగ్గరగా వెనుకాల ఫాలో అవుతూ వెనకాలే వచ్చే వాహన దారుణ్ణి డ్రైవింగ్ చేయకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించినట్లు స్థానికులు ఆరోపించారు. వాహనం వెనుక నంబర్ ప్లేట్ తీసేసి రైడ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినట్లు సమాచారం. ఘటనపై పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గో పూజ మహోత్సవం

వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్17(విజన్ ఆంధ్ర) ;–విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరిలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో గోమాత పూజ నిర్వహించారుఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఫణి శర్మ గ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి.. గో సంస్కృతి యొక్క స్వరూపము. వివిధ పండుగలలో, గోవులను స్మరించుకుంటాము, పూజిస్తాము మరియు గోవుకు ప్రత్యేక ప్రాముఖ్యతను ఇస్తాము హిందువులందరం గో మాత ను ముక్కోటి దేవతల నిలయం గా పూజిస్తాము అని తెలియచేసారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గుడ్ల శ్రీధర్ మరియు కార్యదర్శి పోలోజు శ్రీనివాసచారి మాట్లాడుతూ గో రక్షణ ప్రతి హిందువు బాధ్యత గోవులో చాలా సానుకూల శక్తి ఉందని శాస్త్రీయ పరిశోధనలో తేలింది.ఆవు వెనుక వెన్నెముకలో ఉండే సూర్యకేతు నాడి హానికరమైన రేడియేషన్‌ను అడ్డుకోవడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతుంది. ఈ సూర్యకేతువు నాడి సర్వ రోగాలను నశింపజేస్తుంది, సర్వ విషనాశకము.ఆవు పేడ న్యూక్లియర్ రేడియేషన్‌ను నాశనం చేస్తుంది. ఆవు పేడ ఆల్ఫా, బీటా మరియు గామా కిరణాలను గ్రహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది సూర్యకేతువు నాడి సూర్యకిరణాల నుండి వెలువడే శక్తిని గ్రహిస్తుంది, అది బంగారంగా ఉత్పత్తి అవుతుంది. ఆ బంగారం నేరుగా ఆవు పాలు మరియు మూత్రంలో చేరుతుంది. అందుకే ఆవు పాలు, మూత్రం లేత పసుపు రంగులో ఉంటాయి. ఈ పసుపు రంగు కెరోటిన్ మూలకం వల్ల వస్తుంది, ఇది క్యాన్సర్ మరియు ఇతర వ్యాధులను నివారిస్తుంది ఈ బంగారం ఆవు పేడ ద్వారా పొలాలకు వెళ్తుంది అందుకే 'గోమయే వసతే లక్ష్మీ' అంటారు. ఆవు పేడను కాల్చడం వల్ల క్రిములు, దోమలు నశిస్తాయి ఆవు నెయ్యితో హవాన్‌పై రష్యాలో శాస్త్రీయ ప్రయోగాలు జరిగాయి. ఒక తులం ఆవు నెయ్యితో యజ్ఞం చేయడం ద్వారా చాలా పెద్ద మొత్తం లో ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుంది గోవు ఆధారిత వ్యవసాయం (సేంద్రీయ వ్యవసాయం) – ఉపాధి యోగ్యమైనది, ఆర్థికంగా ఫలోపేతం చేసేది, ఆరోగ్యాన్ని



ప్రోత్సహించేది మరియు పర్యావరణ పరిరక్షణిఒక గ్రాము దేశవాళి ఆవు పేడలో కనీసం 300 కోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. ఈ బాక్టీరియం పొలాల్లోని అనేక సూక్ష్మక్రిములను చంపడం ద్వారా నేలను సారవంతం చేస్తుంది. భారతీయ ఆవు పేడతో తయారైన ఎరువు వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు గో రక్షణ గో సేవ చేస్తూ మన సంస్కృతిని మన మనుగడని కాపడడం కోసం పాటు పడాలని గో హత్య నిర్మూలనకై ప్రతి ఒక్కరు పని చేయాలనీ తెలిపారుఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ పర్వతగిరి ఉపాధ్యక్షులు కొప్పు రవి, గోరక్ష ప్రముఖ్ బైరి అఖిల్, బజరంగ్ దళ్ కన్వీనర్ పెండ్యాల సాయి శ్రీరామ్, కో కన్వీనర్ కందగట్ల ఎశ్వంత్, సాప్తహిక్ మిలన్ ప్రముఖ్ జూపూడి కృష్ణ చైతన్య, సస్సంగ్ ప్రముక్ శివ రెడ్డి, సహా ప్రముఖ్ జూపూడి వెంకటేశ్వర్లు , సేవ ప్రముఖ్ చీదురు తిరుపతి, గగో రక్ష సహా ప్రముఖ్ అభిలాష్ తదితర కార్యకర్తలు గో సేవకులు గో రక్షకులు ఈ పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

టోంకిని సిద్ధి హనుమాన్ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే హరీష్ బాబు మహా పాదయాత్రలో ప్రత్యేక పూజలు.. భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ



సిర్పూర్ (టి) నవంబర్ 17(విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం టోంకిని గ్రామంలో వెలసిన శ్రీ టోంకిని సిద్ధి హనుమాన్ స్వామి ఆలయంలో మహా పాదయాత్ర సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. భజన బృందంతో కలిసి భజన సంకీర్తనలు ఆలపిస్తూ భక్తులతో మమేకమయ్యారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులతో మాట్లాడి వారి యాత్ర విశేషాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ శ్రీ సిద్ధి హనుమాన్ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం నుంచి తెలంగాణ రాష్ట్రం గట్టెక్కాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమృద్ధిగా వర్షాలు కురవాలని వేడుకున్నట్లు పేర్కొన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో కూడిన ఇటువంటి మహా పాదయాత్రలు ప్రజల్లో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మహా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉక్కు మహిళ సోనియా గాంధీ - ఆత్మకథ పుస్తకావిష్కరణ

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ ఆత్మకథ పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సోనియా గాంధీ నిజమైన ఉక్కు మహిళ అని కొనియాడారు. తన జీవితంలో ఎన్నో విషాదాలను, కష్టాలను ఎదుర్కొని కూడా ఎంతో ధైర్యంగా, స్థిరంగా నిలబడ్డారని తెలిపారు. త్యాగానికి ప్రతిరూపం గాంధీ కుటుంబం:భర్త, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని ఉగ్రవాదుల దాడిలో కోల్పోయి, అత్తగారు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉగ్రవాదుల చేతుల్లో బలికావడం అత్యంత ఘోరమైన, హృదయ విదారకమైన సంఘటనలని ఆయన గుర్తు చేశారు. అయినా కూడా సోనియా గాంధీ గారు కుంగిపోకుండా, కుటుంబాన్ని, పార్టీని, దేశాన్ని ముందుండి నడిపించారన్నారు. ఇటలీ నుండి వచ్చి భారతదేశ కోడలుగా, భారతీయ సంస్కృతిని అలవర్చుకుని, దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి సోనియా గాంధీ అని అన్నారు. ప్రధాని పదవి అందివచ్చినా దానిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలిగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.లిప్రతి కార్యకర్త చదవాల్సిన పుస్తకం:లి ఆత్మకథ పుస్తకంలో సోనియా గాంధీ జీవితంలోని ఎన్నో తెలియని విషయాలు, త్యాగాలు, పోరాటాలు, కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషి ఉన్నాయని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు ఈ పుస్తకాన్ని చదివి స్ఫూర్తి పొందాలని కంది శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.యువతకు, మహిళలకు సోనియా గాంధీ జీవితం ఒక ఆదర్శమని, కష్టాల్లో కూడా ధైర్యంగా నిలబడడం ఎలాగో ఈ పుస్తకం నేర్పుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోఆత్మా కమిటీ చైర్మన్ గమ్మ సంతోష్ , మాజీ సర్పంచ్ బోజారెడ్డి, ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మల్లీ బీఆర్ఎస్ రావాలి.. కేసీఆర్ సీఎం కావాలి

మెదక్ : తెలంగాణలో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ చేపట్టిన ఏడుపాయల?ఎర్రవల్లి పాదయాత్ర రెండో రోజుకు చేరుకుంది. మెదక్ జిల్లా కల్వకుంట్ల సర్పంచ్ అందె కొండల్ రెడ్డి, శంకరంపేట మాజీ సర్పంచ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రను కొనసాగిస్తున్నారు. తొలిరోజు ఏడుపాయల శ్రీ వనదుర్గ భవానీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాత్రను ప్రారంభించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, మరోసారి ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని ప్రార్థించారు. అదే సంకల్పంతో రెండో రోజు కూడా పాదయాత్రను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. తెలంగాణకు మళ్లీ పూర్వ వైభవం రావాలంటే కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో పాదయాత్ర విజయవంతంగా పూర్తికావాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ పాదయాత్రలో మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, రజక్‌పల్లి సర్పంచ్ కనకరాజు, బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్ శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మావురం రాజు, వార్డు సభ్యుడు పంపరి నాగేష్‌తో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు

మహా పాదయాత్ర భక్తులకు శ్రీ విజన్ ఫౌండేషన్ సేవలు పండ్లు, తాగునీటి పంపిణీ

వైద్య సేవలతో భక్తులకు చేయూత



కాగజ్‌నగర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో నిర్వహించిన 25వ మహా పాదయాత్ర (టెంకిని--హనుమాన్ మహా పాదయాత్ర) సందర్భంగా శ్రీ విజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు విశేష సేవలందించారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం పండ్లు, తాగునీటిని పంపిణీ చేశారు. ఎండ, అలసటతో ఇబ్బందులు ఎదుర్కొనే భక్తులకు అవసరమైన సహాయాన్ని అందించారు. అత్యవసర వైద్య సేవల కోసం ప్రత్యేకంగా బీపీ పరీక్షలతో పాటు ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పాదయాత్ర మార్గంలో భక్తులకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్సీ దండె విఠల్ నందర్శించి అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించారు. భక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వైద్య నదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. సేవా కార్యక్రమాలను చేపట్టిన ఫౌండేషన్ డైరెక్టర్ లయన్ డాక్టర్ రెడ్డి శ్రీనివాస్‌ను, ఆయన బృంద సభ్యులను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. భక్తులకు అండగా నిలిచి సేవలందించిన ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. పాదయాత్రలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఫౌండేషన్ చేసిన కృషిని పలువురు ప్రశంసించారు.



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే సైకిల్ యాత్ర లక్ష్యం
సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించేందుకు చేపట్టిన సైకిల్ యాత్రను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం కలెక్టరేట్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం నుంచి న్యూఢిల్లీ వరకు సుమారు 3,000 కిలోమీటర్ల మేర ఐ. విజయలక్ష్మి ఈ సైకిల్ యాత్రను చేపట్టారు. అక్టోబర్ 22న ప్రారంభమైన ఈ యాత్ర డిసెంబర్ 10వ తేదీ వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాలను ప్రజలకు తెలియజేస్తూ, యువతను డ్రగ్స్ బారి నుంచి కాపాడాలనే సంకల్పంతో ఐ. విజయలక్ష్మి చేపట్టిన ఈ సైకిల్ యాత్ర అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.

బాలల ఎదుగుదలకు పోషకాహారమే పునాది!

అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలి
ప్రతి మంగళవారం 10 నిమిషాల కార్యక్రమంతో పోషణపై అవగాహన
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల బ్యూరో చీఫ్,నవంబర్ 17 (విజన్ ఆంధ్ర):చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, ఆరేళ్లలోపు పిల్లలను తల్లిదండ్రులు ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. బాలల పెరుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తూ, పోషకాహార లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు.మంగళవారం ముస్తాబాద్‌లోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'ప్రతి మంగళవారం 10 నిమిషాల కార్యక్రమం'లో కలెక్టర్ పాల్గొని చిన్నారుల ఎత్తు, బరువును పరిశీలించారు. తీవ్ర, మధ్యస్థ పోషకాహార లోపం (సామ్, మామ్) ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులను ఆవిష్కరించారు.పిల్లల తొలి వెయ్యి రోజులు కీలకంఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లల జీవితంలో తొలి వెయ్యి రోజులు అత్యంత కీలకమని, ఈ దశలో తగిన పోషకాహారం అందిస్తే ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పునాది పడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆటపాటలు, బొమ్మల ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యాబోధన అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి మంగళవారం 10 నిమిషాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల్లో వసతుల మెరుగుదల, పోషకాహార పంపిణీ, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. త్వరలో జిల్లాలో ఎనీమియా ముక్త్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధరక్తహీనతతో బాధపడుతున్న మహిళలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు వంటి పోషక విలువలున్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీఅంగన్వాడీ కేంద్రం పర్యటన అనంతరం సమీపంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతన యూనిఫాంలతో ఉన్న విద్యార్థులతో ముచ్చటిస్తూ గణితం, ఇతర పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు.లోపాలను గుర్తిస్తే మెరుగైన వైద్యంపిల్లల్లో ఎదుగుదల లోపాలు, వినికిడి, మాట, మానసిక వికాస సమస్యలు, నడకలో ఇబ్బందులు, పుట్టుకతో వచ్చే ఆరోగ్య సమస్యలు, రక్తహీనత, పోషకాహార లోపాలను అంగన్వాడీ సిబ్బంది ద్వారా గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఆర్‌బీఎస్‌కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి అవసరమైన చికిత్స అందిస్తారని వివరించారు. అవసరాన్ని బట్టి కరీంనగర్‌లోని ఎన్ఆర్‌సీ కేంద్రంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత వైద్య సేవలు కల్పిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ రెడ్డి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి నిర్మల, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీవో లచ్చాలు తదితరులు పాల్గొన్నారు.

5226 మందికి పెన్షన్ చెక్కుల పంపిణీ - ప్రజా ప్రభుత్వం అంటే ఇదే: కంది శ్రీనివాస్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాల పండుగ - కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కంది వెల్లడి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్ ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం లి5226 మందికిలి ఒంటరి మహిళా, వికలాంగ, వితంతువు పెన్షన్ల చెక్కులను కంది శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.ప్రతి ఇంటికి సంక్షేమం అందుతోందిఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంటే కేవలం మాటలు కాదు, చేతల్లో చూపించేదేనని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు.ప్రతి ఇంటికి లిఉచిత విద్యుత్‌లి, మహిళలకుఉచిత బస్ సౌకర్యంలి, కేవలం లిరూ. 500 లకే గ్యాస్ సిలిండర్‌లి వంటి పథకాలు ప్రజా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఇవన్నీ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఎంతో భరోసానిస్తున్నాయన్నారు.అర్హులెవరూ మిగిలిపోకూడదు:ఇంకా అర్హులై ఉండి పెన్షన్ రాని వారు ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని, వారికి అండగా తాను ఉంటానని హామీ ఇచ్చారు. మండలాల వారీగా సర్వే చేసి అర్హులందరికీ పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.అధికారులతో సమన్వయం చేసుకుని పెన్షన్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేశామని, ఇకపై ప్రతి నెలా సకాలంలో పెన్షన్లు అందుతాయని భరోసా ఇచ్చారు.ఈ మీడియా సమావేశంలోఆత్మ చైర్మన్ సంతోష్, బోజారెడ్డి,ఆశమ్మ,సుధాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సిరిసిల్క్ భూముల నోటీసులపై సబ్ కలెక్టర్‌కు వినతి
20 ఏళ్ల తర్వాత నోటీసులతో స్థానికుల్లో ఆందోళన
వాస్తవాలు పరిశీలించాలని రావి శ్రీనివాస్ విజ్ఞప్తి



కాగజ్‌నగర్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ సిరిసిల్క్ కంపెనీ భూముల వేలం వ్యవహారంలో దాదాపు 20 ఏళ్ల తర్వాత హైకోర్టు ద్వారా స్థానికులకు నోటీసులు జారీ కావడంపై సిర్పూర్ నియోజకవర్గ నాయకుడు రావి శ్రీనివాస్ స్పందించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వాస్తవాలను వివరిస్తూ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 2007లో అప్పటి హైకోర్టు లిక్విడేటర్ విజయభాస్కర్ నిర్వహించిన భూముల వేలంలో లాట్ నంబర్ 6లోని మొత్తం 186 ఎకరాల్లో 17.65 ఎకరాలకు తాను అత్యధిక బిడ్ వేసినట్లు రావి శ్రీనివాస్ తెలిపారు. అయితే బత్తిని వెంకటనారాయణ మొత్తం 186 ఎకరాలకు బిడ్ వేయడంతో, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తాను బిడ్ వేసిన 17.65 ఎకరాలను అదే ధరకు తనకు రిజిస్ట్రేషన్ చేస్తామని లిక్విడేటర్, వెంకటనారాయణ హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కానీ ఆ హామీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని తెలిపారు. అప్పటికే సుమారు 30 ఏళ్లుగా స్థానికులు ఆయా ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని వివరించారు. స్థానికులు తమ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన విస్తీర్ణం మేరకు ఎకరానికి నిర్ణయించిన బిడ్ ధర చెల్లిస్తే రిజిస్ట్రేషన్లు చేయించాలని తాను కోరినట్లు వెల్లడించారు. ఈ విషయంపై లిక్విడేటర్ సమక్షంలోనే రిజిస్ట్రేషన్లు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం భూముల విలువ పెరగడంతో స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ రిజిస్ట్రేషన్లు చేయకుండా స్థానికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్క్ కాలనీ, చింతగూడెం, కోయవాగు, కోసిని గ్రామాల ప్రజలకు హైకోర్టు నోటీసులు పంపించి భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించి తనతో పాటు మరో ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు ఉన్నారని తెలిపారు. తాము అందించిన వివరాలు, నివేదికను అధికారులు పరిగణనలోకి తీసుకుని వాస్తవాలను పరిశీలించాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఎన్నో ఏళ్లుగా అక్కడ నివసిస్తున్న స్థానికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రావి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలి
ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఏ ఎం సి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తాంసి మండల కేంద్రంలోని రామాలయం ఫంక్షన్ హాల్‌లో నేడు నిర్వహించిన 'చేయూత' పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ , ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపుల నర్సయ్య, తహసీల్దార్ మధుసూదన్, తాంసి సర్పంచ్ సామ సంతోష్ రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కౌడాల నారాయణ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దిశానిర్దేశం

సంగారెడ్డి బ్యూరో , నవంబర్: 17(విజన్ ఆంధ్ర)ఎలాంటి తప్పులు, లోపాలకు తావులేకుండా పారదర్శకంగా తుది ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరం నుండి ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియపురోగతి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏఎస్‌డిడి (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్ , డూప్లికేట్)ఓటర్లకు ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించినందున క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి,ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన వారి దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను ఈ నెల 21వ తేదీలోగా పూర్తి చేయాలని, పరిశీలనలో అర్హులుగా తేలిన వారిని ఓటరు జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటర్లకు సంబంధించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులా? అనర్హులా? అనే అంశాన్ని స్పష్టంగా నిర్ధారించి తుది నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్లకు సంబంధించి ప్రతి కేసుకు పూర్తి ఆధారాలు, సంబంధిత పత్రాలతో ప్రత్యేక ఫైళ్లను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో అవసరమైనప్పుడు పరిశీలించేందుకు వీలుగా ప్రతి అభ్యర్థికి సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని తెలిపారు.ఫోటో మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పెండెన్సీ లేకుండా పూర్తి చేయాలని, అదేవిధంగా ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిసారించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటినీ వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంగీత, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు,ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





ఆశ్రమ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి



వెంకటాపురం,నవంబర్ 17, (విజన్ ఆంధ్ర):వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే క్యాన్సర్ టీకా అవగాహన కార్యక్రమం పై ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంకటాపురం చిరుత పల్లి 1గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించారు .ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో హెచ్ పి వి,టీకా కార్యక్రమం నిర్వహించారు.14. సంవత్సరాలు నుండి 15. సంవత్సరాలు వయసు లోపు పిల్లల కు క్యాన్సర్ టీకా వేయించాలని అవగాహనకల్పించారు.విద్యార్థులకు ,స్కూల్ టీచర్స్ టీకా ప్రయోజనం గురించి వివరించారు ..ఆశ్రమ పాఠశాలఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులు సోమల నాయక్. వార్డెన్ ఎట్టి బాబురావు. నాగరాజు. ఆనంద రావు. టీచర్ పద్మ. ఏఎన్ఎం. వినోద వైద్య సిబ్బంది హెచ్ ఈ ఓ కోటిరెడ్డి ఏఎన్ఎంలు సుశీల. సరస్వతి. ఆశా కార్యకర్తలు మంగ వేణి. మంగ. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలోనే మాజీ సర్పంచులు,నేతల బాహాబాహీ

-బేలలో ఉద్రిక్తతకు దారితీసిన 'ఫొటో 'వివాదం.

-చేయూత ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో పిడుగుద్దుల వర్షం

-ఖంగుతిన్న ఎమ్మెల్యే, విస్మయానికి గురైన ప్రజలు



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)జిల్లా బేల మండల కేంద్రంలో జరిగిన 'చేయూత' ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది.స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమక్షంలోనే అధికార,ప్రతిపక్ష పార్టీలకు చెందిన మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ వర్గీయులు బాహాబాహీకి దిగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.బేదోడ బీపీ పరిధిలోని పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.. ప్రొసీడింగ్స్ అందుకునే సమయంలో ఎమ్మెల్యే పక్కన నిలబడి ఫొటో దిగే విషయమై బీజేపీకి చెందిన మాజీ సర్పంచ్‌కు,కాంగ్రెస్‌కు చెందిన ఉప సర్పంచ్‌కు మధ్య తొలుత చిన్నపాటి వాగ్వాదం జరిగింది.ఈ వాగ్వాదం కాస్తా క్షణాల్లో తారాస్థాయికి చేరింది.ఇరువర్గాల నాయకులు ఒకరిపై ఒకరు పిడుగుద్దులు గుద్దుకుంటూ,తోపులాటలకు దిగడంతో కార్యక్రమ ప్రాంగణంలో తీవ్ర గందరగోళం ఏర్పడింది.ఎమ్మెల్యే ముందే నేతలు ఇలా రోడ్డున పడి కొట్టుకోవడంతో అక్కడున్న లబ్ధిదారులు,పోలీసులు విస్మయానికి గురయ్యారు. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను చెదరగొట్టడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఎమ్మెల్యే వేదికపై ఉండగానే ఇలా బహిరంగంగా ఘర్షణ పడడం మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుకోహెడ చంద్రమౌళి



సిద్ధిపేటజిల్లా ప్రతినిధి నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)మార్చి నెలలో రిటైర్మెంట్ అయిన 2024 సంవత్సరంలోనుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు,ఉపాధ్యాయులకు రావాల్సిన పెన్షనరీ బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్--తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి డిమాండ్ చేశారు.ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులందరూ నల్లజెండాలతో నిరసన తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవితకాలంలో పొదుపు చేసుకున్న జీపీఎఫ్, కమ్యూటేషన్ తదితర బకాయిలు సకాలంలో అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బకాయిలు అందక 283 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. హైకోర్టు ప్రకటించిన 10 శాతం వడ్డీతో సహా బకాయిలను కోర్టుకు వెళ్లిన, వెళ్లని పెన్షనర్లందరికీ ఏకమొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు జీపీఎఫ్, కమ్యూటేషన్ అందని వారికి వెంటనే చెల్లింపులు జరపాలని, డీఏ బకాయిలను విడతలవారీగా కాకుండా ఒకే బిల్లులో చెల్లించాలని, బకాయిలు అందక మరణించిన రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాప్రకటించాలని కోరారు.ఈ సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసినా, అనేక ఉద్యమాలు చేపట్టినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని చంద్రమౌళి విమర్శించారు.ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలపై చూపుతున్న శ్రద్ధ, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల న్యాయమైన బకాయిల చెల్లింపుపై కూడా చూపాలని అన్నారు. పెన్షనర్ల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం స్పందించేలా చేయడమే నల్లజెండాల నిరసన ఉద్దేశమని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షనరీ బకాయిలను వడ్డీతో సహా చెల్లించి, రిటైర్డ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోహెడ చంద్రమౌళి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు పొన్నమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19 నిర్వహించే సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 17 నవంబర్ విజన్ ఆంధ్ర సిద్దిపేట జిల్లా ఈ నెల 19వ తేదీన సిద్దిపేట జిల్లాకేంద్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో సభ ప్రాంగణాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు సిద్దిపేట బైపాస్ రోడ్డులోని నాగదేవత ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్ల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్, బారికేడింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు, జన సమీకరణ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణంతో పాటు ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తొలిసారిగా, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్నిప్రారంభించనున్నారు. అదే రోజున మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు.ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో ప్రజల కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సభా వేదిక నుంచిప్రసంగించనున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు సిద్దిపేటతో పాటు గజ్వేల్, దుబ్బాక, జనగామ, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ,నర్సాపూర్, మెదక్నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలోతరలిరానున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పాదయాత్ర ప్రారంభమయ్యే ముస్తాబాద్ చౌరస్తాను కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాల్ తో కలిసి పరిశీలించారు.

ఈనెల 19 నిర్వహించే సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 17 నవంబర్ విజన్ ఆంధ్ర సిద్దిపేట జిల్లా ఈ నెల 19వ తేదీన సిద్దిపేట జిల్లాకేంద్రంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో సభ ప్రాంగణాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు సిద్దిపేట బైపాస్ రోడ్డులోని నాగదేవత ఆలయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్ల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.సభకు వచ్చే ప్రజల వాహనాల పార్కింగ్, బారికేడింగ్, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు, జన సమీకరణ, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సభా వేదిక నిర్మాణంతో పాటు ఇతర పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ నెల 19న సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే తొలిసారిగా, ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్నిప్రారంభించనున్నారు. అదే రోజున మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు.ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, భవిష్యత్తులో ప్రజల కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై ముఖ్యమంత్రి సభా వేదిక నుంచిప్రసంగించనున్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు సిద్దిపేటతో పాటు గజ్వేల్, దుబ్బాక, జనగామ, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ,నర్సాపూర్, మెదక్నియోజకవర్గాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు భారీ సంఖ్యలోతరలిరానున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పాదయాత్ర ప్రారంభమయ్యే ముస్తాబాద్ చౌరస్తాను కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాల్ తో కలిసి పరిశీలించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.4 వేల పింఛన్ ఇవ్వాలి

బచ్చన్నపేట లో చేయూత పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



బచ్చన్నపేట విజన్ ఆంధ్ర (నవంబర్ 17) అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం రూ.4 వేల పింఛన్ మంజూరు చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నూతనంగా మంజూరైన 863 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను,కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా పింఛన్లు అందించాలని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4 వేల పింఛన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొత్తగా పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద కుటుంబాలకు పింఛన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి లావణ్య రెడ్డి తహీశీల్దార్ ఇంద్రపల్లి హుసేన్,ఉప తహీశీల్దార్ శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిద శాకల అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కోనసీమ జిల్లాలో బ్లోఅవుట్ ఆందోళనలో ప్రజలు

మామిడికుదురు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది. మామిడికుదురు మండలం నగరం గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. తాడివారి మెరక ఓఎన్‌జీసీ రీడ్రిల్లింగ్ పాయింట్ నుంచి సీఎన్‌జీ గ్యాస్ లీకైంది. చుట్టుపక్కల గ్రామాలకు గ్యాస్ విస్తరిస్తుండటంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. అప్రమత్తమైన అధికారులు.. క్షేత్రస్థాయికి వెళ్లి గ్యాస్ లీక్‌ను నివారించేందుకు చర్యలు చేపట్టారు. పరిసరాల్లోని ప్రజలను ఖాళీ చేయిస్తున్నారు. నరసాపురం నుంచి బ్లోఅవుట్ కంట్రోల్ టీమ్ నగరం గ్రామానికి బయల్దేరింది. గ్యాస్ బావి వద్ద మంటలు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది యత్నిస్తున్నారు. గ్యాస్ బ్లోఅవుట్ చుట్టూ మంటలు వ్యాపించకుండా వాటర్ అంబ్రెల్లా ఏర్పాటు చేశారు. బ్లోఅవుట్ దృష్ట్యా 216 జాతీయ రహదారి బైపాస్‌పై రాకపోకలను నిలిపివేశారు

పట్టణంలోని మహాలక్ష్మివాడలో పోలీస్ మీకోసం కార్యక్రమం

రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహణ

17 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

మహిళల భద్రతకు షీ టీమ్స్ ద్వారా ప్రత్యేక అవగాహన

విద్యార్థులు ఉన్నత లక్షల ఏర్పరచుకోవాలి

రోడ్డు భద్రతా నియమాలు పాటించిన పదిమందికి హెల్మెట్ల పంపిణీ..

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణం లోని మహాలక్ష్మివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులు పరేడ్ ద్వారా గౌరవ వందనం సమర్పించి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేయడంతో పాటు పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం, ప్రజలను వివిధ సామాజిక అంశాలపై చైతన్యపరచడం లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూచించారు. కేవలం చదువుతోనే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఒక మంచి అలవాటు, హాబీ ఉండటం వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టును అర్థం చేసుకొని చదవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కష్టపడి పనిచేసినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న పది మందికి హెల్మెట్లను అందజేసి ప్రోత్సహించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని, వాటి అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. బాల్యవివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసినా పోలీసులకు సమాచారం అందించాలని విద్యార్థులకు సూచించారు. మహిళల భద్రతపై షీ టీమ్స్ సభ్యులు ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, షీ టీమ్స్ ద్వారా తక్షణ సహాయం, భరోసా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పట్టణంలోని ఆరు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేసి అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం మహాలక్ష్మివాడలో నూతనంగా ఏర్పాటు చేసిన 17 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నివారణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ మాధవి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు ఎస్. జీవన్ రెడ్డి, లీలాకృష్ణ, జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ అధికారి పార్థసారథి, వార్డు నంబర్ 1 కౌన్సిలర్ మీరాబాయి, టీఏటీఎఫ్ అధ్యక్షుడు లచ్చిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పిల్లి కిషన్, ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూ బాగోతాలు బయట పెడతాం

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి

ఎల్ఐసీ లేఅవుట్ లో అక్రమాలపై విచారణ జరిపిస్తాం

భార్యకు బహుమతిగా ఇచ్చిన 11 ప్లాట్లు క్యాన్సిల్ చేయిస్తాం

ఇందిరమ్మ ఇండ్లు తానే ఇప్పిస్తున్నానన్న పాయల్ గొప్పలు చెల్లవు

ఇందిరమ్మ ఇండ్ల లో కేంద్రానిది ఒక్క రూపాయి కూడా లేదు

దమ్ముంటే కేంద్రం నుండి నిధులు తీసుకురా

ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే పై కంది శ్రీనివాస రెడ్డి ధ్వజం



ఆదిలాబాద్ బ్యూరో నవంబర్ 17 (విజన్ ఆంధ్ర)ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూ బాగోతాలకు త్వరలోనే తెరదించుతామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఎమ్మెల్యే భూకబ్జాలపై విరుచుకుపడ్డారు. ఎల్ఐసీ లేఅవుట్ లో తన భార్యకు బహుమతిగా అక్రమంగా 11ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. త్వరలో వాటిపై విచారణ కొనసాగుతోందని త్వరలోనే అవి రద్దు కానున్నట్లు తెలిపారు.అలాగే అతని సెటిల్మెంట్లు , కబ్జాలు , బెదిరింపులు , భూకుంభకోణాలు , వసూళ్లు అన్నింటిపైనా తగు ఆధారాలతో సీయం కు ఫిర్యాదు చేస్తామన్నారు. అతని బండారం బయట పెడతామన్నారు. పాయల్ శంకర్ తో రాసుకుపూసుకు తిరిగే వారు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అతడిని నమ్ముకుంటే నట్టేట మునుగుతారన్నారు.ఇందుకు గతం తాలూకు వ్యాపారుల ఉదాహరణలు వివరించారు. ఇక ఇండస్ట్రియల్ కారిడార్లోనూ పాయల్ శంకర్ లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. తన బినామీలు బంధువులు పేరు మీద తక్కువ ధరకు భూములు కొని ఎక్కువ ధరకు అమ్మాలని చూస్తున్నాడన్నారు. పాయల్ తో అంట కాగే ప్రభుత్వ ఉద్యోగులు వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లేకపోతే రిటర్న్ గిఫ్ట్ తప్పదన్నారు. ఇక ఎయిర్ పోర్ట్ తానే తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నాడని అది నిజాం కాలంలోనే ఇక్కడ ఉందన్నారు. దానిక అనువైన స్థలం ఉండడంతోనే ఆదిలాబాద్ కు ఎయిర్ పోర్ట్ మంజూరైంది తప్ప ఇందులో పాయల్ గొప్పతనమేదీలేదన్నారు.పాయల్ శంకర్ ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు.ఆదిలాబాద్ నియోజకవర్గానికి నూతనంగా 5వేల 226 చేయూత ఫించన్లు మంజూరైనట్టు తెలిపారు. ఉచిత బస్సు,ఉచిత విద్యుత్ , ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యంపంపిణీ, రైతు భరోసా, రుణమాఫీ అలాంటి అనేక సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలని సూచించారు.ఉచిత బస్సు ద్వారా మహిళలు అనుకూల ప్రదేశాలకు ప్రయాణం చేసి ఉపాధి పొందుతున్నారని అన్నారు. అలాగే గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని ఇందిరమ్మ ఇళ్లేలేని గ్రామం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్,జైనథ్ ఏయంసీ చైర్మన్ అశోక్ రెడ్డి,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, మంచికట్ల ఆశమ్మ, సుధాకర్ గౌడ్, భోజారెడ్డి, బూర్ల శంకరయ్య, షాహిద్ అలీ, ఫైజుల్లా ఖాన్,రఫీఖ్ , షకీల్ , దర్శనాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఎన్నికల్లో హింస పోల్ సిబ్బందిపై దాడి, మెజిస్ట్రేట్ కారు దగ్ధం

జైపూర్: రాజస్థాన్‌లో సోమవారం సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే బాన్స్‌వారా జిల్లాలో హింస చోటుచేసుకున్నది. ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి మద్దతుదారులు వీరంగం సృష్టించారు. పోలింగ్ సిబ్బందిపై దాడి చేశారు. జోనల్ మెజిస్ట్రేట్‌కు చెందిన వాహనాన్ని తగులబెట్టారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు వెల్లడైన తర్వాత ఈ ఘటన జరిగింది. బవిడి నినామా గ్రామ పంచాయతీ పరిధిలో ఈ విధ్వంసం చోటుచేసుకున్నది. లలిత్ కుమార్ అనే సర్పంచ్ అభ్యర్థి 32 ఓట్లతో ఓటమి పాలయ్యాడు. దీంతో అతని మద్దతుదారులు హింసకు పాల్పడ్డారు.

మహా పాదయాత్ర భక్తులకు కావేటి సవిత మనోహర్ సేవలు పండ్లు, పలహారాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ

సిద్ధి హనుమాన్ స్వామికి ప్రత్యేక పూజలు



సిర్పూర్ (టి), నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం టోంకిని గ్రామంలో వెలసిన శ్రీ టోంకిని సిద్ధి హనుమాన్ స్వామి ఆలయంలో మహా పాదయాత్ర సందర్భంగా భక్తులకు కావేటి సవిత మనోహర్ సేవలందించారు. మహా పాదయాత్రలో పాల్గొంటూ స్వామివారి దర్శనానికి వెళ్తున్న భక్తులకు పండ్లు, పలహారాలు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. పాదయాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన వంతు సహకారం అందించారు. ఎండలో పాదయాత్ర చేస్తున్న భక్తులకు పండ్లు, తాగునీరు అందించి వారి అలసటను తీర్చే ప్రయత్నం చేశారు. అనంతరం టోంకిని సిద్ధి హనుమాన్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. నియోజకవర్గంలో ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు, పేద ప్రజల కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని ప్రత్యేకంగా వేడుకున్నారు. మహా పాదయాత్రలో పాల్గొంటున్న భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. భక్తి భావంతో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భక్తులు ఆమె అందించిన సేవలను అభినందించారు.

ఆసిఫాబాద్‌లో మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదిత స్థల పరిశీలన

స్థల అనుకూలత, మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్షించిన ఐటీడీఏ పీఓ మంద మకరందు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17:(విజన్ ఆంధ్ర)ఆసిఫాబాద్ పట్టణంలో మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించిన స్థలాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థలం యొక్క అనుకూలత, రవాణా సౌకర్యాలు, తాగునీటి వసతి, విద్యుత్ సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థల విస్తీర్ణం, ఇతర సాంకేతిక అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటు ద్వారా స్థానిక వ్యాపారులు, రైతులు, గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తిదారులకు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. తద్వారా స్థానిక వాణిజ్య కార్యకలాపాలకు ప్రోత్సాహం లభించడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించి అవసరమైన సర్వే నివేదికలు, సాంకేతిక అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ప్రాజెక్టు అధికారి సూచించారు. మల్టీ మార్కెట్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన ప్రక్రియను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో ఈఈటీడబ్ల్యూ తనాజీ, ఏపీఓ (పీవీటీజీ) ఆత్రం భాస్కర్, ఆసిఫాబాద్ తాసిల్దార్ రియాజ్ అలీ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించండి

టెలి మానస్ హెల్ప్‌లైన్ 14416 సేవలను వినియోగించుకోండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17:(విజన్ ఆంధ్ర) ప్రజలకు మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'టెలీ మానస్' ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటన తెలిపారు ప్రస్తుత రోజుల్లో ఒత్తిడి, ఆందోళన, నిద్రలేమి, నిరాశ, భయం, ఒంటరితనం వంటి మానసిక సమస్యలు ఎదురైనప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా తగిన సమయంలో వైద్యుల సలహా తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. నాగేంద్ర సిడం సూచించారు. మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని, మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఎలాంటి సంకోచం లేదా భయం లేకుండా సహాయం పొందాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన టెలి మానస్ మానసిక ఆరోగ్య సహాయ సేవలు 24 గంటల పాటు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారు లేదా మానసిక ఆరోగ్య సలహా అవసరమైన వారు 14416 లేదా 1-800-891-4416 నంబర్లకు ఫోన్ చేసి నిపుణుల సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రజలందరూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన వారికి హెల్ప్‌లైన్ నంబర్ గురించి తెలియజేసి సేవలను వినియోగించుకునేలా సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అన్నారు ..

ఎల్‌నినో ప్రభావాలపై.. సంగారెడ్డిలో జర్నలిస్టు ల ర్యాలీ విజయవంతం!

-ప్ల కార్డులతో ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్
-నీరు, విద్యుత్తు పొదుపుతోనే భవిష్యత్తుకు భరోసా
బిజిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



సంగారెడ్డి బ్యూరో, నవంబర్ :17(విజన్ ఆంధ్ర) జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎల్‌నినో అవగాహన ర్యాలీ విజయవంతంగా జరిగింద. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానిక ఐబీ వద్ద జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు. సంగారెడ్డి ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీలో జర్నలిస్టులు, వివిధ రంగాల ప్రముఖులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీటిని పొదుపు చేద్దాం.. విద్యుత్తును ఆదా చేద్దాం.. అనే నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూజర్నలిస్టులు కేవలం వార్తలు రాయడానికి మాత్రమే పరిమితం కాకుండా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఎల్ ని నో పై ఇప్పటివరకు ఇలాంటి కార్యక్రమం ఎవరు నిర్వహించలేదన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు తమ వంతు బాధ్యతగా అవగాహన కార్యక్రమాన్ని జరపడం మంచి పరిణామం అని పేర్కొన్నారు. గ్రామాలు, మండలాల్లో కూడా ఈ అంశంపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంకూడా ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు అదేవిధంగా విద్యుత్తును కూడా ఆదా చేయాలని పేర్కొన్నారు. అనవసరంగా నీటిని కరెంటును వృధా చేయవద్దని పిలుపునిచ్చారు. జిల్లా టీయూడబ్ల్యుజే ఐజేయు అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని అందించడంతోపాటు.. సామాజిక సమస్యలపై చైతన్యం కల్పించడం జర్నలిస్టుల బాధ్యతని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు, ఉష్ణోగ్రతల పెరుగుదల, నీటి కొరత వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. వ్యవసాయం, తాగునీటి సరఫరా, విద్యుత్తు ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడకుండా ముందస్తు జాగ్రత్తలు అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని సూచించారు. వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవసరం లేని సమయంలో విద్యుత్తు పరికరాలను నిలిపివేయడం ద్వారా విద్యుత్తును ఆదా చేయవచ్చన్నారు. తమ యూనియన్ ఏడు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని గుర్తుచేశారు. ఇటీవల సంగారెడ్డిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రస్తావించారు. ప్రకృతి వనరుల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని కోరారు. ప్రజా చైతన్య కార్యక్రమాల్లో జర్నలిస్టులు ముందుండాలని పిలుపునిచ్చారు. ర్యాలీ విజయవంతానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. వికాస్ ఒకేషనల్ కాలేజీ యాజమాన్యానికి ధన్యవాదాలు చెప్పారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కె. ఫైజల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టీయూడబ్ల్యుజే ఐజేయుకు గొప్ప చరిత్ర ఉందని అన్నారు. గతంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. సామాజిక బాధ్యతలో తమ జర్నలిస్టు యూనియన్ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. జర్నలిస్టులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతతో భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. టీజీ ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్ మాట్లాడుతూ ఎల్ ని నో విపత్తును సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు ముఖ్యంగా రైతులు అరు తడి పంటలను వేసుకోవాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు వర్కింగ్ జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. కేవలం వార్తలను రాయడానికే పరిమితం కాకుండా సామాజికంగా కూడా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినందుకు అభినందించారు. డీపీ ఆర్ ఓ విజయలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టి యు డబ్ల్యూ జె, ఐ జె యు జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, రాష్ట్ర నాయకుడు బాసిత్, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్,మతీన్ , మల్లేష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ విల్సన్ (విలాస్), జాయింట్ సెక్రటరీ ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాసరెడ్డి,ఎలక్ట్రాన్ మీడియా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి సిద్ధూ జైన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిద్ధిక్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ జవాన్, జిల్లా కోశాధికారి లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు నజీర్, ఫోటో జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, రథసారథి దినపత్రిక సీఈఓ సంతోష్ గౌడ్, పరంజ్యోతి, సిరి పత్రిక అధినేత శివశంకర్ రావు,పటాన్చెరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పత్తి నరసింహ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షుడు రఘురాం రెడ్డి, కోశాధికారి శ్రీనివాసరెడ్డి కార్యదర్శి శివ ,ప్రభాకర్, శ్రీనివాస్‌సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మినాజ్, టి యు డబ్ల్యూ జె, ఐ జె యు నేతలు , ఇర్షాన్, విజయరాజు బాలయ్య,శివన్న జై న్ రాజేశ్వర్ , శ్రీకాంత్, మహేష్ గౌడ్, కొండాపూర్ రమేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మాచర్ల సతీష్ కుమార్, పౌర సమాజం నుంచి పోతే దార్ మనోహర్, జోగన్న గారి యాదగిరి, పోలీస్ సతీష్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

కొమురం భీంరావు కుటుంబానికి మహిళా కాంగ్రెస్ నేత అదిత పరామర్శ కుటుంబానికి అండగా ఉంటాం.. అన్ని విధాలా సహకరిస్తాం



జైనూర్ నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) జైనూర్: కొమురం భీం మనవడు కొమురం భీంరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అదిత మంగళవారం పరామర్శించారు. సిర్పూర్ (యు) మండలం పెద్దదోభా గ్రామానికి వెళ్లిన అదిత, మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధ వర్ణనాతీతమని పేర్కొంటూ వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. కుటుంబానికి తాము అండగా ఉంటామని, అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. బాధిత కుటుంబానికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కొమురం సోనేరావు, కొమురం జంగుతో పాటు గ్రామస్తులను ఆమె పరామర్శించి మాట్లాడారు. అదిత పరామర్శతో కుటుంబ సభ్యులకు ధైర్యం కలిగిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు నిర్ణీత గడువులోగా జారీ చేయాలి జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17:(విజన్ ఆంధ్ర)విద్యార్థులు, ప్రజలు వివిధ ధ్రువపత్రాల కొరకు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ధ్రువపత్రాల కొరకు మీసేవ ద్వారా చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులను సరి చూసి, నిర్ణీత గడువులోగా జారీ చేయాలని అధికారులకు సూచించారు. నివాస, ఆదాయ, కుల, కుటుంబ సభ్యుల ధృవపత్రాలు, కళ్యాణలక్ష్మి/ షాదీ ముబారక్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో గల ఆధార్ కేంద్రాన్ని సందర్శించి పని తీరును పరిశీలించారు.

విద్యార్థులు గణితంలో పట్టు సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలి

-జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17: (విజన్ ఆంధ్ర)ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులు గణిత సబ్జెక్టులో పట్టు సాధించేలా, వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లాలోని వాంకిడి మండలం అర్జుగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎస్.ఎల్.ఎన్. పోటీలో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన అందించాలని, గణిత సబ్జెక్టులో పట్టు సాధించేలా తీసివేతలు, కూడికలతో పాటు గణితానికి సంబంధించి ప్రతి అంశంపై నైపుణ్యం సాధించేలా ఉపాధ్యాయులు బోధించాలని తెలిపారు. విద్యార్థులకు చదవడం రాయడంలో గణిత సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు విద్యార్థుల అభ్యాసనా స్థాయిలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి, వారి ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటిస్తూ విద్యార్థులు 100 శాతం బడికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పౌష్టికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

పి.వి.టి.జి. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17:(విజన్ ఆంధ్ర)జిల్లాలోని ఆదిమ తెగలైన కొలాం, థోటి (పి.వి.టి.జి.) గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జూగా పథకాల ద్వారా ప్రతి గ్రామంలో వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి పి.వి.టి.జి. తెగల పటేళ్లు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 3 సంవత్సరాల క్రితం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్ మన్, ప్రధానమంత్రి జుగా కార్యక్రమాల క్రింద పి.వి.టి.జి. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, పి.వి.టి.జి. కుటుంబాలకు జీవన ప్రమాణాల పెంపొందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా పి.వి.టి.జి. సంఘాలు సహకరించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. 9 మంత్రిత్వ శాఖల ద్వారా పి.వి.టి.జి. గ్రామాలలో బహుళ ప్రయోజన కేంద్రాలు, అంగన్వాడి భవనాల నిర్మాణాలు, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా వైద్య పరీక్షలు, ప్రధానమంత్రి జన్ మన్ క్రింద పి.వి.టి.జి. లకు ఇండ్ల నిర్మాణాలు, పి.వి.టి.జి. గృహాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు, పి.వి.టి.జి. గ్రామాలకు సెల్ ఫోన్ సిగ్నల్ సేవలు, వి డి వి కె కేంద్రాల ఏర్పాటు, యువతకు నైపుణ్య శిక్షణ, త్రాగునీరు, పాఠశాలలు, వసతి గృహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొబైల్ వాహనాల ద్వారా పి.వి.టి.జి. లకు రక్తపోటు, మధుమేహం, దంత, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని, ప్రధానమంత్రి జన్ మన్ లో భాగంగా గత సంవత్సరం 2 వేల 128 మంది లబ్ధిదారులకు ఇండ్లు, ఈ సంవత్సరం 970 మంది పి.వి.టి.జి. కుటుంబాల వారికి ఇండ్లు మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటవీ శాఖ సమన్వయంతో మారుమూల గ్రామాలకు రహదారుల అనుసంధానం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసి యువత నైపుణ్య శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు పొందాలని తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, కుటుంబ పెద్ద మరణిస్తే 5 లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. పి.వి.టి.జి. సంఘ ప్రతినిధులు ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. అంతకుముందు వివిధ సంఘాల ప్రతినిధులు పి.వి.టి.జి. గ్రామాలలో నెలకొన్న సమస్యలను జిల్లా కలెక్టర్, ఐ టి డి ఓ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, ఎ పి ఓ కోలం భాస్కర్, రాజ్ గోండ్ సేవా సమితి జాతీయ ప్రతినిధి సిదం అర్జు, కోలం సంఘ ప్రతినిధులు భీమ్రావు, మాన్కు, తిరుపతి, తుడుందెబ్బ ప్రతినిధులు కోవ విజయ్, సంతోష్, శంకర్, వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాకారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి - నలుగురు అరెస్ట్




ములుగు నవంబర్ 17;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని జాకారం వద్ద పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు సోమవారం సాయంత్రం ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. జాకారంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం అందడంతో ములుగు ఎస్ఐ బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంయుక్తంగా దాడి చేశారు. అరెస్ట్ అయిన వారిని అన్నెబోయిన కుమారస్వామి (36), అబ్బాపూర్, బుక్యా నరేష్ (36), అబ్బాపూర్, మోర్త మధు (40), జకారం, జెట్టి బుచ్చయ్య (60), జా కారం గా గుర్తించారు. వారి వద్ద నుండి రూ. 5,600 నగదు, పేకాట ముక్కలు, 2 ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరినీ ములుగు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మనీలాలో గురుద్వార ఖల్సాను సందర్శించిన ప్రధాని మోదీ

మనీలా: ప్రధాని మోదీ ప్రస్తుతం ఫిలిప్పీన్స్ టూరులో ఉన్న విషయం తెలిసిందే. ఇవాళ ఆయన మనీలాలో ఉన్న గురుద్వార ఖల్సా దివాన్‌ను సందర్శించారు. అక్కడ ఆయన ప్రత్యేక పూజలు చేశారు. 49వ ఏషియాన్ సదస్సులో పాల్గొనేందుకు మోదీ పిలిప్పీన్స్ వెళ్లారు. సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన ఆ పర్యటన గురించి షేర్ చేశారు. సిక్కుల ప్రార్థనమందిరాన్ని విజిట్ చేసినట్లు ఆయన తన ఎక్స్‌లో వెల్లడించారు. ఖల్సా దివాన్ మనీలాలో అత్యంత పురాతన గురుద్వార. అయితే ఇక్కడ రీడెవలప్మెంట్ మొదలుపెట్టారు. దీని కోసం జరిగిన శంకుస్థాపనలో ఇవాళ ప్రధాని మోదీ పాల్గొన్నారు. వందేళ్ల క్రితం నాటి గురుద్వారను విజిట్ చేయడం సంతోషంగా భావిస్తానని అన్నారు. గురుద్వార పునర్ నిర్మాణ ప్రక్రియకు మోదీ శ్రీకారం చుట్టారు. భారత్-ఫిలిప్పీన్స్ సంస్కృతికి ఖల్సా దివాన్ గురుద్వార వారధిగా నిలిచిందన్నారు. ఆధ్యాత్మిక ప్రాముఖ్యతకు ఈ గురుద్వార కీలకంగా నిలుస్తుందని ప్రధాని అన్నారు. గురు సాహిబ్‌ల బోధనలు ప్రేరణ ఇస్తాయని, ప్రపంచవ్యాప్తంగా సిక్కు మతస్థులకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, ఇతరులకు సేవ చేయడంలో ముందు ఉంటారని, ఉత్తమ భవిష్యత్తును నిర్మిస్తుంటారని మోదీ తన ఎక్స్‌లో తెలిపారు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



కీసర, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడ డివిజన్ శ్రీ భవాని ఫంక్షన్ హాల్ లో నూతనంగా మంజూరు అయిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి మంగళవారం లబ్ధిదారులకు పెన్షన్స్ ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షుడు ముప్పా రామారావు, చంద్రపురి కాలనీ డివిజన్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు శాంతి కోటేష్ గౌడ్, కీసర డివిజన్ అధ్యక్షురాలు స్వప్న విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల్లో ఎరువుల మాటున వడ్డీ దందా....!

- కిరాణా దుకాణాల నుంచి నివాస గృహాల వరకు ఎరువులు, పురుగుమందుల విక్రయాలు..!
- రైతుల అవసరాలే కొందరికి వ్యాపార అవకాశాలా..?
- అప్పుల పేరుతో నెలకు రూ.3 నుంచి రూ.5 వరకు వడ్డీ వసూళ్ల ఆరోపణలు..!
- అనుమతులు లేకుండానే వ్యాపారాలా.? వ్యవసాయ శాఖ పర్యవేక్షణ ఏది..?



అశ్వారావుపేట, (నవంబర్ 18)విజన్ ఆంధ్ర :

వ్యవసాయాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమ వ్యాపారాలకు తెరలేపుతున్నారు.రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల విక్రయాల మాటున మరోవైపు అధిక వడ్డీ వ్యాపారాన్ని కూడా కొనసాగిస్తు అపరకుబేరులుగా మారుతున్న దళారివ్యవస్థ కానీ వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతన్న మాత్రం అప్పుల ఉభిలోనే కురుకుపోతున్నారు.వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తులను విక్రయించాలంటే నిర్దిష్ట నిబంధనలు, సంబంధిత శాఖల అనుమతులు తప్పనిసరి. కానీ మండలంలోని కొన్ని గ్రామాల్లో కిరాణా దుకాణాలు, నివాస గృహాల నుంచే ఎరువులు, పురుగుమందులు, విత్తనాల విక్రయాలు జరుగుతుడడం అధికారుల పర్యవేక్షణకు నిదర్శనం. వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు అనుమతులు ఉన్నాయా? లేక నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు సాగుతున్నాయా? అన్నది అధికారుల తనిఖీల్లో తేలాల్సి ఉంది.కానీ అది ఎక్కడ జరగడం లేదు.

కిరాణా షాపులే ఎరువుల దుకాణాలా.. ఇళ్లే పురుగుమందుల కేంద్రాలా?

ముఖ్యంగా వినాయకపురం, ఆసుపాక, నందిపాడు, గుమ్మడివల్లి, కావడిగుళ్ల తదితర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు సాధారణ కిరాణా దుకాణాలతో పాటు నివాస గృహాల నుంచే ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను విక్రఇంచడం గత కొన్నేళ్లుగా జరుగుతున్న వ్యవహారమే.ఆసుపాక ప్రాంతంలో ఓ వ్యక్తి తన నివాస గృహాన్నే పురుగుమందులు, విత్తనాల విక్రయ కేంద్రంగా మార్చుకుని వ్యాపారం చేస్తుంటే ఇదిలా ఉండగా, మరికొందరు కిరాణా దుకాణాల నుంచే వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు సాగిస్తున్న చర్యలు శూన్యమే ఇప్పటికి ఆ విషయాలు అధికారుల దృష్టికి రాకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే.అసలు వీరికి వ్యవసాయ శాఖ నుంచి అవసరమైన లైసెన్సులు ఉన్నాయా..? ఎక్కడి నుంచి సరుకులు సరఫరా అవుతున్నాయి.? విక్రయించే ఉత్పత్తులకు సంబంధించి కొనుగోలు, అమ్మకాల రికార్డులు నిర్వహిస్తున్నారా.? రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇస్తున్నారా..? అన్న ప్రశ్నలు ప్రశ్నలులాగే మిగిలిపోతున్నాయి .ఒకవేళ



అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతున్నట్లయితే వాటిని నియంత్రించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై లేదా..? ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇంత బహిరంగంగా దళారీ దోపిడిపై ఆరోపణలు వినిపిస్తున్నా క్షేత్రస్థాయిలో తనిఖీలు ఎందుకు కనిపించడం లేదన్నది రైతుల ప్రశ్న.

అప్పుల పేరుతో అసలు దందా.. నెలకు రూ.3 నుంచి రూ.5 వడ్డీ?

ఎరువులు, పురుగుమందుల విక్రయాల ఆరోపణలు ఒకవైపు ఉంటే, మరోవైపు రైతుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీలకు ఆ దోపిడీదారులు అప్పులు ఇస్తున్నారనే ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.సాగు ప్రారంభం నుంచి పంట చేతికొచ్చే వరకు రైతులకు పెట్టుబడి అవసరాలు తప్పవు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు ఇలా ప్రతి దశలోనూ నగదు అవసరం ఉంటుంది. ఇదే పరిస్థితిని కొందరు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అవసరమైన సమయంలో నగదు అప్పుగా ఇచ్చి, నెలకు రూపాయికి మూడు నుంచి ఐదు రూపాయల వరకు వడ్డీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ అవసరాల కోసం తీసుకున్న అప్పు చివరకు రైతులకు వడ్డీ భారంగా మారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నరు.ఎరువులు, పురుగుమందులను అప్పుగా ఇవ్వడం.. నగదు అవసరాలకు పెట్టుబడి పేరుతో రుణాలు అందించడం.. పంట చేతికొచ్చిన తర్వాత అసలుతో పాటు భారీ వడ్డీ వసూలు చేయడం వంటి వ్యవహారాలు జరుగుతున్నాయనే ప్రచారం మండలంలోని కొన్ని గ్రామాల్లో చర్చకు దారితీస్తోంది. అయితే ఈ వడ్డీ లావాదేవీలపై సంబంధిత ఆధారాలు, బాధితుల వాంగ్మూలాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఆరోపణలు నిజమైతే వాటిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతుల కష్టాలు కొందరికి కానుల వర్షమా?

ఇప్పటికే ప్రకృతి వైపరీత్యాలు, పంటల ధరల్లో ఒడిదుడుకులు, పెట్టుబడుల పెరుగుదలతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించాల్సిన వ్యవస్థలోనే అక్రమ విక్రయాలు, అధిక వడ్డీ వ్యాపారాల ఆరోపణలు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది.నాసిరకం లేదా నకిలీ ఎరువులు, పురుగుమందులు రైతుల చేతికి చేరితే పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా నిల్వలు, విక్రయాలు జరుగుతున్నట్లయితే రైతులే నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది.మరి ఇలాంటి వ్యవహారాలపై పర్యవేక్షణ చేయాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?ఆయా గ్రామాల్లో ఎరువులు, పురుగుమందుల విక్రయ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారా? లేక కార్యాలయాలకే పరిమితమవుతున్నారా? అన్న ప్రశ్నలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి.

అధికారుల తనిఖీలు ఎప్పుడు?

మండలంలోని వినాయకపురం, ఆసుపాక, నందిపాడు, గుమ్మడివల్లి, కావడిగుళ్ల ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.అనుమతులు లేకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయిస్తే,విక్రయ కేంద్రాల్లో అవసరమైన లైసెన్సులు ఉన్నాయా.? నిల్వలు ఎక్కడి నుంచి వస్తున్నాయి.? నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా.? రైతులకు బిల్లులు అందిస్తున్నారా.? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా అధిక వడ్డీలకు అప్పులు ఇస్తున్నారనే ఆరోపణలపైనా సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారా?

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను పట్టించుకోకపోతే ఆ పథకాల ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.రైతులకు అండగా నిలవాల్సిన వ్యవస్థలోనే అక్రమ విక్రయాలు, అధిక వడ్డీ వసూళ్ల ఆరోపణలు వినిపిస్తుంటే వాటిని అరికట్టాల్సిన బాధ్యత ఎవరిది? అనుమతులు లేని వ్యాపారాలు జరుగుతున్నాయా లేదా అన్నది తేల్చాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులదే కాదా.?ఉంటే అధికారుల జడ ఎక్కడ..? రైతుల చెమటను పెట్టుబడిగా మార్చుకుని కొందరు అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారు.? ఎరువుల వ్యాపారం మాటున వడ్డీ వ్యాపారం సాగుతోంది.? ఈ దళారీ వ్యవస్థను అరికట్టాలంటే దోపిడీ దొంగల అసలు రూపం బయటపెట్టాల్సినది అధికారులే ఇకనైనా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగాల్సిందే.

రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం!

- కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా
- ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర!
- అన్ని బీమా పథకాలు ఇక ఒకే గొడుగు కింద
- 19న సిద్దిపేటలో సీఎం చేతుల మీదుగా దరఖాస్తు విడుదల
- చీరల పంపిణీలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలే!



తెలంగాణ స్టేట్ బ్యూరో, చీఫ్ విజన్ ఆంధ్ర, నవంబర్ 17: రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు భరోసా ఇచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి లి"ఇందిరమ్మ బీమా"లి పేరుతో అమలు చేయాలని సీఎం తేల్చి చెప్పారు. ఇందుకోసం ఈ నెల 19న సిద్ధిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తును ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.

ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా!

రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా అందనుంది. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రెండు లక్షలు, ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

రూ.2 లక్షల బీమా ఇక రూ.5 లక్షలకు పెంపు!

ఇప్పటికే రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమాను యథాతథంగా అందేలా చూడాలన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ కూడా తప్పించడానికి వీల్లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు.

అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర!

మరోవైపు సిద్ధిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందాలని సీఎం ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

గ్రామ స్థాయిలోనే దరఖాస్తులు - విస్తృత ప్రచారం!

ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీమా దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఎవరూ మిస్ కాకుండా ప్రతి అర్హుడికి ఈ పథకం చేరాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎంవో కార్యదర్శి మానిక్ రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో సినిమా హంగామా!

- వెంకటేశ్వర స్వామి ఆలయంలో తురుమ్ ఖాన్ 2 షూటింగ్
- హీరోయిన్ ఇంద్రజను చూడడానికి పోటెత్తిన జనం!
- ఫస్ట్ పార్ట్‌ను మించి నవ్వించేలా సీక్వెల్
- రాజకీయ నేపథ్యంలో కడుపుబ్బ నవ్వించే కామెడీ ఎంటర్‌టైనర్
- డైరెక్టర్ శివ తెరకెక్కిస్తున్న తురుమ్ ఖాన్ 2
- 90% షూటింగ్ పూర్తి, ఏప్రిల్‌లో గ్రాండ్ రిలీజ్!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, కల్వకుర్తి, నవంబర్ 18, విజన్ ఆంధ్ర : కల్వకుర్తి పట్టణం ఇప్పుడు సినిమా సందడితో కళకళలాడుతోంది. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం సినిమా షూటింగ్‌తో సందడిగా మారింది. తురుమ్ ఖాన్ 2 సినిమా షూటింగ్ కోసం సినిమా హీరోయిన్ ఇంద్రజ కల్వకుర్తికి రావడంతో పట్టణం మొత్తం ఒక్కసారిగా ఆసక్తిగా మారింది. ఆలయ ప్రాంగణం మొత్తం షూటింగ్ యూనిట్‌తో, అభిమానులతో కిటకిటలాడింది.

తురుమ్ ఖాన్ హిట్ - ఇప్పుడు సీక్వెల్‌గా తురుమ్ ఖాన్ 2!

ఇంతకుముందు తురుమ్ ఖాన్ మూవీ హిట్ అవడంతో దాని సీక్వెల్‌గా తురుమ్ ఖాన్ 2 తీస్తున్నారు. ఫస్ట్ మూవీ ఏ విధంగా అయితే ప్రజలు కడుపుబ్బ నవ్వి సినిమాను ఆదరించారో, దానికంటే ఎక్కువగా ప్రజలను మరింత నవ్వించే విధంగా, ప్రజలకు సినిమా హత్తుకునే విధంగా ఉండేలా డైరెక్టర్ శివ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌లో మిస్ అయిన అంశాలను, ప్రేక్షకులు కోరుకున్న ఎంటర్‌టైన్‌మెంట్‌ను ఈ సీక్వెల్‌లో డబుల్ చేసి చూపించబోతున్నామని చిత్ర బృందం చెబుతోంది.

దేవాలయంలో ఇంద్రజ ప్రత్యేక పూజలు - ఆర్టిస్టులతో షూటింగ్! దేవాలయంలో ఇంద్రజ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్టిస్టులతో కలిసి షూటింగ్ నిర్వహించారు. ముందుగా స్వామివారికి దీపం వెలిగించి, పూజలు చేసి షూటింగ్‌ను ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన షూటింగ్‌ను చూసేందుకు భక్తులు, స్థానికులు ఆసక్తిగా తిలకించారు. ఇంద్రజ సాంప్రదాయ దుస్తుల్లో ఆలయంలో పూజలు చేస్తూ కనిపించిన దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కెమెరా ముందు ఇంద్రజ నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఆమె డైలాగ్ డెలివరీ, ఎక్స్‌ప్రెషన్స్ చూసి షూటింగ్ చూస్తున్న వారు చప్పట్లు కొట్టారు.

రాజకీయ నేపథ్యంతో కడుపుబ్బ నవ్వించే మూవీ!

ఈ సినిమాలో రాజకీయ నేపథ్యంతో పాటు కడుపుబ్బ నవ్వించే మూవీ ఉంటుందని ప్రొడ్యూసర్, డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను, ప్రజల సమస్యలను హాస్యంతో మేళవించి ఈ సినిమాను రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రతి సీన్‌లోనూ ప్రేక్షకులు నవ్వుతూనే ఆలోచించేలా ఉంటుందని డైరెక్టర్ శివ తెలిపారు. "ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ కడుపుబ్బ నవ్వుతారు. అదే సమయంలో సినిమా మెసేజ్ కూడా గుండెలకు హత్తుకుంటుంది" అని డైరెక్టర్ శివ అన్నారు. రాజకీయ నాయకుల తీరు, గ్రామాల్లో జరిగే సంఘటనలను సరదాగా చూపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నామని అన్నారు.

90% షూటింగ్ పూర్తి - ఏప్రిల్‌లో రిలీజ్‌కు సన్నాహాలు!

దాదాపు 90% సినిమాను పూర్తి చేసినట్టు, ఒక వారం రోజుల్లోగా సినిమా మొత్తం కంప్లీట్ చేసి ఏప్రిల్ నెలలో సినిమా రిలీజ్ అయ్యే విధంగా సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో దాదాపుగా ఈ సినిమా షూటింగ్ కోసం ఇంద్రజ గత రెండు మూడు రోజుల నుంచి ఇక్కడే ఉండడంతో పట్టణంలోని ప్రజలు సినిమా హీరోయిన్ ఇంద్రజను చూడడానికి, ఆమెతో ఫోటోలు దిగడానికి ఇష్టపడ్డారు. ఇంద్రజ కూడా అభిమానులతో సరదాగా మాట్లాడుతూ ఫోటోలు దిగారు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఆమెతో ఫోటోలు దిగుతూ సంతోషం వ్యక్తం చేశారు. కల్వకుర్తి ప్రజల ఆదరణ చూసి ఇంద్రజ కూడా చాలా సంతోషించినట్లు చిత్ర బృందం తెలిపింది.

శాలువాలతో సన్మానించిన ఆలయ చైర్మన్!

వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ కల్వ మనోహర్ దంపతులు, కల్వ హరి దంపతులు సినిమా డైరెక్టర్‌కు, ప్రొడ్యూసర్‌లకు, హీరో, విలన్లకు శాలువాలతో సన్మానించి సత్కరించారు. కల్వకుర్తిలో షూటింగ్ చేయడం సంతోషంగా ఉందని, ఈ సినిమా పెద్ద హిట్ కావాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి వంటి చిన్న పట్టణంలో సినిమా షూటింగ్ జరగడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తురుమ్ ఖాన్ 2 సినిమా కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏప్రిల్‌లో విడుదల కానున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

60 ఏళ్లకు ఒక్కసారి వచ్చే మహాభాగ్యం!

ఏళ్ల తర్వాత అరుదైన, అద్భుతమైన, మహా పవిత్ర ఘట్టం ఆవిష్కృతం కానుంది. కొండగట్టు అంజన్న నిజరూప దర్శనం భక్తులకు లభించనుంది. 60 ఏళ్ల తర్వాత స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునే మహాభాగ్యం భక్తులకు కలుగుతుండటంతో భక్తుల్లో భారీ ఉత్సాహం, భక్తి పారవశ్యం నెలకొంది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలిరానున్నారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు క్షేత్రం ఇప్పుడు భక్తి తరంగాలతో మారుమోగుతోంది.

ఈ తరం భక్తుల్లో చాలా మందికి స్వామివారి నిజరూపాన్ని చూసే భాగ్యం ఇప్పటివరకు కలగలేదు. తాతలు, తండ్రులు చెప్పుకునే కథల్లో మాత్రమే విన్న నిజరూప దర్శనాన్ని ఇప్పుడు ప్రత్యక్షంగా చూసే అవకాశం రావడంతో భక్తులు ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇది జీవితంలో ఒక్కసారి మాత్రమే వచ్చే అవకాశమని భక్తులు భావిస్తున్నారు.

కొండగట్టు అంజన్న అంటేనే భక్తులకు కొండంత భరోసా!

కొండగట్టు ఆంజనేయస్వామి అంటే తెలంగాణ భక్తులకు ఎంతో నమ్మకం, భక్తి. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తులు అంజన్నను కొలుస్తారు. అనారోగ్యం నుంచి బయటపడాలన్నా, ఉద్యోగం రావాలన్నా, పెళ్లి కావాలన్నా, పిల్లలు పుట్టాలన్నా, వ్యాపారంలో లాభాలు రావాలన్నా భక్తులు కొండగట్టు అంజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు. ముఖ్యంగా జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ జిల్లాల నుంచి ప్రతి మంగళ, శనివారాల్లో వేలాది మంది భక్తులు కొండగట్టుకు వస్తుంటారు. అలాంటి మహిమాన్వితమైన స్వామివారి నిజరూప దర్శనం అంటే భక్తులకు అది జన్మజన్మల పుణ్యంగా భావిస్తున్నారు.

కొండపై కొలువైన అంజన్నను దర్శించుకుంటే సకల కష్టాలు తొలగిపోతాయని, భయం, దోషాలు, గ్రహపీడలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే కొండగట్టుకు వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది.

నవంబర్ 15 నుంచి 20 వరకు సింధూరం తొలగింపు ప్రక్రియ - దర్శనం నిలిపివేత!

నవంబర్ 15 నుంచి 20 వరకు స్వామివారి సింధూరం తొలగింపు ప్రక్రియ కొనసాగనుంది. సంవత్సరాల తరబడి స్వామివారి మూలవిరాట్‌పై పేరుకుపోయిన సింధూరాన్ని ఆగమశాస్త్రం ప్రకారం, సంప్రదాయబద్ధంగా తొలగించనున్నారు. ఈ సమయంలో మూలవిరాట్ దర్శనం, ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేయనున్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ దర్శనాలను వాయిదా వేసుకోవాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

సింధూరం తొలగింపు అనేది చాలా పవిత్రమైన, నిష్ఠతో చేసే కార్యక్రమం. అర్చకులు, ఆగమ పండితుల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుంది. స్వామివారి మూలవిరాట్‌కు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తగా, అడుగడుగునా సంప్రదాయాన్ని పాటిస్తూ సింధూరాన్ని తొలగిస్తారు. ఈ 6 రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తారు. స్వామివారిని శుద్ధి చేసి, నిజరూప దర్శనానికి సిద్ధం చేస్తారు.

నవంబర్ 21 నుంచి డిసెంబర్ 29 వరకు 40 రోజుల పాటు నిజరూప దర్శనం!

నవంబర్ 21 నుంచి డిసెంబర్ 29 వరకు 40 రోజుల పాటు భక్తులకు అంజన్న నిజరూప దర్శనం కల్పించనున్నారు. 60 ఏళ్ల తర్వాత స్వామివారు నిజరూపంలో దర్శనమివ్వడం అనేది భక్తులకు ఎంతో అదృష్టమని అర్చకులు చెబుతున్నారు. సాధారణంగా సింధూరంతో కప్పబడి ఉండే స్వామివారు, ఈ 40 రోజులు నిజరూపంలో దర్శనమిస్తారు. స్వామివారి అసలు రూపాన్ని చూసే భాగ్యం ఈ తరం భక్తుల్లో చాలా మందికి ఇప్పటివరకు కలగలేదు. అందుకే ఈ 40 రోజులు భక్తులు తండోపతండాలుగా రానున్నారు.

ఈ దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. తమ జీవితంలో ఒక్కసారైనా అంజన్న నిజరూపాన్ని చూడాలని భక్తులు ఆరాటపడుతున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో సహా కుటుంబ సమేతంగా భక్తులు కొండగట్టుకు రానున్నారు. డిసెంబర్ 29 తర్వాత మళ్లీ స్వామివారికి సింధూరం అలంకరణ చేస్తారు. అందుకే ఈ 40 రోజులను భక్తులు వదులుకోవద్దని అర్చకులు చెబుతున్నారు.

రోజుకు 50 వేల మంది భక్తులు - పకడ్బందీ ఏర్పాట్లు!

రోజుకు సుమారు 50 వేల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో కొండగట్టు ఆలయంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లు, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు, పార్కింగ్, బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక రూట్లు ఏర్పాటు చేస్తున్నారు. అన్నదానం, ప్రసాద వితరణ కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నారు.

భక్తులు తమ దర్శనాన్ని ముందుగానే ప్లాన్ చేసుకోవాలని, రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా రావాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, గర్భిణీలు, చిన్న పిల్లలతో వచ్చే భక్తులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో కొండగట్టు మారుమోగేందుకు సిద్ధమైంది.

సీఎంఆర్ ఎఫ్ నిధుల శాతం పెంచా

- చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ నవంబర్17:(విజన్ ఆంధ్ర) సీఎంఆర్ఎఫ్ బిల్లులను సుమారు 50 శాతం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగించుకునే ఈ పథకంలో 20 శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి అవసరం ఉన్నా.. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య మందేలా చూస్తానన్నారు. ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధులు, శస్త్ర చికిత్సలు అవసరమైతే నిమ్స్ లో కూడా వైద్యం అందేలా ఎల్ మోసీ ఇచ్చి సహకరిస్తామన్నారు. అలాగే బీబీ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ లోనూ అద్భుతమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు మఠం పవన్, జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, విజయ మల్లేష్ యాదవ్, న్యాలం సునీత రాజు, కల్పే అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్ బ్రాహ్మణ భవనంలో కార్తీక వన సమారాధన

- 550 మంది బ్రాహ్మణ బంధువుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు



హైదరాబాద్ : నవంబర్ 17; అఖిల బ్రాహ్మణ వికాస సమితి, బోడుప్పల్ సాయి భవాని నగర్ బ్రాహ్మణ భవనంలో సమితి అధ్యక్షులు యేలూరి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి నందు కుమార్ జోషి ఆధ్వర్యంలో ఈరోజు కార్తీక వన సమారాధన సమితి పదాధికారుల, బ్రాహ్మణ ప్రముఖుల మరియు పెద్ద సంఖ్యలో వచ్చిన బ్రాహ్మణ బంధువుల మధ్య చాలా అట్టహాసంగా ఉదయం 7.00 గంటలకు రుద్రాభిషేకంతో ప్రారంభమై, కుంకుమార్చన బ్రహ్మశ్రీ గంగు సచ్చిదానంద మూర్తి పర్యవేక్షణలో జరిగిన తదుపరి తీర్థ ప్రసాదములు అందరికి ఇవ్వడం జరిగింది. నృత్య పదర్శన తదుపరి బ్రహ్మశ్రీ డా॥ మరింగంటి లక్ష్మణాచార్యులు గారిచే కార్తీక మాస విశిష్టత గురించి ప్రవచనము చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు చే సమితి కార్యవర్గ పదాధికారులందరికి కండువాలతో సన్మానించడం జరిగింది. అలాగే ముఖ్య అతిథులుగా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, బాస్ కన్వీనర్ జనగామ నాగరాజు, టీబీఎస్ఎస్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ రంగారెడ్డి కోశాధికారి రఘునందన్, శ్రీహరి, బాస్ అధికార ప్రతినిధి మంగు రాఘవ రావు, వి. వి. సుబ్బా రావు, వెల్దండ ప్రదీప్ కుమార్, కోఆర్డినేటర్ ఎమ్. వి. శాస్త్రి, ఆర్. సి. మూర్తి, నందిరాజు లక్ష్మి నారాయణ, బాస్ యువ సెల్ ఇంచార్జి మల్లాది ప్రదీప్ మరియు బ్రాహ్మణ ఐక్య వేదిక అధ్యక్షులు ఎ వి ఆర్. మూర్తి విచ్చేయడం జరిగింది. సుమారు 550 మంది బ్రాహ్మణ బంధువుల మధ్య ఐకమత్యం, సోదరభావంతో, మహిళామణుల ఆశీర్వాదములతో దిగ్విజయంగా ఈ కార్తీక వన సమారాధాన్ని నిర్వహించి చివరలో వచ్చిన వారందరికీ కమ్మటి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగిందని, ఫోటోగ్రఫీని అందించిన పి ఆర్ ఓ. కె.గురునాథ రావు మరియు ఎలెక్ట్రానిక మీడియా ఇంచార్జి సుబ్బారావు తెలియచేసారు.

పింఛన్లపై కాంగ్రెస్ మోసం

- మండిపడ్డ ఉద్యమకారుడు మల్లికార్జున యాదవ్



హైదరాబాద్ : నవంబర్ 17; ఎన్నికల్లో వృద్ధులకు, వితంతువులకు 4000, వికలాంగులకు 6000 రూపాయల పింఛన్ ఇస్తామని గొప్పలు చెప్పి, అధికారంలోకి వచ్చాక తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన 2016 రూపాయలనే కొనసాగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఉద్యమకారుడు మల్లికార్జున్ యాదవ్ ధ్వజమెత్తారు. అంబర్‌పేట్ గోల్నాకలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన పింఛన్‌దారులకు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ ... కేసీఆర్ 500 ఉన్న పింఛన్‌ను 2016కు పెంచి పేదలకు అండగా నిలిచారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 4000 చేస్తామని హామీ ఇచ్చి మూడేళ్లు కావస్తున్నా ఒక్క రూపాయి కూడా పెంచలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేరడం లేదని, ఇంకా చాలామందికి పింఛన్లు రావాల్సి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

తెలంగాణకు గోదావరి జలాలు!

కోరారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం విజ్ఞప్తిపై ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీతో తెలంగాణకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం కనిపిస్తోంది.

11,408 ఎకరాల ముంపు నుంచి కేవలం 33 ఎకరాలకు!

సమ్మక్క సాగర్ ప్రాజెక్టును తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించారు. ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. 17 ఆదివాసీ గ్రామాలు, భద్రతా మౌలిక సదుపాయాలపై ప్రభావం పడుతుందని గుర్తించారు. ముంపును తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు.

ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనం ప్రకారం, పూర్తి స్థాయి నీటి మట్టం వద్ద ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాలు మాత్రమే ముంపునకు గురవుతుంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం 100 ఎకరాలకు మించదు. అంటే ముంపు సమస్య దాదాపుగా లేనట్లేనని సీఎం స్పష్టం చేశారు.

రూ.9.883 కోట్లు చెల్లించిన తెలంగాణ – నివేదిక రెడీ!

అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన రూ.9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ లోనే చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది.

నిర్మాణం పూర్తి – 6.94 టీఎంసీల నిల్వతో గిరిజన ప్రాంతాలకు వరం!

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తి స్థాయి నీటి మట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని వివరించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఓసీని త్వరగా జారీ చేయాలని, మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీతో సమ్మక్క సాగర్ ద్వారా తెలంగాణ రైతులకు త్వరలోనే గోదావరి నీరు అందనుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

కూకట్‌పల్లిలో 4,092 మందికి కొత్త పింఛన్లు.. నేడు పంపిణీ

- అర్హులైన పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- సర్కిళ్ల వారీగా లబ్ధిదారుల వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

- ఆంజనేయనగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం

- ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

- త్వరలో అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు అందిస్తామని వెల్లడి



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 18: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో కొత్తగా 4,092 మంది నిరుపేదలకు పింఛన్లు (పెన్షన్లు) మంజూరయ్యాయని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి వెల్లడించారు. లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం (18వ తేదీ) మధ్యాహ్నం 3 గంటలకు ఆంజనేయ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరగనుందని ఆయన మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్తగా మంజూరైన 4,092 పింఛన్లలో... కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో 705 మంది, మూసాపేట సర్కిల్ పరిధిలో అత్యధికంగా 2,179 మంది, ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్‌లో 1,208 మంది చొప్పున అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ఆయన గణాంకాలను వివరించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర వర్గాలకు ఈ పింఛన్ల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించి, వారి రోజువారీ అవసరాలకు అండగా నిలవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

హామీల అమలు.. అర్హులకు భరోసా..

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ చేరువ చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని చెప్పారు. "పేదల సంక్షేమం... అర్హులకు భరోసా... ఇదే ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యం" అని ఆయన ఉద్ఘాటించారు.

హాజరుకానున్న రాష్ట్ర మంత్రి, ముఖ్య నాయకులు..

ఆంజనేయనగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని సతీష్ రెడ్డి తెలిపారు. వీరితో పాటు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కాంగ్రెస్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు సహా పలువురు పీసీసీ నాయకులు, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని శేరి సతీష్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులను ఆయన కోరారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా వర్తించేలా చర్యలు,

- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాల నిర్వహణ,

- ఈ నెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు నాలుగు వారాల పాటు నమోదు ప్రక్రియ,

- అదనపు కలెక్టర్ నగేష్,



మెదక్, నవంబర్ 17:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎవరూ మిగిలిపోకుండా బీమా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని లిఅదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి ఎంపీడీవో కార్యాలయ టెక్నికల్ సిబ్బంది కి ఆన్లైన్ ఎంట్రీస్ ఈ డిస్ట్రిక్ మేనేజర్ సందీప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారు ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ దరఖాస్తు నమోదును క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా అర్హత నిర్ణయించనున్నట్లు తెలిపారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. ఈ నెల 19వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు ఈనాలుగు వారాల పాటు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జిల్లా స్థాయి అధికారులుగా పర్యవేక్షిస్తారన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో 9490389880 హెల్ప్‌లైన్‌తో కూడిన పర్యవేక్షణ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఉన్న 490 గ్రామ పంచాయతీలతో పాటు మెదక్, రామాయంపేట , నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారాలతో సహా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు నంబరుగా పరిగణిస్తారన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన కోడ్ ఆధారంగా ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి నమోదు చేయనున్నారన్నారు. రేషన్ కార్డులో ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు సంబంధిత రేషన్ షాపులో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. శిబిరానికి బీమా పొందే వ్యక్తి స్వయంగా హాజరై తన వివరాలు, నామినీల వివరాలు అందించి, దరఖాస్తుపై సంతకం చేయడం తప్పనిసరి అని వివరించారు. ఇతరుల ద్వారా తీసుకొచ్చిన (లేదా) వేరే చోట సంతకం చేసిన దరఖాస్తులను స్వీకరించరాదని స్పష్టం చేశారు. బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు ప్రతితో పాటు మొబైల్ నంబర్ అందించాలన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొంటే, ప్రతి ఒక్కరికి కేటాయించే వాటాను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. నామినీ వివరాలు, వాటాల వివరాలను దరఖాస్తుపై సంతకం తీసుకునే ముందు చదివి వివరించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు లేకపోతే, బీమా పొందే వ్యక్తి సంతకంతో ఆ వివరాలను దరఖాస్తులో నమోదు చేసుకోవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి (లేదా) వార్డు అధికారి ధ్రువీకరించాలన్నారు. ఎంపీడీఓ (లేదా) మున్సిపల్ కమిషనర్ మాత్రమే తుది ధ్రువీకరణ చేయడం జరుగుతుందన్నారు. కుటుంబ వివరాలు అందుబాటులో లేకపోయినా, సవరణలు అవసరమైనా సంబంధిత వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనారోగ్యం (లేదా) ఇతర కారణాలతో శిబిరానికి రాలేని స్థితిలో ఉన్న బీమా పొందే వ్యక్తుల వివరాలను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 5 వరకు మొదటి విడత శిబిరాలు నిర్వహించి, ప్రతి కుటుంబాన్ని సంప్రదించడం జరుగుతుందని, డిసెంబర్ 6 నుంచి 15 వరకు రెండో విడతలో శిబిరాలకు హాజరు కాని కుటుంబాలు, తండాలు, పెండింగ్‌లో ఉన్న సవరణలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, డిసెంబర్ 16 నుంచి 18 వరకు నమోదు వివరాల పరిశీలన, డూప్లికేట్ నమోదుల తొలగింపు, రికార్డుల భద్రపరిచే ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలును అత్యంత ప్రాధాన్యతతో చేపట్టడం జరుగుతుందని, ప్రతి అర్హ కుటుంబానికి పథకం ప్రయోజనం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ప్రజాపాలనా? పర్సంటేజీల పాలనా?

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ శాసనసభ్యుడు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డా. శ్రవణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు, మీడియా ప్రతినిధులు, నెటిజన్లను ఉద్దేశించి విడుదల చేసిన వీడియో సందేశంలో డా. శ్రవణ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు.

అధికార పార్టీ నుంచే ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్! సొంత ఎమ్మెల్యేనే బయటపెట్టాడు!

సొంత ప్రభుత్వంలోని అవినీతిపై యువ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ధైర్యంగా మాట్లాడారని డా. శ్రవణ్ అభినందించారు. ఈ వ్యాఖ్యల తీవ్రతను వివరిస్తూ ఆయన ఇలా అన్నారు. "మిస్టర్ రేవంత్ రెడ్డి... ఇది బీఆర్ఎస్ పార్టీనో, మరే ఇతర ప్రతిపక్ష పార్టీనో మీపై వేసిన ఛార్జ్‌షీట్ కాదు. మీ పార్టీ తరఫున గెలిచిన మీ సొంత ఎమ్మెల్యేనే మీ అవినీతి పాలనపై రిలీజ్ చేసిన ఛార్జ్‌షీట్ ఇది. రాష్ట్రంలో కాంట్రాక్టర్లు పారిపోయే పరిస్థితి ఎందుకు వచ్చిందో, అభివృద్ధి పనులు ఎందుకు ఆగిపోయాయో ఆయన ఆవేదనతో బయటపెట్టారు" అని డా. శ్రవణ్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చెబితే రాజకీయ ఆరోపణలు అని కొట్టిపారేయవచ్చు. కానీ అధికార పార్టీ ఎమ్మెల్యేనే స్వయంగా చెప్పిన తర్వాత కూడా సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారని డా. శ్రవణ్ ప్రశ్నించారు. అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలు కేవలం ఒక్క నియోజకవర్గ సమస్య కాదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితికి అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు.

కమీషన్ల లెక్క: 5 లక్షల్లో ప్రజలకు దక్కేది 2.5 లక్షలే! 50 శాతం ప్రజాధనం వృథా!

ఒక సాధారణ ?5 లక్షల సిమెంట్ రోడ్డు బిల్లు క్లియర్ కావాలంటే ఎం-బుక్ (వీ-దీశీశీని) రికార్డింగ్ దశలోనే అధికారులు 10% నుండి 20% వరకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పిన అంశాన్ని డా. శ్రవణ్ విశ్లేషించారు.

- 20% కమీషన్: అధికారులు, మధ్యవర్తుల వద్దకు వెళ్తున్న వాటా.
- 30% మార్జిన్: కాంట్రాక్టర్ మనుగడ, లాభం కోసం చూసుకునే వాటా.
- ఫలితం 5 లక్షల ప్రజాధనంలో అసలైన నిర్మాణ పని కోసం ఖర్చయ్యేది కేవలం 50% (2.5 లక్షలు) మాత్రమేనని, మిగతా సొమ్మంతా కమీషన్ల రూపంలో పోతోందని డా. శ్రవణ్ ఆరోపించారు.

5 లక్షల సిమెంట్ రోడ్డు బిల్లులో 20% కమీషన్లు పోగా, ప్రజలకు దక్కే పని విలువ కేవలం 2.5 లక్షలేనా? అని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ సూటి ప్రశ్న వేశారు. ఇదే పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంటే వేల కోట్ల ప్రజాధనం ఎక్కడికి పోతోందని ఆయన నిలదీశారు. రోడ్లు, డ్రైనేజీలు, భవనాలు నాణ్యత లేకుండా పోవడానికి కారణం ఈ కమీషన్ల దందానే అని ఆయన అన్నారు.

మేనిఫెస్టో హామీలు ఏమయ్యాయి? గుడ్ గవర్నెన్స్ అంటే ఇదేనా

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో మొదటి అంశంగా పొందుపరిచిన 'సుపరిపాలన (Good Governance)', జాతీయ స్థాయి 'న్యాయపత్ర'లో ఇచ్చిన అవినీతి రహిత పాలన హామీలను డా. శ్రవణ్ గుర్తుచేశారు.

"గతంలో ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపిస్తే ఏమో అనుకున్నాం. ఇప్పుడు మీ సొంత ఎమ్మెల్యేనే 20% కమీషన్ దందా గురించి మాట్లాడారు. ఇది ప్రజాపాలన కాదు. పర్సంటేజీల పాలన" అని డా. శ్రవణ్ విమర్శించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన 'గుడ్ గవర్నెన్స్' అంటే ఇదేనా? ప్రజాపాలన పేరుతో 'పర్సంటేజీల పాలన' సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విధంగా వసూలవుతున్న సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్తోందో, ఏ రాష్ట్ర ఎన్నికలకు తరలిస్తున్నారో ముఖ్యమంత్రి స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును పార్టీ ఎన్నికల కోసం వాడుతున్నారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం!

కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు, పారిశ్రామికవేత్తలను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న ఈ దోపిడీ వైఖరి వల్ల తెలంగాణకు రావాల్సిన కొత్త పెట్టుబడులు ఆగిపోతున్నాయని డా. శ్రవణ్ ఆందోళన వ్యక్తం చేశారు.

"రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు. కంపెనీలు రాకపోవడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడమే కాకుండా, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కూడా దూరమవుతున్నాయి" అని ఆయన అన్నారు. కాంట్రాక్టర్లు పారిపోతే అభివృద్ధి ఆగిపోతుందని, కంపెనీలు రాకపోతే ఉద్యోగాలు రావని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హోం శాఖ, ఏసీబీ మీ చేతిలోనే ఉన్నా ఎందుకు మౌనం? వెంటనే విచారణకు ఆదేశించాలి! హోం శాఖతో పాటు అవినీతి నిరోధక శాఖ (ACB) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిధిలోనే ఉన్నప్పటికీ, ఈ వ్యవహారంపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని డా. శ్రవణ్ ప్రశ్నించారు. "ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు మానుకుని, ముఖ్యమంత్రిగా మీకు పరిపాలనాపరమైన బాధ్యత ఉంటే వెంటనే మీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై స్పందించి విచారణకు ఆదేశించాలి. ఈ కమీషన్ల పాలనకు ముగింపు పలకాలి" అని తెలంగాణ ప్రజల పక్షాన డా. దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. డా. శ్రవణ్ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి.

తెలంగాణలో కుప్పకూలిపోతున్న వైద్య వ్యవస్థ!

రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ నిధులతో పాటు, రెగ్యులర్‌గా రావాల్సిన నిధులు పెండింగ్‌లో ఉండడంతో సూపరింటెండెంట్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందులు కొనడానికి డబ్బులు లేవు, పరికరాలు రిపేర్ చేయించడానికి డబ్బులు లేవు, పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు. అప్పులు చేసి ఆసుపత్రులను నడుపుతున్న పరిస్థితి వచ్చిందని వారు చెబుతున్నారు.

227 ఆసుపత్రుల్లో మూడేళ్లుగా నిలిచిన నిధులు!

తెలంగాణ వైద్యవిద్య సంచాలకుల పరిధిలోని 35 బోధనాస్పత్రులు, మరో 12 ప్రభుత్వ ఆసుపత్రులు, టీవీవీపీ పరిధిలోని 180కి పైగా ఆసుపత్రులు, మొత్తంగా 227కి పైగా ఆసుపత్రుల్లో మూడేళ్లుగా ఆరోగ్యశ్రీ నిధులు నిలిచిపోవడంతో శస్త్రచికిత్సలు ఆగిపోయాయి. మూడేళ్లు

EPFO , EPS,95 పెన్షన్ పెంపు కోసం కోటి ఉత్తరాల ఉద్యమం విజయవంతం చేయాలి.



నిజామాబాద్ నవంబర్17:(విజన్ ఆంధ్ర) : రాపల్లి శ్రీనివాస్ మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దేశవ్యాప్తంగా జూఖీ, జ్రూా-95 లక్షలాది పెన్షనర్స్ కు అధిక పెన్షన్ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతి ఏటా వచ్చే GST ఆదాయం మొత్తంలో నుంచి ఏటా 1% శాతం మొత్తాన్ని EPFO EPS-95 పెన్షనర్స్ కు పెన్షన్ పెంపు కోసం ప్రత్యేక అదనపు పెన్షన్ ఆర్థిక నిధి చట్టం ఏర్పాటు ద్వారానే అధిక పెన్షన్ పెంపు సాధ్యమవుతుందని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున EPFO,EPS-95 పెన్షన్స్ దారులు అందరికీ బీడీ కార్మికులకు 6000 పెన్షన్ పెంపు కోసం రిటైర్డ్ నెలసరి ఉద్యోగులకి 9000 పైన పెన్షన్ పెంపు కోసం వీ J P పార్టీ ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకోసం ప్రత్యేక అధనపు అర్థిక నిధి చట్టాన్ని పార్లమెంట్ లో చేయాలి అని కోరుతూ కోటి ఉత్తరాల ఉద్యమం ని కోటగల్లిలో ప్రారంభించాం. 16-11-2026 సంవత్సరం నుండి 21-12-2026 సంవత్సరం వరకు కోటి ఉత్తరాల ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. తేదీ 19 రోజున జరగనున జూఖీం జడీ ట్రస్టీ సమావేశం లో అధనపు అర్థిక నిధి అంశాన్ని చేర్చాలని కోరరు ఇందుకోసం ప్రధానమంత్రి గారికి ఆర్థిక మంత్రి గారికి కార్మిక శాఖ మంత్రి గారికి కేంద్ర్రాఖీ-కమీషనర్ గారికి వినతి చేసారు ఇ సందర్భం ని పురస్కరించుకొని REGIONAL PF-నిజామాబాద్ కార్యాలయంలో ఉన్నత అధికారి PF-కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్పెషల్ ఫండ్ కేటాయిస్తే మరింత అభివృద్ధి.

8వ డివిజన్ లో నిర్మించే రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్...




నిజామాబాద్ నవంబర్17:(విజన్ ఆంధ్ర)రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 8వ డివిజన్ లో గల సీతారాంనగర్ కాలనీ బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో నిర్మించే రోడ్డు పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ లో కేటాయించిన 20 లక్షల నిధులతో ప్రతి డివిజన్లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అలాగే కొన్ని డివిజన్లో కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ కేటాయించలేదని చెప్పారు. మూడేళ్ళయినా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నగరంలో కొన్ని డివిజన్ లలో నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్ మఠం పవన్, కాలనీ పెద్దలు కిషన్, శ్రీనివాస్, విశ్వ సాయి, శివశంకర్, లింగాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ టవర్స్" కు విశేష స్పందన

- అర్హత కలిగిన వారు డిసెంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 17 :(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతం ఆర్జీకే కాలనీలో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్ లో ఫ్లాట్ల కేటాయింపు కోసం ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తుల స్వీకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో సొంత ఇంటిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ నగరంలోని ఆర్జీకే కాలనీలో 480 ఫ్లాట్ల కేటాయింపునకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులు కాగా, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి లబ్ధిదారుడి వాటాగా తాత్కాలికంగా రూ.3.50 లక్షలు నిర్ణయించబడిందని, ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. అర్హత కలిగిన దరఖాస్తుదారులను ముందుగా ఐడీ వెరిఫికేషన్ ద్వారా గుర్తించి, అనంతరం లాటరీ విధానంలో ఫ్లాట్ల కేటాయింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ లేని వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 5వ తేదీ లోపు మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

కేంద్రాలు తెరిచారు.. కొనుగోళ్లు మరిచారు!

- అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు..

- వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్



కొండాపూర్ (విజన్ ఆంధ్ర నవంబర్ 17) : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య పోటాపోటీగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా ప్రారంభించిన నాయకులు, అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.సొసైటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవాలకే పరిమితమయ్యాయి తప్ప, నేటి వరకు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడం రైతులను నిరాశకు గురిచేస్తోంది. కేంద్రాలు ప్రారంభమయ్యాయని సంతోషపడిన రైతులకు ధాన్యం విక్రయించుకునే అవకాశం లేకపోవడంతో ఎదురుచూపులే మిగులుతున్నాయి.ఒకవైపు పొలాల నుంచి ధాన్యాన్ని తీసుకొచ్చి విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయ పార్టీల నాయకులు కేంద్రాల ప్రారంభంపై చూపిన ఆసక్తి, ధాన్యం కొనుగోళ్లపై చూపడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

డ్రగ్స్ , సైబర్ నేరాలు , రోడ్డు ప్రమాదాలు , మహిళలపై నేరాల నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి: పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ నవంబర్17:(విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలోని పాఠశాలలు , కళాశాలలు , మెడికల్ కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం , సైబర్ నేరాలు , రోడ్డు ప్రమాదాలు , మహిళల భద్రత వంటి సామాజిక సమస్యలపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐ.పి.యస్ ., అధికారులకు సూచించారు. మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (చీజ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మిషన్ సంకల్ప' కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులతో జిల్లావ్యాప్తంగా చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలు , భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.

యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపాడాలి

యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని , డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక , మానసిక , సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించాలన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో పెరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లాలో రోడ్డు ప్రమాదాల గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఒక సంవత్సర కాలంలో జిల్లావ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో 340 మంది ప్రాణాలు కోల్పోగా , కోవిడ్ సమయంలో ఒక సంవత్సరంలో 200 మంది మృతి చెందినట్లు తెలిపారు.

జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ప్రమాదాలు గ్రామీణ ప్రాంతాల్లోనే చోటుచేసుకుంటున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని , అతివేగం , నిర్లక్ష్యపు డ్రైవింగ్ , హెల్మెట్ ధరించకపోవడం , సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వంటి నిర్లక్ష్యపు చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, యువతతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత

మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మహిళలపై జరిగే నేరాల నివారణ, ఈవ్ టీజింగ్, వేధింపులు, బాలికల రక్షణ, షీ టీమ్స్ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు నిర్భయంగా విద్యను అభ్యసించేలా, ఉద్యోగాలు చేసుకునేలా సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

ప్రతి విద్యాసంస్థలో అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేయాలి

మిషన్ సంకల్పంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రతి విద్యాసంస్థ ప్రధాన ద్వారం వద్ద డ్రగ్స్ నియంత్రణ, సైబర్ భద్రత, రోడ్డు భద్రత, మహిళల రక్షణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక నిఘా

మైనర్ల వాహన డ్రైవింగ్‌ను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ప్రతి వారం ఒక రోజు ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్‌పై తనిఖీలు నిర్వహించి , నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం, విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత కల్పించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం మిషన్ సంకల్ప ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు , యువత , విద్యాసంస్థల యాజమాన్యాలు , వివిధ శాఖల అధికారులు మరియు ప్రజల భాగస్వామ్యంతో సమాజంలో భద్రతపై అవగాహన పెంపొందించి , నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ యాదగిరి , గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామ్మోహన్ రెడ్డి , ఎన్ఎస్‌సీ జనరల్ సెక్రటరీడాక్టర్ శ్రీమతి కవితా రెడ్డి , నిజామాబాద్ , ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్ , ఏసీపీ శ్రీ మస్తాన్ అలీ , ఎన్ఎస్‌సీ జాయింట్ సెక్రటరీలు సీహెచ్. రజనీకాంత్ , శ్రీమతి కె. సిరీష్ , వి. దుశాంత్ , శ్రీమతి ఉష , శ్రీనివాస్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి తరఫున శ్రీనివాసరావు , జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి దుకారాం , వివిధ కళాశాలల ప్రిన్సిపల్లు ఇతర సంబంధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

జిజ్ఞాస పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరికి మూడు బహుమతులు




మల్కాజిగిరి, నవంబర్ 17: విజన్ ఆంధ్ర : జిజ్ఞాస 2025--26 విద్యార్థుల అధ్యయన ప్రాజెక్టుల పోటీల్లో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పూర్వ రంగారెడ్డి జిల్లా పరిధిలోని 13 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అత్యధికంగా మూడు బహుమతులు సాధించి కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. హిందీ, ఫిజిక్స్ విభాగాల్లో ప్రథమ బహుమతులు, బోటనీ విభాగంలో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యాశాఖ కమిషనరేట్ ఆధ్వర్యంలో, రూసా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరేట్ సహకారంతో నిర్వహించిన జిజ్ఞాస 2025--26 అధ్యయన ప్రాజెక్టుల బహుమతి ప్రదానోత్సవం సోమవారం కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వ విద్యా లయ సీనియర్ ప్రొఫెసర్, సైఫాబాద్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. కరుణాసాగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కూకట్‌పల్లి ప్రిన్సిపాల్ డా. చందన ఎన్. చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హిందీ విభాగంలో డా. జి.ఎన్. జగన్, ఫిజిక్స్ విభాగంలో డా. కె. హరిత మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించగా, బోటనీ విభాగంలో డా. ఆర్. లలిత మార్గదర్శకత్వంలో విద్యార్థులు తృతీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు విజేతలైన విద్యార్థులను, వారికి మార్గదర్శకత్వం వహించిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థుల్లో పరిశోధనాత్మక దృక్ప థాన్ని, సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించ డంలో జిజ్ఞాస వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. అధ్యాపకుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి సమన్వయంతోనే ఈ విజయాలు సాధ్యమై నాయన్నారు. ఈ విజయంపై కళాశాల అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విజేతలకు అభినందనలు తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

- దరఖాస్తుల నమోదులో తప్పులకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు



నిర్మల్ జిల్లా,నవంబర్ 17,(విజన్ ఆంధ్ర); ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా దరఖాస్తుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలు, దరఖాస్తుల నమోదు విధానంపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. బీమా దరఖాస్తులను పూర్తి వివరాలతో, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, నామినీ వివరాలు, నామినీ వాటా, ఆధార్, రేషన్ కార్డు వివరాలు తదితర సమాచారాన్ని తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలనలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. పథకానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుంచి సీపీఓ గంగారెడ్డి, ఈడీఎం నదీం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- మంత్రి జూపల్లి కృష్ణారావు

- నవంబర్ 19న ఖాతాల్లో

'చేయూత' పెన్షన్ డబ్బులు జమ





వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : ఏళ్లతరబడి కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన చేయూత పెన్షన్లను ప్రజాపాలనలో మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావాస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా పాన్గల్ మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో.. పాన్గల్ మండలానికి సంబంధించి కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ఆయన ఉత్తర్వు పత్రాలను పంపిణీ చేశారు.

నవంబర్ 19న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' ప్రారంభం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నేడు ఉత్తర్వులు అందుకున్న చేయూత పెన్షన్ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నవంబర్ 19న డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. అదే రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మరో నూతన సంక్షేమ పథకానికి శ్రీకారం చుడుతోందని, అదే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకమని తెలిపారు. ధనిక, పేద తేడా లేకుండా 18-59 సంవత్సరాల వయసున్న ఇంటి యజమాని పేరిట రూ.5 లక్షల ఉచిత బీమా కల్పిస్తామన్నారు. దురదృష్టవశాత్తూ ఇంటి యజమాని మరణిస్తే ఆ కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల బీమా అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.

అప్పులున్నా.. ఆగని అభివృద్ధి

గత ప్రభుత్వం రూ.8.20 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని, వాటికి వడ్డీ కింద నెలకు రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ?పాన్గల్ మండలంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో సాంస్కృతిక భవనం నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. కేతేపల్లి నుంచి డబుల్ రోడ్డు, విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు వివరించారు. భీమా నుంచి నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో.. సింగోటం నుంచి గోపాల్‌దిన్నెకు లింక్ కెనాల్ పనులను ఒకటిన్నర సంవత్సరంలో పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. శ్రీరంగాపూర్ రిజర్వాయర్ కెనాల్ వెడల్పును విస్తరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద ఇప్పటివరకు బ్యాంకులకు రూ.2,000 కోట్లు వడ్డీ చెల్లించామని, భవిష్యత్తులోనూ ఇది కొనసాగుతుందని చెప్పారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని.. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బులను ఆచితూచి ఖర్చు చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యా, వైద్యం, వివాహాలు, పండగల కోసం అనవసర ఆర్భాటాలకుపోయి అప్పులపాలు కావద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యమున్న అధ్యాపకులు ఉంటారని, తమ పిల్లలను అక్కడికే పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 70 వేలకు పైగా పింఛను లబ్ధిదారులున్నారని, వీరికి ప్రతి నెలా రూ.17 కోట్లు జమ చేస్తున్నామని తెలిపారు. పాన్గల్ మండలంలో కొత్తగా 599 మందికి పెన్షన్లు మంజూరైనట్లు చెప్పారు. నవంబర్ 19 నుంచి ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ జి. గోవర్ధన్ సాగర్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న చేయూత పెన్షన్లు ఎట్టకేలకు మంజూరయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. మండలంలో భీమా కెనాల్ నీరు, విద్యుత్ సబ్‌స్టేషన్ల అవశ్యకతపై మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. ఖీమ్యా నాయక్, ఎంపీడీవో గోవిందరావు, తహసీల్దార్, సర్పంచ్ నాగలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, చేయూత పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

డబ్బుల విషయంలో తల్లితో గొడవ.. రోకలి బండతో తలపై దాడి చేసి హత్య!

శంకరంపేట మండలం శివాయపల్లిలో దారుణ ఘటన.. నిందితుడిపై కేసు నమోదు





పెద్ద శంకరంపేట్ నవంబర్ 17 విజన్ ఆంధ్ర: శంకరంపేట మండలం శివాయపల్లి గ్రామంలో డబ్బుల విషయంలో జరిగిన కుటుంబ కలహం విషాదానికి దారితీసింది. కన్నతల్లినే కుమారుడు రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 16-11-2026న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో గ్రామానికి చెందిన చిలకముక్కు పాపయ్య డబ్బుల విషయమై తన తల్లి చిలకముక్కు పద్మమ్మతో పాటు భార్యతో గొడవకు దిగాడు. తన తల్లి వల్లే డబ్బుల సమస్యలు ఎదురవుతున్నాయని ఆగ్రహానికి గురైన పాపయ్య, ఆమెను హత్య చేయాలనే ఉద్దేశంతో రోకలి బండ తీసుకొని పద్మమ్మ తలపై బలంగా కొట్టాడు. ఈ దాడిలో పద్మమ్మ తలకు తీవ్ర గాయమై అధిక రక్తస్రావం జరిగింది. వెంటనే 108 అంబులెన్స్‌లో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి విధుల్లో ఉన్న వైద్యుడు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతురాలి అక్క కుమారుడు చిలకముక్కు కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జిల్లాస్థాయి భజన పోటీల్లో వనపర్తి శ్రీ ఉమామహేశ్వర భజన మండలికి ద్వితీయ బహుమతి



వనపర్తి జిల్లా ప్రతినిధి, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర) : తాటిపర్తి గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి భజన పోటీలలో వనపర్తికి చెందిన 'శ్రీ ఉమామహేశ్వర భజన మండలి' బృందం ప్రతిభ చాటి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. గ్రామంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఈ పోటీలు జరిగాయి. ?ఈ పోటీల్లో శ్రీ ఉమామహేశ్వర భజన మండలి తరఫున వై. నాగేష్ యాదవ్, టి. వెంకట్ రాములు, మాధవరెడ్డి, బాల్ రెడ్డి, వామనాచారి, మొగులాలి, సురేష్, వెంకటేష్, శేఖర్ తదితర కళాకారులు పాల్గొని తమ భజన గానంతో అందరినీ ఆకట

పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలి

- బీజేపీ 48 గంటల నిరసనకు మహిళా మోర్చా మద్దతు - కొర్ర సుమలత.



ములుగు, నవంబర్ 17: విజన్ ఆంధ్ర ప్రతినిధి : ములుగు మున్సిపాలిటీలో పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని బీజేపీ చేపట్టిన 48 గంటల నిరసన కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ నిరసనకు మహిళా మోర్చా నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించి, నిరసనలో చురుగ్గా పాల్గొన్నారు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మహిళా మోర్చా నాయకురాలు కొర్ర సుమలత మాట్లాడుతూ, ఇప్పటికే నిత్యావసర ధరలు, కరెంటు బిల్లులు, పిల్లల చదువుల ఖర్చులతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి సమయంలో మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్నులు పెంచడం పేద, మధ్య తరగతి కుటుంబాలపై పెను భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పన్నుల వల్ల సొంత ఇల్లు ఉన్న వారు కూడా పన్ను కట్టలేని దుస్థితికి చేరుకున్నారని అన్నారు. ముఖ్యంగా వితంతువులు, వృద్ధులు, కూలీ పనులు చేసుకునే కుటుంబాలు పన్నుల భారాన్ని మోయలేకపోతున్నాయని తెలిపారు. ప్రజల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోకుండా ఏకపక్షంగా పన్నులు పెంచడం సరికాదని విమర్శించారు. మున్సిపాలిటీలో మౌలిక వసతులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయని ఆరోపించారు. చాలా వార్డుల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, తాగునీటి సమస్య తీరలేదని, పారిశుద్ధ్యం కూడా సరిగా లేదని అన్నారు. సౌకర్యాలు కల్పించకుండా పన్నులు మాత్రం పెంచడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ముందు ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ఆ తర్వాతే పన్నుల విషయం ఆలోచించాలని సూచించారు. పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించి, పాత పన్నులనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపశమనం కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీజేపీ, మహిళా మోర్చా ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని, న్యాయం జరిగే వరకు నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని కొర్ర సుమలత తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి పన్నుల తగ్గింపుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. లేకపోతే భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు, వివిధ వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిత్తడి నేలల సర్వేను వేగవంతం చేయాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు



ములుగు నవంబర్ 17;విజన్ ఆంధ్ర ప్రతినిధి : జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలల చెరువుల సర్వే, హద్దుల నిర్ధారణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి చిత్తడి నేలల సర్వేపై సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చెరువుల పరిధిని గుర్తించి, ఎఫ్‌టీఎల్, గరిష్ఠ వరద నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకొని హద్దులు నిర్ధారించి సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి, వారం రోజుల్లో సాధ్యమైనన్ని చెరువుల సర్వే పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఐఓ అప్పలనాయుడు, ఈఈ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు సహకరించాలి

- అదనపు కలెక్టర్ రాజాగౌడ్



నిజామాబాద్, నవంబర్ 17 :(విజన్ ఆంధ్ర) భూముల రీసర్వే నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియను పురస్కరించుకుని మాక్లూర్ మండలం లక్మాపూర్ లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే జరిపిస్తోందని అన్నారు. రీ సర్వేతో భూముల సరిహద్దు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే కు సహకరించాలని కోరారు. అయితే సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ శేఖర్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

అభయస్తం కాదు- అబద్దాల హస్తం

- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్



మంచిర్యాల ప్రతినిధి నవంబర్17 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మరియు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాటి ప్రకటన తేదీలను గుర్తు చేస్తూ కాంగ్రెస్ విఫల పాలనను ఎండగట్టారు.ఆరు గ్యారెంటీల ప్రకటన 17 సెప్టెంబర్ 2023న, హైదరాబాద్ శివార్లలోని తుక్కుగూడలో జరిగిన విజయభేరి బహిరంగ సభలో సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలను మొదటిసారిగా ప్రకటించారు. పూర్తి మేనిఫెస్టో విడుదల:లి ఆరు గ్యారెంటీలతో పాటు మిగిలిన హామీలన్నింటితో కూడిన అభయ హస్తం పేరుతో పూర్తి ఎన్నికల మేనిఫెస్టోను 17 నవంబర్ 2023న, హైదరాబాద్ లో AICC అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రాజ అధ్యక్షులు ఏ. రేవంత్ రెడ్డి మరియు ఇతర సీనియర్ నాయకులు అధికారికంగా విడుదల చేశారు.కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు – అభయ హస్తం మహాలక్ష్మ మహిళలకు నెలకు రూ. 2,500, రూ. 500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా రైతులకు ఏటా రూ. 15,000, వ్యవసాయ కూలీలకు రూ. 12,000, వరి పంటకు రూ. 500 బోనస్ గృహ జ్యోతి ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలంలి యువ వికాసం:లి విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ చేయూత నెలకు రూ. 4,000 పెన్షన్, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా 'అభయ హస్తం మేనిఫెస్టో మొత్తం 42 పేజీలు, 62 ప్రధాన అంశాలు ఉద్యోగాలు తొలి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పారదర్శక నియామక ప్రక్రియ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, నూతన వ్యవసాయ విధానం, రైతు కమిషన్ ఏర్పాటు విద్యార్థినులకు 18 ఏళ్లు నిండి చదువుకునే ప్రతి విద్యార్థినికి ఎలక్ట్రిక్ స్కూటీ ఫీజు రీయింబర్స్ మెంట్ సహా పాత బకాయిల చెల్లింపుమూడు సంవత్సరాలు గడిచినా ఈ హామీలు నెరవేర్చలేదని, అందుకే ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,దీ+ఖా నాయకులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

ముథోల్ బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు


- పి. రమాదేవి సారధ్యంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ చేరికలు



ముథోల్ :నవంబర్ 17:విజన్ ఆంధ్ర ముథోల్ నియోజక వర్గ పరిధిలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు భారీ షాక్ తగిలింది . రెండు పార్టీలకు చెందిన తానూర్, కుభీర్ మండలాల్లోని పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రధాన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు చేరారు. బీఆర్ఎస్ ముథోల్ నియోజక వర్గ ప్రతినిధి డా.పి.రమాదేవి సారధ్యంలో వీరంతా మ ంగళవారం కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. కుభీర్ మండంలోని మాలేగాం, సాశీవ్లీ , అంతర్ని, పల్సి గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు సిర్పెల్లి గ్రామ ఉప సర్పంచు బీఆర్ఎస్ లో చేరిన వారిలో ఉన్నారు.ఇక తానూర్ మండల పరిధి నుంచి హంగిర్గా, దహేగాం, ఎల్వీ, జౌళ (బి), తొండాల, వడోనా, సింగన్గావ్ సర్పంచులతో పాటు జౌళ(బి), మహలింగి, ఎల్వీ గ్రామ పంచాయతీల ఉప సర్పంచులు కూడా బీఆర్ఎస్ లో చేరిపోయారు. పార్టీలో చేరిన వారందరికి బీఆర్ఎస్ బాస్ కే టీఆర్ గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత
- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ఈ నెల 19నుండి దరఖాస్తుల స్వీకరణ
- పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 17 :(విజన్ ఆంధ్ర) తెలంగాణాలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్నఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబం వినియోగించుకునేలా సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించబడుతుందని, కుటుంబంలో జీవనోపాధికి ప్రధానంగా ఆధారపడే వ్యక్తికి బీమా వర్తించేలా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఆదాయం ఆర్జించే వారు ఉన్నట్లయితే, బీమా వర్తించే వ్యక్తిని ఆ కుటుంబమే ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. కులం, మతం, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా దీనిని అమలులోకి తెస్తోందని తెలిపారు. కుటుంబ పెద్ద లేదా జీవనోపాధికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వారు ఈ పథకం పరిధిలోకి వస్తారని, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు, రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ సర్వే, అందుబాటులో ఉన్న కుటుంబ డేటా ఆధారంగా పరిశీలించి దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. బీమా ప్రయోజనం పొందే వ్యక్తి ఒకరిని లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసిన సందర్భంలో, బీమా మొత్తాన్ని తమకు నచ్చిన విధంగా పంపిణీ చేసే వివరాలను సైతం నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని అన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో నామినీలతో హాజరు కావాలని, నామినీ మైనర్ అయిన పక్షంలో అపాయింటీ రావాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దరఖాస్తులో నమోదు చేసిన వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి, వారు అర్థం చేసుకున్న తరువాతనే వారి సంతకం తీసుకోవాలని సూచించారు. తాము ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ గురించి ప్రజలకు ముందుగానే సమాచారం తెలియజేయాలని, అవసరమైన సిబ్బంది, కంప్యూటర్లు, ఇంటర్నెట్, ఇతర సాంకేతిక వసతులను అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తేవాలని, రేషన్ కార్డు లేని కుటుంబాల విషయంలో కూడా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కుటుంబ వివరాలను పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సీ.పీ.ఓ రతన్, ఇంచార్జి డీ.పీ.ఓ నాగరాజు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మగౌరవ పోరు!!

- అభివృద్ధి ఆనవాళ్ల పరిరక్షణకై మున్సిపల్ ముట్టడి
- కూల్చివేతలు ఆపండి.. హామీలు నిలబెట్టుకోండి
- పది రోజుల హామీ ఏమైంది?
- అధికారుల నిర్లక్ష్యంపై కదంతొక్కిన గులాబీ శ్రేణులు



పెద్దపల్లి బ్యూరో చీఫ్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): రామగుండం గడ్డపై అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన పైలాన్ తొలగింపు వివాదం, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంపై బీఆర్ఎస్ శ్రేణులు గళమెత్తాయి. అధికారుల తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు కోరుకంటి చందర్, వ్యాల్ల హరీష్ రెడ్డి, కౌశిక్ హరి నేతృత్వంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లేబర్ కోర్టు చౌరస్తాలో నిర్మించిన అభివృద్ధి పైలాన్‌ను అధికారులు తొలగించడంపై నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అది కేవలం ఒక కట్టడం మాత్రమే కాదని, రామగుండం ప్రగతికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. తొలగించిన పైలాన్‌ను మరోచోట పునఃప్రతిష్ఠిస్తామని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చారని నాయకులు గుర్తుచేశారు. అయితే, ఆ హామీ ఇచ్చి పది రోజులు గడిచినా క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర పరిధిలో జరుగుతున్న కూల్చివేతల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని, వివిధ డివిజన్లలో మౌలిక వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలను విస్మరించినా, అభివృద్ధి ఆనవాళ్లను తుడిచిపెట్టే ప్రయత్నం చేసినా బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని నాయకులు స్పష్టం చేశారు. రామగుండం ప్రజల హక్కుల కోసం, నగర ప్రగతి కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

భూముల రీ-సర్వే ప్రక్రియలో అలసత్వానికి తావిస్తే కఠిన చర్యలు

- తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్, నవంబర్ 17:(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్దిష్ట గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) కాన్ఫరెన్స్ హాల్‌లో తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లతో కలెక్టర్ రీ-సర్వే ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా రీ-సర్వే పురోగతిని, చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన

రీ-సర్వే ప్రక్రియపై రైతులు, భూ యజమానులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూముల వివరాల నమోదు, భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రీ-సర్వేకు సంబంధించి రైతులు, భూ యజమానులకు ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూముల రీసర్వే ద్వారా భూ రికార్డులను మరింత కచ్చితత్వంతో రూపొందించడంతో పాటు, భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియను చేపడుతోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించాలని అన్నారు. రీ-సర్వే సందర్భంగా భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ళస్థలాల సాధనకై 20న గ్రేటర్ జర్నలిస్టుల మహా ధర్నా

- హలో జర్నలిస్ట్-ఛలో ఇందిరా పార్క్

హైదరాబాద్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): గ్రేటర్ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు లో కొనసాగుతున్న ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 20వ తేదీన ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో జర్నలిస్టుల మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ ధర్నాలో వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలియజేస్తారని వారు పేర్కొన్నారు. ఇళ్ళస్థలాల కోసం ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తూ నిరాశ – నిస్పృహలకు లోనైన గ్రేటర్ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నివాస స్థలాలు, గృహ వసతి కల్పించే ఉద్దేశ్యంతో 2008 లో "గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ"(=వస్త్ర చీ. 163/2008) ఏర్పాటు చేయడం జరిగిందని, దాదాపు 1300 మంది సొసైటీ సభ్యులైన జర్నలిస్టులు గత 18 ఏళ్ళుగా ఇళ్ళస్థలాల కోసం పోరాటం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ జిల్లాతో సహా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ మున్సిపాలిటీల లో నివసిస్తూ వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పని చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళస్థలాలు కేటాయించకుండా ఉత్తుత్తి హామీలతో కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా జర్నలిస్టులకు కనీస సదుపా యాలు లభించడంలేదని, ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ఐదు అంశాలను మేనిఫెస్టో లో పెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి మూడేళ్ళు కావస్తున్నా ఒక్క సమస్యను కూడా పరిష్కరిం చలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ళస్థలాల విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల చిట్ చాట్ మాటలు, ఉత్తుత్తి హామీలే తప్ప ఆచరణలో ఏమీ చేయడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాత్రికేయులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ళస్థలాల సమస్య పై ఈనెల 20న జరిగే జర్నలిస్టుల మహాధర్నాతో నైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రేటర్ జర్నలిస్టులకు ప్రత్యేక జీవో ద్వారా ఇళ్ళస్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

60 ఏళ్ల చారిత్రాత్మక చందనోత్సవానికి గవర్నర్‌కు ఘన ఆహ్వానం

కొండగట్టు అంజన్న నిజరూప దర్శనానికి విచ్చేయాలని కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దేవాదాయ శాఖ అధికారులు



మల్యాల, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో సుమారు 60 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం నిర్వహించనున్న చారిత్రాత్మక 'చందనోత్సవ మహోత్సవానికి' రావాలని రాష్ట్ర ప్రథమ పౌరులు, గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లాను ఆలయ బృందం ఘనంగా ఆహ్వానించింది. మంగళవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో (లోక్‌భవన్) గవర్నర్‌ను స్థానిక చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, ధార్మిక అడ్వైజర్ గోవింద హరి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. అంజనా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆరు దశాబ్దాల తర్వాత జరగనున్న స్వామివారి నిజరూప దర్శనం మరియు చందనోత్సవ విశిష్టతను గవర్నర్‌కు వివరించి, అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఆలయ వేదపారాయణదారులు, అర్చకులు గవర్నర్‌కు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న చందనోత్సవానికి ఉప ముఖ్యమంత్రికి ఆహ్వానం



మల్యాల, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో 60 సంవత్సరాల సుదీర్ఘ విరామం అనంతరం నిర్వహించనున్న చందనోత్సవ మహోత్సవానికి రావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆలయ అధికారులు ఆహ్వానం పలికారు. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత జరుగుతున్న ఈ విశిష్ట ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని, శ్రీ స్వామివారి నిజరూప దర్శనం చేసుకోవాల్సిందిగా వారు డిప్యూటీ సీఎంను కోరారు. ఈ మేరకు స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంతో పాటు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హనుమంతరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. అంజనా రెడ్డి ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్, వేదపారాయణదారులు, అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

ఆగివున్న టిప్పర్ ను డీ కొట్టిన ట్రాలీ ఆటో : ఒకరు మృతి నలుగురికి గాయాలు

మెదక్, నవంబర్ 17:(విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి) నర్సాపూర్ – గుమ్మడిదల అటవీ ప్రాంతంలో రోడ్డుపై నిలిపివున్న టిప్పర్ ను ట్రాలీ ఆటో డీ కొట్టిన సంఘటనలో ఒక మహిళ అక్కడికక్కడే మృ

విజన్ ఆంధ్ర' కలం పవర్.. మిల్లుపై తనిఖీల ఫైర్!

- గౌరీ శంకర్ రైస్ మిల్లుపై లీగల్ మెట్రాలజీ ఆకస్మిక దాడులు
- తనిఖీల అనంతరం ఉన్నత అధికారులకు నివేదిక
- రైతుల పక్షాన నిలిచిన 'విజన్ ఆంధ్ర'పై సర్వత్రా ప్రశంసలు





విజన్ ఆంధ్ర
15 Nov 2026 - Page 11
epaper.visionandhra.in

మాట ఒకటి.. రసీదు మరొకటి...

- రసీదులో కోత.. డబ్బులడిగితే అవమానం!
- గౌరీ శంకర్ మిల్లు ఎదుట రైతు కన్నెర్ర
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలకు డిమాండ్

పెన్‌పహాడ్, నవంబర్ 17 (విజన్ ఆంధ్ర): ధాన్యం కొనుగోలులో రైతుకు జరిగిన అన్యాయంపై 'విజన్ ఆంధ్ర' ప్రచురించిన కథనం పెన్‌పహాడ్ మండలంలో పెను సంచలనం సృష్టించింది. మంగళవారం జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులు మాచారం గ్రామ శివారులోని గౌరీ శంకర్ రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రైతు భూక్యా వీరేందర్ నాయక్‌కు జరిగిన మోసంపై 'విజన్ ఆంధ్ర'లో వచ్చిన వార్తకు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించింది. మిల్లులోని వేయింగ్ యంత్రాలు, కొనుగోలు రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల అనంతరం పూర్తి స్థాయి నివేదికను ఉన్నత అధికారులకు పంపిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఆరుగాలం శ్రమించే అన్నదాత పక్షాన నిలిచిన 'విజన్ ఆంధ్ర' కథనంపై స్థానిక రైతులు, ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ తనిఖీలలో డిస్ట్రిక్ట్ మెట్రాలజీ ఆఫీసర్ నాగేశ్వరరావు, డీటీలు శ్రీనివాస్, ప్రదీప్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం

- భక్తిశ్రద్ధలతో శ్రీనివాస వైభవోత్సవం.. విశేష పూజలు, ఏడు సేవల నిర్వహణ





హైదరాబాద్, నవంబర్ 15: బాగ్ అంబర్‌పేటలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో శ్రీనిధి రియల్ ఎస్టేట్ అధినేత కొండూరి సురేష్ గుప్తా, సుజాత దంపతుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస వైభవోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస కల్యాణ మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ వేడుకను కన్నుల పండువగా జరిపించారు. ఈ వైభవోత్సవంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత సేవతో ప్రారంభించి ఏకాంత సేవ వరకు ఏడు విశేష సేవలను నిర్వహించారు. అర్చక పురోహితులు ఆచార్య ఆత్రేయ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు, ప్రత్యేక అర్చనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. వేద మంత్రాలు, భక్తి గీతాలు, మంగళహారతులతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఆచార్య ఆత్రేయ మాట్లాడుతూ.. కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలనే పవిత్ర సంకల్పంతో ఈ వైభవోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నిర్వాహకురాలు సుజాత సురేష్ గుప్తా మాట్లాడుతూ.. శ్రీవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, లోకకల్యాణం, ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాల కోసం ఈ శ్రీనివాస వైభవోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. స్వామివారి కల్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం భక్తులకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు ప్రముఖులు, స్థానిక కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులందరికీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీనివాస వైభవోత్సవం భక్తిపారవశ్యంతో ముగిసింది.

8 మంది విద్యార్థులకు అస్వస్థత.. మరొక విద్యార్థి పరిస్థితి విషమం..

- వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలో దుర్ఘటన..
- పాఠశాల పరిసరాల్లోని అడవి ఆముదం మొక్కల కాయలు తిని తీవ్ర అస్వస్థతకు గురైన 9మంది గిరిజన విద్యార్థులు..



వికారాబాద్ జిల్లా బ్యూరో, నవంబరు 17 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని ఓ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విశాదం చోటుచేసుకుంది. అడవి ఆముదం మొక్క కాయలు తిని 9 మంది విద్యర్థులు అస్వస్థకు గురయ్యారు. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా మారింది. ఈఘటన మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ తండా, రూప్ సింగ్ తండా ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జరిగింది. విద్యార్థుల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. పాఠశాలలో బహిర్భూమికి వెళ్లేందుకు సౌకర్యం లేక పోవడంతో పరిసరాలకు కొద్ది దూరంలో ప్రాంతానికి వెళ్లారు. అక్కడ ఉన్న అడవి అముదం మొక్కలకు విరివిగా కాయలు కనిపించడంతో విద్యార్థులు వాటిని తినడంతో అస్వస్థకు గురయ్యారు. ఈఘటనలో ఒకటో తరగతికి చెందిన లాస్య, మహేష్, గణేష్, సౌందర్య, రెండో తరగతికి చెందిన అశ్విని, శ్రీప్రియ, స్నేహిత, భావన, మూడో తరగతి చదువుతున్న నవ్యశ్రీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే పరిగిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించగా చికిత్సలు పొందుతున్నారు. వీరిలో భావన తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మెరుగైన వైద్య సేవలకోసం వికారాబాద్ లోని ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో వారి తల్లి దండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పాఠశాలలో మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వారి తల్లిదండ్రులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సమాచారం అందడంతో పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణను వణికిస్తున్న చలి పంజా!

- ఉత్తర తెలంగాణలో 7 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- హైదరాబాద్‌లో 12 డిగ్రీలు
- మూడు రోజులు వణుకుడే!





తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్, నవంబర్ 17, విజన్ ఆంధ్ర : తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతూ ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉత్తర తెలంగాణ నుంచి హైదరాబాద్ వరకు, కరీంనగర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు ప్రతి జిల్లాలోనూ ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. తెల్లవారుజామున, రాత్రి వేళల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. సాయంత్రం 5 గంటలకే చలి మొదలవుతుంటే, ఉదయం 9 గంటల వరకు చలి తగ్గడం లేదు. దుప్పట్లు, స్వెటర్లు, జాకెట్లు లేకుండా బయటకు రాలేని పరిస్థితి వచ్చేసింది. వాతావరణ శాఖ హెచ్చరిక ప్రకారం రానున్న మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగనుంది. డిసెంబర్‌లో చలి మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

12 జిల్లాల్లో సింగిల్ డిజిట్ చలి – ఆదిలాబాద్‌లో అత్యల్పం!

శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు నమోదైన వివరాల ప్రకారం, ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డైంది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.9 డిగ్రీలుగా నమోదైంది. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదవడం చలి తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది. సోమవారం కూడా సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో రాష్ట్రంలోనే అత్యల్పంగా 11.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది. గ్రేటర్ హైదరాబాద్ శివారు ప్రాంతాలైన పటాన్‌చెరులో 12.4, రాజేంద్రనగర్‌లో 13.0 డిగ్రీలు నమోదయ్యాయి. మెదక్‌లో 11.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక్కడ సాధారణం కంటే 4.9 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉష్ణోగ్రత రికార్డయింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో చలి ప్రభావం ఎక్కువగా ఉంది.

హైదరాబాద్‌పై చలిపులి పంజా – శివార్లలో మరింత చలి!

హైదరాబాద్‌పై చలిపులి పంజా విసిరింది. ఉదయం పూట ఎండ తీవ్రత ఎంత ఎక్కువగా ఉంటున్నా, రాత్రి వేళల్లో, తెల్లవారుజామున చలి తీవ్రత భారీగా ఉంటోంది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం హైదరాబాద్ పటాన్‌చెరులో 13 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో 13.9, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్‌లో 14.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డైంది. శేరిలింగంపల్లిలో 14.2, కూకట్‌పల్లిలో 14.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నగర శివారు ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంటోంది. సాయంత్రం నుంచే చలి ప్రభావం చూపుతోంది. పగటిపూట సాధారణ ఎండ, ఉక్కబోత కనిపిస్తున్నప్పటికీ, సూర్యాస్తమయం తర్వాత వాతావరణం ఒక్కసారిగా చల్లబడుతోంది. ఉదయం వాకింగ్‌కు వెళ్లే వారు, స్కూలుకు వెళ్లే పిల్లలు చలికి వణుకుతున్నారు.

ఎందుకు పెరిగింది చలి? వాతావరణ శాఖ ఏం చెబుతోంది?

తూర్పు, ఆగ్నేయ దిశల నుంచి తక్కువ ఎత్తులో వీచే గాలుల ప్రభావంతో చలి పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 11 నుంచి 15 డిగ్రీల మధ్య కొనసాగే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగి సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పడిపోయాయని, డిసెంబర్ నాటికి చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. నవంబర్, డిసెంబర్ నెలలు సమీపిస్తున్న కొద్దీ రాత్రి ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

పొగమంచు, జలుబు, దగ్గు – జాగ్రత్త అవసరం!

చలితో పాటు ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కూడా కమ్మేస్తోంది. దీనివల్ల రహదారులపై విజిబిలిటీ తగ్గిపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటల వరకు పొగమంచు ఉండటంతో స్కూలుకు వెళ్లే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్లే వారు ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు లైట్లు వేసుకుని, నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ఈ వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజలు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, ఆస్తమా వంటి అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి తగిన అప్రమత్తత అవసరమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు చలి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి నీళ్లు తాగడం, వెచ్చని దుస్తులు ధరించడం, ఉదయం, సాయంత్రం చలి గాలుల్లో తిరగకుండా ఉండటం మంచిదని చెబుతున్నారు. చలికాలంలో రోగనిరోధక శక్తి పెంచే ఆహారం తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

స్వెటర్లు, రగ్గులకు గిరాకీ – చాయ్ షాపుల్లో రద్దీ!

చలి పెరగడంతో మార్కెట్లలో స్వెటర్లు, జాకెట్లు, రగ్గులు, దుప్పట్లకు గిరాకీ పెరిగింది. చాయ్, కాఫీ షాపుల వద్ద కూడా రద్దీ పెరిగింది. చలికాలం వంటకాలైన వేరుశెనగ, గోంగూర, మొక్కజొన్న పొత్తులకు కూడా డిమాండ్ పెరిగింది. రాత్రి వేళల్లో చలిమంటల దగ్గర కూర్చుని కబుర్లు చెప్పుకునే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో చలిమంటలు, పట్టణాల్లో వేడి వేడి చాయ్‌తో చలిని తరిమే ప్రయత్నం చేస్తున్నారు.

మొత్తానికి తెలంగాణలో చలికాలం అధికారికంగా మొదలైపోయింది. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతుండటంతో ప్రజలు వెచ్చని దుస్తులను సిద్ధం చేసుకుంటున్నారు.

ప్రపంచ సీఓపీడీ దినోత్సవం (నవంబర్ 18)

- పొగతాగే అలవాటు లేకున్నా ఊపిరితిత్తులకు ముప్పు!
- వాయు కాలుష్యం, నిర్మాణ పనుల దుమ్ము, పొగతో సీఓపీడీ వచ్చే ప్రమాదం
- చలికాలంలో మరింత తీవ్రమయ్యే శ్వాసకోశ సమస్యలు
- దగ్గు, ఆయాసాన్ని నిర్లక్ష్యం చేయొద్దు: ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యుల హెచ్చరిక



హైదరాబాద్, నవంబర్ 17, 2026: పొగతాగే అలవాటు లేనివారికీ దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి (సీఓపీడీ) వచ్చే ప్రమాదం ఉందని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు హెచ్చరించారు. వాహనాల పొగ, నిర్మాణ పనుల వల్ల వచ్చే దుమ్ము, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం, వంట పొగను ఎక్కువకాలం పీల్చడం వల్ల ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా చలికాలంలో చల్లని గాలి, వాయు కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. నవంబర్ 18న ప్రపంచ సీఓపీడీ దినోత్సవం సందర్భంగా వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సీఓపీడీ అనేది ఊపిరితిత్తుల్లోకి గాలి వెళ్లి రావడానికి ఆటంకం ఏర్పడే దీర్ఘకాలిక వ్యాధి. సాధారణంగా పొగతాగేవారికే ఈ సమస్య వస్తుందని చాలామంది భావిస్తుంటారు. అయితే పొగతాగే అలవాటు లేనివారిలోనూ ఈ వ్యాధి కనిపించవచ్చని వైద్యులు తెలిపారు. హైదరాబాద్ వంటి నగరాల్లో పెరుగుతున్న వాహనాల రద్దీ, నిర్మాణ కార్యకలాపాలు, వాయు కాలుష్యం ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. సీఓపీడీని ప్రారంభ దశలో గుర్తించకపోవడం ప్రధాన సమస్యగా మారుతోంది. ఎక్కువ రోజులుగా దగ్గు ఉన్నా సాధారణ జలుబుగా భావించడం, నడిచేటప్పుడు లేదా మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం వస్తే వయసు పెరగడం వల్లేనని నిర్లక్ష్యం చేయడం జరుగుతోంది. దీంతో రోజువారీ పనులు చేసుకోవడం కష్టమయ్యే వరకు వ్యాధిని గుర్తించలేకపోతున్నారని వైద్యులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్‌కు చెందిన సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవి తేజ బుద్ధ మాట్లాడుతూ,లి "సీఓపీడీ అంటే పొగతాగేవారికి మాత్రమే వచ్చే వ్యాధి కాదు. పొగతాగే అలవాటు లేకపోయినా ఏళ్ల తరబడి దుమ్ము, కాలుష్యం, వంట పొగకు గురైనవారిలోనూ ఈ సమస్య కనిపిస్తోంది. చాలామంది దగ్గు, పిల్లికూతలు, ఆయాసం వంటి ప్రారంభ లక్షణాలను చిన్న సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. కొద్దిదూరం నడిచినా, మెట్లు ఎక్కినా ఊపిరి అందకపోతే సాధారణ సమస్యగా తీసుకోకూడదు. స్పైరోమెట్రీ అనే శ్వాస పరీక్ష ద్వారా ఊపిరితిత్తుల పనితీరును తెలుసుకుని సీఓపీడీని గుర్తించవచ్చు" అని వివరించారు.

చలికాలంలో మరింత అప్రమత్తత అవసరం

చలికాలంలో సీఓపీడీతో పాటు ఇతర శ్వాసకోశ వ్యాధులతో బాధపడేవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. చల్లని, పొడి గాలి శ్వాసనాళాల్లో ఇబ్బందులను పెంచుతుందని తెలిపారు. దీనికి వాయు కాలుష్యం, జలుబు, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు తోడైతే సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. సీఓపీడీ బాధితుల్లో ఒక్కసారిగా ఆయాసం పెరగడం, దగ్గు ఎక్కువ కావడం, కఫం అధికంగా రావడం వంటి లక్షణాలు కనిపించవచ్చని చెప్పారు. కొన్నిసార్లు పరిస్థితి విషమించి అత్యవసర చికిత్స అవసరమవుతుందని తెలిపారు. "చలికాలంలో సీఓపీడీ బాధితులు మరింత జాగ్రత్తగా ఉండాలి. కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగడం తగ్గించాలి. చల్లని గాలిలో బయటకు వెళ్లేటప్పుడు ముక్కు, నోటిని కప్పుకోవాలి. వైద్యులు సూచించిన ఇన్‌హేలర్లను క్రమం తప్పకుండా వాడాలి. ఆరోగ్యం మెరుగుపడిందని మందులను సొంతంగా ఆపకూడదు. ఒక్కసారిగా ఆయాసం పెరిగినా, శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది కలిగినా వెంటనే వైద్యులను సంప్రదించాలి" అని డాక్టర్ రవి తేజ సూచించారు.

ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

వారాల తరబడి తగ్గని దగ్గు
నడిచేటప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు ఆయాసం
శ్వాస తీసుకునేటప్పుడు పిల్లికూతలు రావడం
ఛాతీలో బిగుతుగా అనిపించడం
తరచూ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రావడం
కఫం ఎక్కువగా రావడం
సాధారణ పనులు చేసినా త్వరగా అలసిపోవడం

చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగడం తగ్గించాలి. రద్దీ రహదారులు, నిర్మాణ ప్రాంతాలకు వీలైనంత దూరంగా ఉండాలి.
బయటకు వెళ్లేటప్పుడు ముక్కు, నోటిని కప్పుకోవాలి.
పొగతాగడం మానుకోవాలి. ఇతరులు వదిలే పొగ, ఇంట్లో పొగ, దుమ్ముకు దూరంగా ఉండాలి.
వైద్యులు సూచించిన ఇన్‌హేలర్లు, ఇతర మందులను సక్రమంగా ఉపయోగించాలి.
చేతుల పరిశుభ్రత పాటించాలి. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఉన్నవారికి దూరంగా ఉండాలి.
వైద్యుల సూచన మేరకు అవసరమైన టీకాలు తీసుకోవాలి.
ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహాతో వ్యాయామం చేయాలి.
దగ్గు, ఆయాసం, కఫంలో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.
40 ఏళ్లు దాటినవారిలో దీర్ఘకాలిక దగ్గు, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రవి తేజ సూచించారు. ముఖ్యంగా పొగతాగే అలవాటు ఉన్నవారు, ఎక్కువకాలం దుమ్ము, కాలుష్యానికి గురైనవారు ఊపిరితిత్తుల పనితీరును పరీక్షించుకోవాలన్నారు. సీఓపీడీని పూర్తిగా నయం చేయలేకపోయినా ముందుగానే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా లక్షణాలను అదుపులో ఉంచుకోవచ్చని, వ్యాధి తీవ్రత పెరగకుండా జాగ్రత్తపడవచ్చని వివరించారు. ప్రపంచ సీఓపీడీ దినోత్సవం సందర్భంగా పొగతాగే అలవాటు లేనివారు కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ప్రారంభ లక్షణాలను గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించాలని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సూచించింది.

ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ గురించి:


ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, భారతదేశంలోని ప్రముఖ సమగ్ర ఆరోగ్య సంరక్షణ ప్రదాతలలో ఒకటైన ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్‌లో ఒక భాగం. ఇది ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ లిమిటెడ్ మరియు క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్‌ల విలీనం ద్వారా ఏర్పడింది. ఈ సంయుక్త సంస్థ ఆస్టర్ డిఎం, కేర్ హాస్పిటల్స్, ఎవర్‌కేర్ మరియు కిమ్‌హెల్త్ అనే నాలుగు ప్రముఖ ఆరోగ్య సంరక్షణ బ్రాండ్‌లను ఒకచోట చేర్చి, 28 నగరాలలో 39 ఆసుపత్రుల నెట్‌వర్క్‌తో మరియు 10,600కు పైగా పడకలతో ఒక విస్తృతమైన మరియు వైవిధ్యభరితమైన ఆరోగ్య సంరక్షణ వేదికను సృష్టించింది. హైదరాబాద్‌లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అనేక రకాల స్పెషాలిటీలలో సమగ్ర వైద్య మరియు శస్త్ర చికిత్స సంరక్షణను అందించే ఒక మల్టీస్పెషాలిటీ ఆరోగ్య సంరక్షణ కేంద్రం. రోగి-కేంద్రీకృత సంరక్షణ, వైద్య నైపుణ్యం, అధునాతన వైద్య సాంకేతికత మరియు బహుళ-విభాగ చికిత్సపై దృష్టి సారించి, ఈ ఆసుపత్రి నివారణ, రోగ నిర్ధారణ, చికిత్స మరియు కోలుకోవడం వంటి సేవలను అందిస్తుంది. ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్‌లో భాగంగా, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు భారతదేశంలోని ప్రముఖ సమగ్ర ఆరోగ్య సంరక్షణ నెట్‌వర్క్‌లలో ఒకదాని యొక్క వైద్య నైపుణ్యం మరియు సామర్థ్యాల మద్దతు ఉంది.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న!

- కల్వకుర్తి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ అన్నప్రసాద వితరణ
- దాతగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భావండ్ల మధు
- స్వాములకు స్వయంగా వడ్డించి సేవ చేసిన మధు!









తెలంగాణ స్టేట్ బ్యూరో చీఫ్,కల్వకుర్తి, నవంబర్ 18, విజన్ ఆంధ్ర : అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అన్న నానుడిని నిజం చేస్తూ కల్వకుర్తి పట్టణంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శివ గురు స్వామి కార్వంగ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భావండ్ల మధు దాతగా వ్యవహరించి అన్నదానం నిర్వహించారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది. స్వాముల నామస్మరణతో, భజనలతో ఆ ప్రాంతం అంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

స్వామివారికి పూజలు చేసి, స్వయంగా వడ్డించిన మధు!

ముందుగా భావండ్ల మధు స్వామివారికి దీపం వెలిగించి, టెంకాయలు కొట్టి, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు స్వయంగా వడ్డించారు. భక్తి శ్రద్ధలతో, వినయంతో స్వాములకు అన్నప్రసాదం వడ్డిస్తూ అందరి మన్ననలు పొందారు. "సేవే నా ధర్మం, భక్తుల సేవే భగవంతుని సేవ" అన్నట్లుగా భావండ్ల మధు స్వాములకు స్వయంగా వడ్డన చేస్తూ కనిపించారు. ఆయన వడ్డిస్తున్న తీరును చూసి భక్తులు, స్థానికులు అభినందించారు.

స్వాముల దీవెనలు – మధు కుటుంబం ఆనందంగా ఉండాలి!

అన్న ప్రసాదం స్వీకరించిన స్వాములు భావండ్ల మధు కుటుంబం ఆనందంగా ఉండాలని, వారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో మరింత ముందుకు సాగాలని, రాజకీయంగా మరింత ఎదగాలని మనసారా దీవించారు. అన్నదానం చేసిన వారికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని గురు స్వాములు పేర్కొన్నారు. భావండ్ల మధు చేస్తున్న సేవా కార్యక్రమాలను, పట్టణ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని అభినందించారు. ఆయన ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆకాంక్షించారు.

గురు స్వాముల భారీ హాజరు!

ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప గురు స్వాములు, హనుమాన్ గురు స్వాములు, శివ గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు. శివ గురు స్వామి కార్వంగ ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రతిరోజూ భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటోందని భక్తులు అంటున్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలా అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని స్వాములు తెలిపారు.దాతలు ఇంకా ముందుకు వచ్చి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని గురుస్వామి ఆనంద్ గౌడ్ తెలిపారు..

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.